ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275
# ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 27-03- 2024 సంపుటి: 14 , సంచిక: 355, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆
Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



‘అధికారమే పరమావధి’గా భావిస్తూ నేతల

# జంపింగ్లు

- -పార్టీల మార్పులో కనీస ‘నైతిక విలువలు’ పాటించని ప్రజా ప్రతినిధులు, లీడర్లు...
- -ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ గూటికి వెళుతున్న లీడర్లు...
- -పార్టీల సిద్ధాంతాలు, కట్టుబాట్లను పట్టించుకోని వైనం
- -పార్టీల ఫిరాయింపులు మంచివి కావంటున్న రాజకీయ విశ్లేషకులు, మేధావులు
- -పార్టీ మారితే తక్షణమే పదవి పోయేలా చట్టం తేవాలని డిమాండ్

ప్రజా కలం ప్రత్యేకం..

ఎల్లారెడ్డి మార్చ్ 26 ప్రజాకలం ప్రతినిధి : ఒకప్పుడు పార్టీ మారడం అంటే నేతలు చాలా తప్పుగా భావించేవారు. తమకు నచ్చిన సిద్ధాంతాలు ఉన్న పార్టీలో చేరి జీవితాంతం ఆ పార్టీకి అంకితమై పని చేసేవారు. అందులోనే ఉండేవారు. జనం కూడా వారినే ఎక్కువగా నమ్మేవారు. పార్టీలు మారే అభ్యర్థులను నమ్మేవారు కాదు. అదంతా గతం. కానీ ఇప్పుడు సిద్ధాంతాలు ముఖ్యం కాదు. అధికారం ముఖ్యం. టికెట్ ఏ పార్టీ కేటాయిస్తే ఆ పార్టీలో చేరడం సర్వసాధారణం అయిపోయింది. తనకు టికెట్ ఇవ్వని పార్టీలో ఉండకుండా తెల్లారేలోగా పార్టీని మారుస్తున్నారు. ఇలా పార్టీలు మారే వారి సౌకర్యార్థం ఆయా రాజకీయ పార్టీలు ‘చేరికల కమిటీలు’ కూడా పెట్టే దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో జనాలకి ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటున్నారో అర్థం కావడం లేదు.

తరువాయి 2వ పేజీలో...





మూడోసారి మోదీకి ఎందుకు

# ఓటు వేయాలి

పదేళ్లు ప్రధానిగా ఉన్న మోదీ దేశానికి ఏం చేశారు : సీఎం రేవంత్
తెలంగాణ అభివృద్ధికి మోదీ ఎలాంటి కృషి చేయలేదు
రీజనల్ రింగ్ రోడ్డు రాకుండా కేంద్ర ప్రభుత్వం ఎందుకు మోకాలడ్డుతోంది?
పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ వంద రోజుల పరిపాలనకు రెఫరెండం

హైదరాబాద్, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి): పదేళ్లు ప్రధానిగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశానికి ఏం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి మోదీ ఎలాంటి కృషి చేయలేదని అన్నారు. బుల్లెట్ ట్రైన్‌ను గుజరాత్‌కు తీసుకెళ్లిన మోదీ, వికారాబాద్‌కు ఎంఎంటీఎస్ రైలును కూడా తీసుకురాలేదని మండిపడ్డారు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసుకున్న మోదీ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి ఎందుకు నిధులు ఇవ్వలేదని ప్రశ్నించారు. రీజనల్ రింగ్ రోడ్డు రాకుండా కేంద్ర ప్రభుత్వం ఎందుకు మోకాలడ్డుతోంది? అని నిలదీశారు.

తరువాయి 2వ పేజీలో...



# కవిత.. తెలంగాణ పరువు తీసింది

లిక్కర్ స్కాంలో కవిత అరెస్టుకు.. తెలంగాణ సెంటిమెంట్ కు సంబంధం లేదు : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

ఢిల్లీలో కేజ్రీవాల్ తో కవిత చర్చలు జరపలేదా ?
కవిత రాష్ట్ర పరువు తీశారు... కవిత అరెస్టుకు.. బీజేపీ సంబంధం లేదు
కవిత అరెస్ట్ అక్రమం అనడం సరికాదు
లిక్కర్ స్కాంపై బహిరంగ చర్చకు కేసీఆర్ సిద్ధమా?

హైదరాబాద్, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి): లిక్కర్ స్కాంలో కవిత అరెస్టుకు.. తెలంగాణ సెంటిమెంట్ కు సంబంధం లేదన్నారు కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి. ఢిల్లీలో కేజ్రీవాల్ తో కవిత చర్చలు జరపలేదా అని ప్రశ్నించారు. కవిత రాష్ట్ర పరువు తీశారని మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..కవిత అరెస్టుకు.. బీజేపీ సంబంధం లేదని చెప్పారు. కవిత అరెస్ట్ అక్రమం అనడం సరికాదన్నారు. లిక్కర్ కేసుతో కవితకు సంబంధం లేదని బీఆర్ఎస్ అంటోందని.. దీనిపై కేసీఆర్ బహిరంగ చర్చకు సిద్దమా అని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అబద్దాలతోనే రాజకీయం చేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ నేతలు అన్ని రకాల మాఫియా చేశారని.. రాష్ట్రంలో మాఫియా పాలన కొనసాగిందని ఆయన విమర్శించారు.

2లో



తెలంగాణలో తాగునీటికి

# ఎలాంటి ఇబ్బందులు లేవు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

హైదరాబాద్, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి): గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్రంలోని మూడు ప్రధాన రిజర్వాయర్లలో సరిపడా నీటి లభ్యత ఉన్నందున ప్రస్తుత వేసవిలో తాగునీటికి ఏ విధమైన ఇబ్బందులు లేవని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర పురపాలక , పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి తదితర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సి.ఎస్. శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటికే “సమ్మర్ యాక్షన్ ప్లాన్” ను రూపొందించి జిల్లాలకు తగు నిధులను కూడా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు ఏవిధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే బోరు బావుల ఫ్లషింగ్, పైపుల మరమ్మతులు చేపట్టడం పూర్తి చేయడం జరిగిందని చెప్పారు అయితే, నిర్వహణ పరమైన లోపాలను ఎప్పటికప్పుడు వెంటనే సవరించి నిరంతర నీటి సరఫరాకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతీ రోజు గ్రామాలు, పట్టణాలలోతాగు నీటి సరఫరాపై సంబంధిత క్షేత్ర స్థాయి అధికారులు, నోడల్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించాలని తెలియచేసారు. వేసవి కాల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మంజూరు చేసిన పనులన్నీ సకాలంలో పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా ఆపరేషన్,మెయింటెనెన్స్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

2లో

కవితకు 14 రోజుల

# జుడీషియల్ రిమాండ్

- ఢిల్లీలోని తీహార్ జైలుకు తరలించిన అధికారులు
- ఏప్రిల్ 9వ తేదీ వరకు ఆమె తీహార్ జైల్లోనే...

2లో





బీఆర్ఎస్ పాలనపై

# చర్చకు సిద్ధమా?

హరీష్ రావుకు జూపల్లి సవాల్

- పదేళ్లలో బీఆర్ఎస్ నేతలు ప్రజాధనం దోచుకున్నారు
- కేసీఆర్ పాలనలో 6 వేల మంది రైతుల ఆత్మహత్య

2లో

బిల్డర్లను బెదిరించి.. ఢిల్లీకి రూ.2వేల కోట్లు

# కప్పం కట్టిండు

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేవంత్ రెడ్డిపై సంచలన ఆరోపణలు

హైదరాబాద్, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేవంత్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. బిల్డర్లను బెదిరించి పార్లమెంట్ ఎన్నికల కోసం రేవంత్ రెడ్డి రూ. 2,500 కోట్లు ఢిల్లీకి కప్పం కట్టాడని ఆరోపించారు. ఇవి బయటకు రాకుండా ఫోన్ ట్యాపింగ్, గొర్ల స్కాం అని టాపిక్ డైవర్ట్ చేస్తున్నారు – కేటీఆర్ అన్నారు.

తరువాయి 2వ పేజీలో...



'అధికారమే పరమావధి'గా భావిస్తూ నేతల

# జంపింగ్లు



మొదటి పేజీ తరువాయి...

ప్రస్తుతం రాజకీయాల్లో పార్టీల సిద్ధాంతాలు, కట్టుబాట్లు, నైతిక విలువలు అనేవి కనుమరుగైపోయాయి. ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఎక్కడ అధికారం ఉంటే ఆ పార్టీ గూటికి వెళ్లిపోతున్నారు. అధికారమే పరమావధిగా భావిస్తూ నైతిక విలువలకు తిలోదకాలిస్తున్నారు. దీంతో సాధారణ ప్రజలకు రాజకీయాల పట్ల విరక్తి కలిగేలా ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు, నేతల, కార్యకర్తలు తీరు కనిపిస్తుంది. అప్పటివరకు అధికారం అనుభవించిన వారు తమ పార్టీ ఎన్నికల్లో ఓడిపోతే చాలు మరో ఆలోచన లేకుండా తక్షణమే అధికార పార్టీలోకి జంప్ అవుతున్నారు. అనంతరం ప్రజాసేవను వీడి తమ స్వార్థం కోసం పనిచేస్తూ రాజకీయ విలువలను విస్మరిస్తున్నారు. ఒక పార్టీ గుర్తు మీద గెలిచిన వారు మరో పార్టీ లోకి వెళ్లి తమను నమ్మి ఓట్లేసిన ప్రజలను కించపరుస్తున్నారనే భావన సర్వత్రా వ్యక్తం అవుతుంది. ఈ పార్టీ ఫిరాయింపులకు ఆ పార్టీ, ఈ పార్టీ అనే తేడా లేకుండా ఎవరు అధికారంలో ఉంటే వారు వలసలను ప్రోత్సహిస్తున్నారు. తద్వారా తమ పార్టీని బలోపేతం చేసుకునే దిశగా వెళ్తున్నారు. అన్ని పార్టీలు కూడా ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నాయని పలువురు రాజకీయ విశ్లేషకులు, మేధావులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
పార్టీలు మారిన ప్రజాప్రతినిధుల పదవులను తక్షణమే తొలగించేలా చట్టం తేవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ తో సంబంధం లేదు..

## - ఎంత ఒత్తిడి తెచ్చినా పార్టీ మారను: ఎర్రబెల్లి

హైదరాబాద్, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి): తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదన్నారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రణీత్ రావుకు తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. తనపై ఎంత ఒత్తిడి తెచ్చినా పార్టీ మారే ప్రసక్తి లేదన్నారు. ప్రణీత్ రావు అమ్మమ్మది మా ఊరే .. ప్రణీత్ రావు నాకు భందువు కాదు .. ఒక్కటే సామాజిక వర్గం అని అన్నారు ఎర్రబెల్లి. తన అలాగే చరణ్ చౌదరిపై అనేక చీటింగ్ కేసులున్నట్లు చెప్పారు. అతను బీజేపీలో ఉండి భూ కబ్జాలు చేస్తున్నాడని పార్టీ సస్పెండ్ చేసిందన్నారు. 30 ఏళ్లకు పైగా ఎమ్మెల్యేగా ఉన్నా.. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నా పార్టీ మారలేదన్నారు ఎర్రబెల్లి. ఓటుకు నోటు కేసులో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై విచారణ చేయాలని.. తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. తన దగ్గరికి ప్రజలు ఎవరు వచ్చినా విచారణ చేయాలని అధికారులకు చెప్పానన్నారు.

మూడోసారి మోదీకి ఎందుకు

# ఓటు వేయాలి

మొదటి పేజీ తరువాయి...

ఏం చూసి మూడోసారి మోదీకి ఓటు వేయాలని ప్రశ్నించారు. మంగళవారం నాడు చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పార్టీ కేడర్‌కు లోక్‌సభ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం జరుగుతుందని చెప్పారు. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాల్లో 14 ఎంపీ స్థానాలు గెలవాలనే పట్టుదలతో ఉన్నామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో అందరి అభిప్రాయాలు, సర్వేల ఆధారంగానే పార్టీ అధిష్ఠానం అభ్యర్థులను ఎంపిక చేస్తోందని తెలిపారు. చేవెళ్ల, సికింద్రాబాద్, మల్కాజిగిరి నియోజకవర్గాలకు ఒకదానికొకటి సంబంధం ఉందన్నారు. అన్ని రకాలుగా ఆలోచించే చేవెళ్లలో రంజిత్ రెడ్డి, మల్కాజిగిరి సునీతా మహేందర్ రెడ్డి, సికింద్రాబాద్‌లో దానం నాగేందర్‌ని పార్టీ అభ్యర్థులుగా ప్రకటించిందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ వంద రోజుల పరిపాలనకు రెఫరెండమని చెప్పారు. తెలంగాణలో 14 పార్లమెంట్ స్థానాలు గెలిచి ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీకి కృతజ్ఞత చెబుదామని అన్నారు. గత కేసీఆర్ పాలనలో ప్రాణహిత చేవెళ్ల పూర్తి చేయలేదన్నారు. వికారాబాద్ వరకు ఎంఎంటీఎస్ రైలును తీసుకురాలేదని చెప్పారు. తెలంగాణను అభివృద్ధి చేసుకునేందుకు ఇది చక్కని అవకాశమని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే మన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. కార్యకర్తలకు అండగా నిలబడేందుకు, దేశాన్ని కాపాడుకునేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు నడిచారని చెప్పారు. పార్టీకి అండగా నిలబడి సోనియగాంధీ నాయకత్వానికి బలపరచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో ఆరు గ్యారంటీలను ప్రకటించుకున్నామని తెలిపారు. మళ్లీ అక్కడే ఏప్రిల్ 6 లేదా 7వ తేదీల్లో జాతీయస్థాయి గ్యారెంటీలను ప్రకటించుకోబోతున్నామని అన్నారు. రంగారెడ్డి జిల్లా నుంచే దేశ రాజకీయాలకు శంఖారావం పూరించబోతున్నామన్నారు. ఈ జనజాతర సభకు ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే హాజరవుతారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

బిల్డర్లను బెదిరించి.. ఢిల్లీకి రూ.2వేల కోట్లు

# కప్పం కట్టిండు

మొదటి పేజీ తరువాయి...

రేవంత్ రెడ్డి.. నీకు ఎవ్వడు భయపడడు.. నువ్వు వెంట్రుక కూడా పీకలేవు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ పై విచారణ చెయ్యి.. తప్పు చేసిన వాళ్ళపై చర్య తీసుకో భయపడేది లేదన్నారు. తెలంగాణ భవన్ లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ముఖ్య నేతలతో కేటీఆర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో వున్న బీజేపీ పగపట్టి కవితను అరెస్టు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి బీజేపీ పాట పాడుతున్నాడని.. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీలోకి వెళ్లే మొట్టమొదటి వ్యక్తి రేవంత్ రెడ్డేనని విమర్శించారు. పేగులు మెడలో వేసుకునేది ఏంది రా హౌలా.. నువ్వు ముఖ్యమంత్రివా?.. బోటీ కొట్టేటోడివా? అంటూ ఆయన ఫైరయ్యారు. కవితను అరెస్ట్ చేయకుంటే బీఆర్ఎస్, బీజేపీ ఒకటే అని కాంగ్రెస్ వాళ్లు అసెంబ్లీ ఎన్నికల్లో తప్పుడు ప్రచారం చేశారని.. ఈ రోజు బీజేపీ వాళ్లు అక్రమంగా ప్రతిపక్ష నేతలను అరెస్ట్ చేస్తున్నారు.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఏమంటుందో చూడాలన్నారు కేటీఆర్. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు దిక్కు లేదని.. వీటిని కవర్ చేసుకునేందుకు ఫోన్ ట్యాపింగ్ లు అంటూ తెరమీదికి తెస్తున్నారని మండిపడ్డారు. పంటలు ఎండిపోతుంటే రైతులను పట్టించుకోవడం లేదు కాని.. ఇతర పార్టీల నేతలను బెదిరించి కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నాడని కేటీఆర్, రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. గెలిపించిన ప్రజలకు దానం నాగేందర్ వెన్నుపోటు పొడిచారన్నారు కేటీఆర్. లోక్ సభ ఎన్నికల్లో దానం నాగేందర్ కు ఓటమి తప్పదన్నారు. నాగేందర్ పై అనర్హత వేటు వేసేదాకా ఊరుకోమని.. అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్తామన్నారు. సికింద్రాబాద్ లో బీఆర్ఎస్, బీజేపీల మధ్య పోటీ ఉంటుదన్నారు కేటీఆర్.

# కవిత.. తెలంగాణ పరువు తీసింది

మొదటి పేజీ తరువాయి...

**ఫోన్ ట్యాపింగ్‌కు అప్పటి సీఎం బాధ్యుడు**

ఫోన్ ట్యాపింగ్ అంశం తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. తీగ లాగే కొద్ది డొంక కదులుతోంది. ట్యాపింగ్ అంశంపై కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పందించారు. ట్యాపింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశం తీవ్రమైందని, నిర్లక్ష్యం వహించొద్దని కోరారు. ట్యాపింగ్ జరిగినట్టు ఆధారాలు బయట పడుతున్నాయని ఆయన వివరించారు.

**అప్పటి సీఎం బాధ్యుడు...**ఫోన్ ట్యాపింగ్‌కు అప్పటి సీఎం బాధ్యత వహించాలని కిషన్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ పేరు ప్రస్తావించకుండా ఇండైరెక్టుగా కేసీఆర్ బాధ్యత వహించాలన్నారు. కేసీఆర్‌పై కూడా చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బీజేపీ ఆఫీసు సిబ్బంది ఫోన్లను కూడా ట్యాప్ చేశారని కిషన్ రెడ్డి ఆరోపించారు.

**ఆస్తులు కూడబెట్టి**


ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న ప్రణీత్ రావు భుజంగ రావు, తిరుపతన్నను కస్టడీకి ఇవ్వాలని పోలీసులు నాంపల్లి కోర్టులో ఈ రోజు పిటిషన్ వేశారు. మరోవైపు నిందితులుగా ఉన్న అధికారులు భారీగా ఆస్తులు కూడబెట్టినట్టు తెలుస్తోంది. దీంతో అవినీతి నిరోధక శాఖ రంగంలోకి దిగింది. చంచల్ గూడ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న అదనపు ఎస్పీలు భుజంగ రావు, తిరుపతన్న ఫోన్ ట్యాపింగ్ చేశామని అంగీకరించారని సమాచారం. ప్రణీత్‌తో కలిసి ఆధారాలు ధ్వంసం చేశారని అంగీకరించారని తెలుస్తోంది. వారు ఇచ్చిన సమాచారం మేరకు నాగోలు మూసీ వంతెన కింద హార్డ్ డిస్క్ భాగాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరికి పంపించారు. విచారణ సమయంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు పేర్లను భుజంగ రావు, తిరుపతన్న ప్రస్తావించారు. వారి కోసం ఇప్పటికే పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీచేసిన సంగతి తెలిసిందే.

బీఆర్ఎస్ పాలనపై

# చర్చకు సిద్ధమా?

## - హరీష్ రావుకు జూపల్లి సవాల్


- పదేళ్లలో బీఆర్ఎస్ నేతలు ప్రజాధనం దోచుకున్నారు
- కేసీఆర్ పాలనలో 6 వేల మంది రైతుల ఆత్మహత్య



హైదరాబాద్, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి): మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఫైరయ్యారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై చర్చకు సిద్ధమా అంటూ హరీష్ రావుకు సవాల్ విసిరారు. పదేళ్లలో బీఆర్ఎస్ నేతలు ప్రజాధనం దోచుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో 6 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. వర్షాకాలం తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని..సర్వే చేసి పంట నష్ట పరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు మంత్రి. ఎంపీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మేము పంట నష్టం ఇవ్వలేకపోతున్నామని.. దీన్ని బీఆర్ఎస్ పార్టీ రాజకీయ లబ్ధికి వాడుకుంటుంది – మంత్రి జూపల్లి మండిపడ్డారు. కాగా, గత వర్షకాలంలో తక్కువ వర్షపాతం నమోదు కావడంతో ప్రస్తుతం ఎండకాలంలో తెలంగాణలోని పలు జిల్లాల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. చెరువుల్లో, కుంటు, బావుల్లో నీళ్లు ఇంకిపోయాయి. ఈ క్రమంలో సాగు నీళ్లు లేక వరి పంటలు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ క్రమంలో హరీశ్ రావుతోపాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు.. ఎండిపోయిన పంటపోలాలను పరిశీలించి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. క్రమంలో రాజకీయ లబ్ధికోసం బీఆర్ఎస్ నాయకులు పాకులాడుతున్నారని మంత్రి జూపల్లి బీఆర్ఎస్ కు కౌంటర్ ఇచ్చారు.

కవితకు 14 రోజుల

# జుడీషియల్ రిమాండ్



- ఢిల్లీలోని తీహార్ జైలుకు తరలించిన అధికారులు
- ఏప్రిల్ 9వ తేదీ వరకు ఆమె తీహార్ జైల్లోనే...

ఢిల్లీ: సంచలనం సృష్టిస్తున్న ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్ట్ అయ్యి ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఢిల్లీలోని తీహార్ జైలుకు తరలించారు. రౌస్ అవెన్యూ కోర్టు నుంచి జైలుకు తరలించారు. కవితకు కోర్టు 14 రోజులపాటు జుడీషియల్ రిమాండ్ విధించడంతో ఢిల్లీ పోలీసు అధికారులు జైలుకు తీసుకెళ్లారు. జైలు వ్యాన్‌లో ఆమె తరలించారు. ఏప్రిల్ 9వ తేదీ వరకు ఆమె తీహార్ జైల్లోనే ఉండనున్నారు. మరోవైపు.. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్టైన ఎమ్మెల్యే కవితకు ఈడీ కస్టడీ ముగియడంతో రౌస్ అవెన్యూ కోర్టు ఆమెకు 14 రోజుల జుడీషియల్ కస్టడీ విధించింది. ఈ మేరకు మంగళవారం తీర్పు వెలువరించింది. ఏప్రిల్ 9 వరకు కవిత జుడీషియల్ కస్టడీలోనే ఉండనున్నారు. ఏప్రిల్ 9 న ఉదయం 11 గంటలకు తమ ముందు హాజరుపరచాలని న్యాయస్థానం ఆదేశించింది. అయితే కవితను కస్టడీకి ఇవ్వడం ఇది మూడోసారి. మొదట 7 రోజులు, ఆ తరువాత 3 రోజులు, ఇప్పుడు 14 రోజులు జ్యూడీషియల్ కస్టడీకి అప్పగిస్తూ న్యాయస్థానం ఆదేశించింది. కాగా కవితను తీహార్ జైలు నుంచే విచారణ జరిపే అవకాశాలున్నాయి. మరోవైపు ఈ కేసులో మధ్యంతర బెయిల్ కోరుతూ కవిత పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కవిత విజ్ఞప్తి చేశారు. అయితే ఈ పిటిషన్‌పై సమాధానం ఇచ్చేందుకు సమయం కావాలని కోర్టుకు ఈడీ తెలిపింది. దీంతో సీబీఐ ప్రత్యేక కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ బెయిల్ పిటిషన్‌పై ఏప్రిల్ 1వ తేదీన విచారణ జరుపుతామని న్యాయస్థానం తెలిపింది.

బీజేపీకి నచ్చినోళ్లు వారి జేబుల్లో ఉండాలి..

# నచ్చనోళ్లు జైల్లో ఉండాలి

## భారతీయ జనతా పార్టీపై హరీశ్‌రావు నిప్పులు



సంగారెడ్డి : కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నిప్పులు చెరిగారు. బీజేపీకి నచ్చినోళ్లు వారి జేబుల్లో ఉండాలి.. నచ్చనోళ్లు జైల్లో ఉండాలి.. కవితతో పాటు కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. లొంగకపోతే ప్రతిపక్ష పార్టీల మీద కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన మెదక్ పార్లమెంట్ సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ బీజేపీతో ఎప్పుడూ కలిసేది లేదు.. బీఆర్ఎస్ లౌకిక పార్టీ అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రచారం చేశారు. కానీ ఇవాళ ఏం జరుగుతుందో మీరంతా చూస్తున్నారు. బీజేపీ ఏ ఒక్కరిలోనూ మార్పు తేలేదు. బీఆర్ఎస్ గెలవాలి.. తెలంగాణ నిలవాలి అనే నినాదంతో ఎన్నికల ప్రచారం చేయాలి. తెలంగాణ కోసం నిఖార్సుగా పోరాడే పార్టీ బీఆర్ఎస్. కాంగ్రెస్, బీజేపీకి 100 ఎజెండాలు ఉంటాయి. వారి అవసరాల కోసం కాంప్రమైజ్ అవుతాయి. తెలంగాణ హక్కుల కోసం ఎలాంటి రాజీ లేకుండా పోరాటం చేసే పార్టీ బీఆర్ఎస్ అని ప్రజల్లోకి తీసుకోవాలి. రాత్రింబవళ్లు కష్టపడి గులాబీ జెండాను గెలిపించుకుందాం అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ముస్లింలకు పెద్ద పీట వేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం, రెవెన్యూ , హోం మినిస్టర్ పదవి ముస్లింలకు ఇచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మంత్రులెవరూ లేరు. గతంలో బడ్జెట్‌లో కూడా అధిక కేటాయింపులు చేశారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలకు బట్టలు పంపిణీ చేశారు. మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేశారు. పిల్లలు గొప్పగా చదువుకుంటున్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే లాభం లేదు. సెక్యూలర్ పార్టీ బీఆర్ఎస్. సెక్యులర్ నాయకుడు కేసీఆర్. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కొనడం కాదు.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నాం. ప్రతిపక్ష నాయకులను బెదిరించి, అక్రమ కేసులు పెట్టి, కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను తెలంగాణ ప్రజలు గ్రహిస్తున్నారు. వెంకట్రామిరెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి అని హరీశ్‌రావు కోరారు.

తెలంగాణలో తాగునీటికి

# ఎలాంటి ఇబ్బందులు లేవు

మొదటి పేజీ తరువాయి...

ఇతర రాష్ట్రాలలో ఎదురవుతున్నతాగునీటి సమస్యను మన రాష్ట్రానికి కూడా అన్వయిస్తూ ఆందోళనకరమైన వార్తా కథనాలు వస్తున్నాయని, అయితే, రాష్ట్రంలో ఈసారి లోటు వర్షపాతం ఉన్నా, ఇక్కడి ప్రధాన జలాశయాలు, SRSP, శ్రీపాద ఎల్లంపల్లి, నాగార్జున సాగర్ లలో గత సంవత్సరం మాదిరిగానే నీటి మట్టాలున్నందున ఆందోళన అవసరం లేదని అన్నారు. అయినప్పటికీ , ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కూడా రూపొందించుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కొన్ని మున్సిపాలిటీలు, గ్రామాల్లో నిర్వహణపరంగా లోపాలొచ్చాయని, ఈ లోపాలను వెంటనే పరిష్కరించడం జరిగిందని అన్నారు. నీటి సమస్యలపై వివిధ మాధ్యమాల ద్వారా వచ్చే వార్తలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ రెండవ వారం అనంతరం రిజర్వాయర్ల నుండి ఎమర్జెన్సీ పంపింగ్ ను చేపడతామని సి.ఎస్ తెలియచేసారు. హైదరాబాద్ మహానగరంలో కూడా సరిపడా నీటి సరఫరా చేస్తున్నామని, అయితే, కమర్షియల్ అవసరాల నిమిత్తం డిమాండ్ ఎక్కువగా ఉందని జలమండలి అధికారులు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తిరుమల మహేష్

వనపర్తి జిల్లా ప్రతినిధి/ మార్చి 26/ ప్రజా కలం న్యూస్ : తెలంగాణ కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ మాజీ డైరెక్టర్, ప్రముఖ బిల్డర్ తిరుమల మహేశ్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. మాజీ మంత్రి, ప్రణాళిక సంఘం వైస్ ప్రెసిడెంట్ జి.చిన్నారెడ్డి ఆధ్వర్యంలో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన పూల బొకేలు ఇచ్చి శాలువాతో సన్మానించారు. తిరుమల మహేశ్ చేస్తున్న సామాజిక సేవలను సీఎంకు చిన్నారెడ్డి వివరించారు. దీంతో సీఎం కాంగ్రెస్ పార్టీలోకి తిరుమల మహేశ్ ను ఆహ్వానించారు. వనపర్తి తో పరిచయాలు ఉన్న సీఎం తిరుమల మహేశ్ ను ఆప్యాయంగా పలుకరించారు.త్వరలో వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి నాయకత్వం లో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీప్ దాస్ మున్సి సమక్షంలో తిరుమల మహేశ్ తన అనుచరులతో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. బీసీ సామాజిక వర్గంలో బలమైన నేతగా తిరుమల మహేశ్ కు మంచి పేరుంది.

# జగిత్యాల క్లబ్ కార్యదర్శి కి సన్మానం




జగిత్యాల మార్చి 26 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): న్యాయవాది, డాక్యుమెంట్ రైటర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పుప్పాల అశోక్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో జగిత్యాల క్లబ్ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం జగిత్యాల సీనియర్ డాక్యుమెంట్ రైటర్లు పలువురు అభినందించి శాలువతో సత్కరించారు. పట్టణంలోని ఐ ఎమ్ ఏ భవన్ వద్ద అశోక్ కు శుభాకాంక్షలు తెలియచేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుట్టు రమేష్ ,న్యాయవాది దామోదర్ రెడ్డి, శంకర్ రావు, మోహన్ రావు కడలి, రాజశేఖర్, రాజారామ్, చెట్టె శ్రీదర్, చిట్ల రవి, ప్రవీణ్, వోడ్డెపల్లి రవి, వినీల్, డి శ్రీనివాస్, హబీబ్, షబ్బీర్ పాల్గొన్నారు.

# నేడు రామాలయం నిర్మాణానికి భూమి పూజ



రుద్రంగి, మార్చి 26, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబోయే సీతారామ ఆలయానికి నేడు భూమి పూజ కార్యక్రమాన్ని ఆంజనేయ స్వాములు, రుద్రంగి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీపీ గంగం స్వరూప మహేష్, జడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, ఎంపీటీసీలు, సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు ఆంజనేయ స్వాములు, గ్రామ ప్రజలు తెలిపారు. అలాగే గ్రామ ప్రజలు, ప్రముఖులు, అన్ని కుల సంఘ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు, యువజన సంఘ సభ్యులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పార్లమెంట్ ఎన్నికలకు రాజకీయ పార్టీలు
# సహకరించాలి - సీఐ వెంకటేశ్వర్లు




రుద్రంగి, మార్చి 26, (ప్రజాకలం ప్రతినిధి) రాబోవు పార్లమెంటు ఎన్నికలకు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల పోలీస్ స్టేషన్ లో మంగళవారం అన్ని పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా సీఐ మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని అనుసరించాలని, ఎలక్షన్ కోడ్ ఉల్లంఘనకు పాల్పడకుండా ఉండాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు, లిక్కర్ సరఫరా చేసినట్లైతే కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని సీఐ అన్నారు.

# అమ్మతోడు.. నేనెప్పటికీ అమ్మకితోడు.!!

జగిత్యాల మార్చి26(ప్రజాకలం జిల్లా ప్రతినిధి):
అమ్మతోడు... నీనెప్పటికి అమ్మకి తోడు... మెట్ పల్లి సివిల్ హాస్పిటల్ దగ్గర



ఓ జొన్నరొట్టెల బండి పెట్టుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్న ఓ తల్లీకొడుకుల దృశ్యం చూశాక "పగలేంటీ - రాత్రేంటీ" పనిచేసుకుని బతకడానికని చస్ఫూర్తిదాయకంగా అనిపించింది.!! బడికి వేసవి లో ఒంటిపూట సెలవులిచ్చాక.. ఇంటివద్ద ఊరికనే ఏముంటాం.. ఎంతసేపని బలాదూరుగా తిరుగుతాం./దోస్తుగా ళ్లతో సొల్లు ముచ్చట్లు పెడుతూ స్మార్ట్ ఫోన్లను చఅరగదీస్తాం అంటూ భవిష్యత్ ను డిస్టర్బ్ చేసుకోకుండా అమ్మచూపిన దారిలో నావంతు సాయం చేస్తానంటూ అమ్మకు చేయూతనివ్వడం తనను ఎంతైనా అభినందించవచ్చనిపించింది.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరకు ప్రభ బండ్లను
# ప్రారంభించిన డాక్టర్ కోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట ప్రజాకలం ప్రతినిది : భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నాయకులు డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను ప్రారంభించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు. గంట రవికుమార్. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా.. నియోజకవర్గ ప్రజలకు లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ఉండాలని నర్సంపేట నియోజకవర్గ నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు. గంట రవికుమార్ అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్. వడ్డేపల్లి నర్సింహా రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కంబంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి. రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ శ్రీ. కట్ల రాంచంద్రా రెడ్డి, పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు, పట్టణ కౌన్సిలర్స్, మండల అధ్యక్షులు ఆబోతు రాజు, గంగిడి మహేందర్ రెడ్డి, బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, నేదురు రాజేందర్, సొంటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సంగెపు శంకర్, మండల ఇంచార్జ్ లు,బీజేవైఎం అధ్యక్షులు, మహిళా మోర్చా,నియోజకవర్గ నాయకులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు,వివిధ మోర్చాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీధులన్నీ గులాబీమయం..

### శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రభ బండ్ల ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**జాతీయ రహదారిపై బారులుతీరిన గులాబీ ప్రభ బండ్లు.. - భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు**

నర్సంపేట ప్రజాకలం ప్రతినిది : తెలంగాణ రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.. అందులో భాగంగా నేడు నర్సంపేట నియోజకవర్గం, దుగ్గొండి మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను గౌరవ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. దీంతో నర్సంపేట వరంగల్ జాతీయ రహదారి మొత్తం గులాబీ ప్రభ బండ్లతో బారులుతీరి, పార్టీ శ్రేణులతో, అభిమానుల కేరింతలతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ యూత్



కన్వీనర్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఎంపిటిసిలు,పిఎసిఎస్. ఛైర్మన్లు, తాజా మాజీ సర్పంచ్ లు, క్లస్టర్ భాద్యులు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ భాద్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# పాలకుల స్వార్థం కోసం గ్రామ, గ్రామాన, వీధి, వీధిలో బెల్ట్ షాపుల ప్రోత్సాహం

### గీత వృత్తి రక్షణకై గౌడ జాతి ఏకం కావాలి - మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్



నర్సంపేట ప్రజాకలం ప్రతినిది : గౌడ సంఘాలన్నీ గీత వృత్తి రక్షణకై ఏకం ఐనప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో పాలకులు తమ ఓట్ల కోసం ఎక్స్ గ్రేషియా, ప్రమాద జీవిత బీమా, సేఫ్టీ మోకులు, మోపేడ్లు ఇస్తామని వాగ్దానాలు చేసి గద్దె నెక్కాక మరచి పోతున్నారన్నారు. రెక్కాడితే డొక్కాడని గీత కార్మికుల తల రాత పాలకుల నిర్లక్ష్యం కారణం గా మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలకు ప్రమాదకరమని తెలిసిన కుటుంబ జీవనం కొరకు కుల వృత్తిని గీత కార్మికులు నిర్వహించిడం జరుగుతుందన్నారు. దీనికి తోడు పాలకుల స్వార్థం కోసం గ్రామ, గ్రామాన, వీధి, వీధిలో బెల్ట్ షాపులను ప్రోత్సాహించడంతో గీత కార్మికుల పరిస్థితులు దుర్భరంగా మారాయన్నారు. రాజకీయంగా అన్ని పార్టీలలో మన గౌడ కులస్థులు ఉన్నా, ఓట్లేసే యంత్రాలుగా ఉపయోగించు కుంటున్నారని, శాసించే స్థాయిలో అవకాశాలు కల్పించక అణచివేస్తున్నారని ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా గౌడ కులస్థులు, సంఘాలు ఎక మైనప్పుడే పాలకులు భయపడే పరిస్థితి ఏర్పడుందన్నారు. ఇప్పటికైనా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సేఫ్టీ మోకులు, మొపెడులు వెంటనే గీత కార్మికులకు అందించాలని, ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా, హాస్పిటల్ ఖర్చులు మంజూరు చేయాలని, గీత కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించి నిర్వహణ కోసం 5 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గోడిశాల సదా నందం గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి వెంకట్ గౌడ్, మండల నాయకులు గంప రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు,పి.ఎఫ్, ఇ.యస్.ఐ సమస్యలు
# పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు

### మంద వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

మధిర మార్చి 26( ప్రజా కలం ప్రతినిధి ) మధిర మున్సిపాల్టీలో అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా ఉన్నాయి మున్సిపల్ కార్మికుల కష్టాలు.నెలనెల వేతనాలు సక్రమంగా రాక పస్తులుంటూ పనులు చేస్తున్నారని లిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం మధిర పురపాలక సంఘం మేనేజర్ పి.రవిందర్ కు మున్సిపల్ కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. తధానంతరం వారు మాట్లాడుతూ కార్మికుల వేతనాల నుండి ప్రతినెలా పి.ఎఫ్, ఇయస్ఐ పేరుతో సోమ్ము మినహాయిస్తున్నారు కానీ కార్మికులకు ఎటువంటి సమాచారం లేదని ఇయస్ఐ గుర్తింపు కార్డులు అందించలేదని అనారోగ్య సమస్యలు వస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు బట్టలు, సబ్బులు,నూనెలు చెప్పులు విధిగా అందించాలని ఆదేశాలు ఉన్నా మధిరలో అటువంటి ఏమి కార్మికులకు వర్తించడంలేదన్నారు. మున్సిపల్ కార్మికులు శ్రమ




దోపిడికి గురిఅవుతున్నారని శ్రమకు తగిన వేతనాలు ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. మధిర మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం సహించేది లేదని ఆందోళన చేపడతామని హెచ్చరించారు.వినతి పత్రం అంద జేసిన వారిలో ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు చటారి నాంగేంద్రం, పుల్లూరినరేష్,గద్దల శ్రీకాంత్, చటారి కుమార్, ఎంద్రవల్లి చిన్న, చిలివేరు సురేష్, గద్దం మారతమ్మ, రుద్రారపు నాగమ్మ, గద్దలకుమారి,ఆర్. మారత మ్మ, జి. లక్ష్మి, కనకపుడి అనూ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ గొప్ప నాయకుడే..

### - వాళ్లే భ్రష్టు పట్టించారు: దానం నాగేందర్

**హైదరాబాద్, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి):** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప నాయకుడు.. కాని, ఆయన పక్కన ఉన్న వాళ్లే కేసీఆర్ ను భ్రష్టు పట్టించారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా గెలిచి పార్లమెంట్ కి వెళ్తానని దానం అన్నారు. తన అభ్యర్థిత్వంపై కేటీఆర్ న్యాయస్థానానికి వెళితే తాను న్యాయస్థానంలోనే సమాధానం చెప్తానని అన్నారు. వాళ్లు చేసింది కరెక్ట అయితే.. ఇప్పుడు జరుగుతున్నది కూడా కరెక్టే అన్నారు. ముఖ్యమంత్రిపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని.. మూడు నెలల్లో ముఖ్యమంత్రి రూ.3500 కోట్లు సంపాదిస్తే.. 10 సంవత్సరాలలో వాళ్లు ఎన్ని సంపాదించి ఉండొచ్చని ప్రశ్నించారు. తాను ఆస్తులు కాపాడుకోవడానికి పార్టీ మారినట్లు వస్తున్న ఆరోపణలో నిజం లేదన్నారు దానం.టీఆర్ఎస్‌లో చేరిన తర్వాత తాను ఆస్తులు కూడా పెట్టినట్లు చూపిస్తే అంతా వదులు కునేందుకు సిద్ధమని సవాల్ చేశారు. టీఆర్ఎస్ లో ఓ కార్యకర్తలా గానే పని చేశానని, ఇప్పుడు ఓ కార్యకర్తలాగానే పని చేస్తూ ఎంపీగా పోటీకి సిద్ధమైనట్లు ప్రకటించారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో తనదే విజయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## అంటు సీజనల్ వ్యాధుల పై
# అవగాహన సదస్సు




మధిర మార్చి 26( ప్రజా కలం ప్రతినిధి) ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిరలో ది 26 -3 - 2024న రెడ్ రిబ్బన్ క్లబ్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రముఖ సివిల్ సర్జన్ డా. కే ప్రసన్న జ్యోతి ప్రముఖ స్త్రీ వ్యాధి నిపుణురాలు చే విద్యార్థినీ విద్యార్థుల కోసం అవగాహనా సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆమె హెచ్ఐవి, ఇతర అంటువ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవటం మరియు నివారణ చర్యల గురించి వివరించారు. అంతేకాక యుక్త వయసు అమ్మాయిలకు వచ్చే హార్మోన్ అసమతుల్యత, గైనిక్ సమస్యలు, రక్తహీనత, రోగనిరోధక శక్తి తగ్గుదల, మొదలగు విషయాలపై అవగాహన కల్పించడమే కాక విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు చక్కగా సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ కె రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంఆఫీసర్ డా. పి సుజాత, ఉమెన్ ఎంపవర్మెంట్‌సెల్ కోఆర్డినేటర్ డా. ఎస్ ఇందిర, ఎకనామిక్స్ అధ్యాపకురాలు జి అరుణ, డా. కే వీరన్న, ఎం శ్రీనివాసరావు మొదలగు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వదిలించుకున్నారో.. వదిలేశారో..

### నడి రోడ్డుపై వృద్ధుడు - ఆదరించిన ఆర్కే ఫౌండేషన్

మధిర మార్చి 26( ప్రజా కలం ప్రతినిధి )
రెండు రోజుల నుండి మధిర ఆర్ సి యం చర్చ్ దగ్గరలో పక్షవాతంతో నోటి మాట కూడా రాక అచేతన స్థితిలో వృద్ధుడు ఉండగా స్థానికులు గమనించి ఆర్కే ఫౌండేషన్ వారికి మరియు పోలీసులకు తెలియజేయగా.వెంటనే సంఘటనా




స్థలానికి చేరుకున్న ఆర్కే ఫౌండేషన్ వారు పోలీసులు వృద్ధుడికి తగు వైద్య చికిత్సలు అందించి ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమానికి తరలించారు. పక్షవాతంతో బాధపడుతూ ఉండగా ఎవరో ఇక్కడ వదిలి ఉంటారని స్థానికులు తెలిపారు. నా అన్నవారు లేక ఎండలో రెండు రోజుల నుంచి అక్కడే ఉంటున్న గుర్తుతెలియని వృద్ధుడిని ఆదరించి అనాధ ఆశ్రమానికి తరలించడంతో పలువురు ఆర్కే ఫౌండేషన్ మరియు టౌన్ పోలీసుల సేవలను కొనియాడారు

# పదో తరగతి పరీక్షల నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

మధిర మార్చి26(ప్రజాకలం ప్రతినిధి) ఖమ్మం మంగళవారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రిక్కాబజార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇందిరానగర్ లలో ఏర్పాటుచేసిన పదో



తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం, త్రాగునీరు, కనీస మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు కేంద్రంలోకి అనుమతించవద్దని, విద్యార్థులతోపాటు, సిబ్బందిని ఫ్రిస్కింగ్ చేపట్టి, తనిఖీ తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రం ప్రహారీ గోడ చుట్టూ భద్రతా సిబ్బంది పహారా కాయాలని, అప్రమత్తంగా వుంటూ, అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్, పోలీస్ అధికారులు, తదితరులు ఉన్నారు

# పెండింగ్ జీతాలను మంజూరు చేయాలని వినతి

మధిర మార్చి 26( ప్రజా కలం ప్రతినిధి ) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న సాంకేతిక సహాయకులు మరియు బి. ఎఫ్. టి లకు పెండింగ్ లో ఉన్న రెండు నెలల జీతాలను మంజూరి చేయాలని, ప్రతినెల 1వ తేదీనే జీతాలు చెల్లించాలని కోరుతూ ఖమ్మం జిల్లా సాంకేతిక సహాయకుల సంఘం అధ్యక్షులు పగిడిపల్లి మనోహర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్, గౌరవ సలహాదారులు మద్దాలి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఐ.డి.ఓ.సి నందు గౌరవ డి. ఆర్. డి. ఓ ఆర్ సన్యాసయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి. ఆర్. డి. ఓ స్పందిస్తూ మీ సమస్యల పరిస్కారం దిశగా కృషచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు షేక్ నజీర్, కోశాధికారి ఆదుర్తి రమేష్, ఉపాధ్యక్షులు దండాల నరసింహారెడ్డి, జాయింట్ సెక్రటరీ లు బి డేవిడ్ రాజు, ఎల్ నాగారత్నం వాణి ,ప్రచార కార్యదర్శి లు సపావత్ నాగేశ్వర్రావు, కార్యవర్గ సభ్యులు పి విజయలక్ష్మి, వేల్పుల ముత్తయ్య, ఎన్ గోపాల్, ఏ సౌజన్య, సభ్యులు బంధం లక్ష్మినారాయణ, తుమ్మల ప్రవీణ్, ఉష, మమత, రాజు, చారి, హుస్సేన్, కుమార్, నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు



# ఓదెల లో న్యాయస్థానం ఏర్పాటు హర్షనీయం

**- అడ్వకేట్ అంబాల రాజు**

**- మేమే సాధించామని కొందరు గొప్పలు చెప్పుకోవడం శోచనీయం**



ఓదెల,మార్చి 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జీ మరియు జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఏర్పాటుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయడంపై ఇందుర్తి గ్రామానికి చెందిన అడ్వకేట్ అంబాల రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన న్యాయస్థానం ఏర్పాటు కొరకు జరిగిన ప్రయత్నాలను విలేకరుల సమావేశంలో వివరించారు. ఓదెలలో కోర్టు ఏర్పాటుకు తాను,అడ్వకేట్ చిలుక ఆనంద్,కొమిరె గ్రామానికి చెందిన మూల శ్రీధర్ రెడ్డి,తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ కార్యదర్శి పులి దేవేందర్ రెడ్డి,లక్ష్మి,లతో కలిసి విశేషంగా శ్రమించామని తెలిపారు. ఈ క్రమంలో సుల్తానాబాద్ కు చెందిన కొందరు న్యాయవాదులు ఓదెలలో కోర్టు ఏర్పాటును అడ్డుకోవడానికి ప్రయత్నించినా న్యాయస్థానం ఏర్పాటుకు తాము విశేషంగా శ్రమించి విజయం సాధించామని పేర్కొన్నారు. గూడెం గ్రామ సర్పంచి గోవిందుల ఎల్లస్వామి తోపాటు స్థానిక శాసనసభ్యులు విజయరమణారావు, సహకారంతో కోర్టు ఏర్పాటు సాధ్యపడిందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న గూడెం గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందరి సమిష్టి కృషితో కోర్టు ఏర్పాటు సాధ్యపడితే, హైకోర్టుకు చెందిన స్థానిక న్యాయవాది పొలాస శంకర్ తాను ఒక్కడి వల్లనే న్యాయస్థానం ఏర్పాటు సాధ్యమైందని మీడియాలో ప్రచారం చేసుకోవడం సరి అయింది కాదన్నారు. ఎన్నికల కోడ్ అమలు కారణంగా ఉత్తర్వులు బహిర్గత పరచడం సరి అయిన చర్య కానప్పటికీ అత్యుత్సాహంతో ఆయన ప్రకటించడం శోచనీయమన్నారు. ఈ ఉత్తర్వుల అమలులో ఆటంకాలు ఏర్పడితే ఆయనే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# క్రీడా పోటీల్లో విద్యార్థులు రాణించాలి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**- ఎన్టిపిసి సిఎస్ఆర్ - సి.డి.ద్వారా చేపట్టిన గ్రామీణ ఆటల పోటీలను ప్రారంభించిన అదనపు కలెక్టర్**



రామగుండం,మార్చి 26:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో సైతం రాణించాలని,ఆటల పోటీల యందు ఆసక్తి గల వారు పాల్గొంటూ దేశం గర్వ పడేలా పేరు సాధించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ రామగుండంలోని ఎం.జి. స్టేడియంలో ఎన్టిపిసి సిఎస్ఆర్ - సి.డి ఆధ్వర్యంలో 20 జిల్లా ప్రజా పరిషత్ విద్యార్థినీ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన గ్రామీణ ఆటల పోటీలను ఎన్.టి.పి.సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,క్రీడలపై ఆసక్తి ఉన్నవారిని ప్రోత్సహించడం వలన అద్భుతమైన ప్రతిభ ప్రదర్శిస్తూ విజయం సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యతో పాటు క్రీడలపై సైతం విద్యార్థులు శ్రద్ధ వహించాలని ప్రతిరోజు కొంత సమయం క్రీడలకు కేటాయిస్తే మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. విద్యార్థుల క్రీడాభివృద్ధికి జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని రకాల సహాయ,సహకారాలు అందిస్తూ అండగా ఉంటుందని అన్నారు. ఎన్.టి.పి.సి,సి.ఎస్.ఆర్. (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) క్రింద అనేక కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తుందని అన్నారు. క్రీడల పోటీలలో పాల్గొనే విద్యార్థినీ,విద్యార్థులకు ట్రాక్ సూట్స్,భోజన సదుపాయం కల్పించడం జరిగిందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్.టి.పి.సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ,ఎన్టిపిసి సిఎస్ఆర్ ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని,ముఖ్యంగా విద్య,వైద్యం,ప్రాథమిక సౌకర్యాల కల్పన, ఒకేషనల్ ట్రైనింగ్,కళలు,నీరు,శానిటేషన్ పై కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. గ్రామీణ క్రీడా పోటీలలో 20 పాఠశాలల నుంచి సుమారు 800 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొంటున్నారని, నిరంతరం వివిధ క్రీడా పోటీలలో పాల్గొనడం వల్ల విద్యార్థులు ఉత్సాహవంతంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం తహసిల్దార్ కుమార స్వామి,రామగుండం మండల విద్యాశాఖ అధికారి సంపత్ రావు,ఎన్టిపిసి జనరల్ మేనేజర్ ప్రశాంత్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి,మార్చి 26:(ప్రజా కలం ప్రతినిధి) జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధి క్రింద పెద్దపెల్లి జిల్లాలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలు,రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలు,మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 160 పోలింగ్ కేంద్రాలు,ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ధర్మారంకు సంబంధించి 53 పోలింగ్ కేంద్రాలు మొత్తం 763 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,వీటికి ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారి,ఓపిఓ లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 916 మంది ప్రిసైడింగ్ అధికారులు,916 మంది సహాయక ప్రిసైడింగ్ అధికారులు,1832 మంది ఓపిఓలకు సంబంధించి పారదర్శకంగా ఎన్.ఐ.సి హైదరాబాద్ రూపొందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్ లైన్ మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య,జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్,ఈ.డి.ఎం.కవిత,ఏ.ఎస్.ఓ.అజీమ్,నెట్వర్కింగ్ ఇంజనీరింగ్ రమేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క అవకాశం ఇవ్వండి

**- మోదీ ఆశీస్సులతో అభివృద్ధి చేసి చూపిస్తాను**

**- బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్**



వనపర్తి జిల్లా ప్రతినిధి/ మార్చి 26 / ప్రజా కలం న్యూస్ : బీజేపీ వనపర్తి అసెంబ్లీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో మరొకసారి మోడీ ప్రభుత్వం లక్ష్యంగా మరియు బిజెపి లక్ష్యమైన 400 సీట్లలో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఉండేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందని, బిజెపి గెలిస్తే దేవరకొండ గద్వాల రైల్వే లైను సాధిస్తానని, వనపర్తి పట్టణం మీదుగా జాతీయ రహదారి మరియు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు యువతకు ఉపాధి లక్ష్యంగా మోడీ ఆశీస్సులతో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యులు పి రాములు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా శాసన సభ్యునిగా మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ఎక్కడ కూడా ఒక రూపాయి కొరకు చేయి చాచలేదని అవినీతికి ఆస్కారం లేని ప్రజాసేవ లక్ష్యంగా పనిచేశానని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో దేశ సేవ చేయడానికి పోతుగంటి భరత్ ప్రసాద్ మీ ముందుకు వస్తున్నారని పెద్ద మనసుతో అందరూ దీవించి పార్లమెంటు సభ్యునిగా అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు. జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ 6 గ్యారంటీల మాటున 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక హామీ నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కష్టాలు వస్తాయని, అవినీతి రాజ్యమేలుతుందని, నిన్న హైదరాబాదులో హోలీ పండుగ సందర్భంగా హోలీ ఆడుతున్న బంజారా కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఒక వర్గం వారు అకారణంగా దాడి చేయడం కాంగ్రెస్ సంస్కృతిని గుర్తు చేస్తుందని హైదరాబాదు నియోజకవర్గంలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవి లత గెలుస్తున్నారని. అక్కసుతో కాంగ్రెస్ అండతో మజిలీస్ గుండాల దాడిని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని ఈ దాడికి ప్రతిఫలం రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం తప్పదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధివైపు అడుగులు వేయాలని అశాంతికి కారణమైన వారిని వారిపై చర్య తీసుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి డి సి సి బి డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు మంగ్యా నాయక్ గద్వాల జిల్లా అధ్యక్షులు పి రామచంద్రారెడ్డి నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఇల్లేని సుధాకర్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి డా. ఏ. రాజ వర్ధన్ రెడ్డి మున్నూరు రవీందర్, మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, బి శ్రీశైలం, శ్రీమతి జ్యోతి రమణ, అక్కల రామన్ గౌడ్, కే మాధవరెడ్డి,కుమారస్వామి, సీతారాములు,వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీమతి సుమిత్రమ్మ గౌన్, హేమారెడ్డి, బాశెట్టి శ్రీనివాసులు, విష్ణువర్ధన్ రెడ్డి, చిత్తారి ప్రభాకర్,దాసరాజు ప్రవీణ్, బచ్చు రాము,పెద్దిరాజు,చెన్నయ్య, మనివర్ధన్ గొర్ల బాబురావు బోయల రాము, బుచ్చిబాబుగౌడ్,రాజశేఖర్ గౌడ్, శ్రీమతి అశ్విని రాధ, శ్రీమతి కల్పన కదిరే మధు, కొమ్ము సావేలు తదితరులు పాల్గొన్నారు.

**రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా**

# అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి

**- పాత నేరస్తులు,రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి**


**- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి**



వనపర్తి జిల్లా ప్రతినిధి/ మార్చి 26/ ప్రజా కలం న్యూస్: మంగళవారం జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపీఎస్ జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలియజేసారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక వ్యక్తుల,రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకు నేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా,క్రికెట్ బెట్టింగులు, జూదం,మట్కా అలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమ మద్యము,నగదు రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు సైబర్ నేరగాళ్ళ ఖాతాలలో ఉన్న నగదును పుట్ ఆన్ హోల్డ్ లో ఉంచడమైనదని అన్నారు. అట్టి నగదును కోర్టు ద్వారా కొన్ని మార్గనిర్దేశాలతో భాదితులకు అందజేయడం జరిగితుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్, డిఎస్పీ శ్రీ జె . వేంకటేశ్వరరావు, డి సి ఆర్ బి డిఎస్పీ శ్రీ కృష కిశోర్ , జిల్లాలోని వనపర్తి, కొత్తకోట, ఆత్మకూర్ సిఐలు,జిల్లా ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# లైసెన్స్ కలిగిన తుపాకులు సరెండర్ చేయాలి

**- రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్**



పెద్దపల్లి,మార్చి26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని లైసెన్సు కలిగిన తుపాకులను వెంటనే సరెండర్ చేయాలని,లేకుంటే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ మంగళవారం ఆదేశాలు జారీచేశారు. పార్లమెంట్ ఎన్నికకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో పోలీసుశాఖ ఈ మేరకు చర్యలు చేపట్టినట్లు పెర్కోన్నారు. ఆయుధాల చట్టం 1959 సెక్షన్ 21 ప్రకారం కమిషనరేట్ పరిధిలో నివసిస్తూ, లైసెన్సు తుపాకులు కలిగి ఉన్నవారంతా సమీపంలోని పోలీసు స్టేషన్ లో డిపాజిట్ చేయాలని,ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా,ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సందర్భంగా ముందస్తుగా ఆయుధాలు డిపాజిట్ చేయాలని,అలా చేయని వారిపై కేసులు పెట్టేందుకు వెనకాడబోమని విడుదల చేసిన ఒక ప్రకటనలో సీపీ తెలిపారు. డిపాజిట్ చేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి జూన్ 7న తీసుకోవచ్చన్నారు. ఈ విషయంలో జాతీయ బ్యాంకులు,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది,గార్డు డ్యూటీలో ఉన్నవారికి మినహాయింపు ఉంటుందన్నారు.

**నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ టికెట్**

# జీవన్ రెడ్డికి కేటాయించాలి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్యనారాయణ**



జగిత్యాల మార్చి26 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): జీవన్ రెడ్డి రైతుబిడ్డగా స్వయాన రైతు అయిన రైతుల సమస్యలుపూర్తిగా తెలిసిన వ్యక్తిగా ఈ ప్రాంతంలో ప్రధానంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీలు పసుపు మద్దతు ధర పసుపు బోర్డు తదితర అంశములపై అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ఒక రైతుగా వీటిపై పూర్తి అవగాహన ఉన్నటువంటి వ్యక్తి ఎంపీగా ఎన్నికైనట్లయితే ఇక్కడి ప్రాంత సుదీర్ఘ కోరికలు అయినటువంటి పసుపు బోర్డు నిజాం షుగర్ ఫ్యాక్టరీపునర్ నిర్మనం పలు సమస్యలు పూర్తిగా పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తిగా ఇక్కడి ప్రాంత ప్రజలకు గతంలో జగిత్యాలలో మామిడి మార్కెట్ అయితేనేమి, పొలాసలో వ్యవసాయ కళాశాల అయితే నేమి ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో రైతులకు సంబంధించిన అనేక డెవలప్మెంట్ చేసినారు. సాధ్యం కానిపై ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడం పోరాటం చేయడం వారి నైజం. గత పాలకులు గత ఎంపీ కల్వకుంట్ల కవిత అధికారము రాగానే మూడు నెలలు షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని హామీ ఇచ్చారు కానీ వారు కూడా మాట తప్పారు గత ఎంపీ ధర్మపురి అరవింద్ నేను గెలిస్తే షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తాను పసుపు బోర్డు తెస్తానని బాండ్ పేపర్లు రాసిచ్చి ఇక్కడ ఉన్నటువంటి రైతులను మోసం చేసినారు వీటన్నిటిపై జీవన్ రెడ్డి ప్రశ్నిస్తూనే ఉన్నారు గత పది సంవత్సరాల నుండి ఈ సమస్యలపై ఒక రైతుబిడ్డగా జీవన్ రెడ్డి పోరాటం చేస్తూనే ఉన్నారు ఇక్కడ రైతాంగం ప్రజలు జీవన్ రెడ్డి ని పోరాటాన్ని గమనిస్తున్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించినట్లయితే ఇక్కడి ప్రాంత ప్రజలు రైతాంగం గెలిపించుకునేటటువంటి బాధ్యత తీసుకుంటరు నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో జీవన్ రెడ్డి సేవలు రైతులకు ప్రజలకు అవసరం ఉన్నది కనుక కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆలోచించి తొందరగా జీవన్ రెడ్డి కి టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్యనారాయణ వైయస్సార్ టిపి మాజీ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అధిష్టానికి విజ్ఞప్తి చేశారు

# ప్రజల భద్రతకు భరోసా కల్పించడమే పోలీస్ లక్ష్యం

**పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ - పెద్దపల్లి లో పోలీస్ కవాతు**




పెద్దపల్లి,మార్చి 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రానున్న లోక్సభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు అభద్రతకు గురికాకుండా,నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవటానికి వారిలో భరోసా కల్పించడానికి పట్టణంలో పోలీస్ కవాతు నిర్వహించినట్లు పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ పేర్కొన్నారు. కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు గురువారం సాయంత్రం పట్టణంలో కవాతును నిర్వహించారు. కవాతును ఏసీపీ జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల ద్వారా ఈ కవాతు కొనసాగింది. ఈ సందర్భంగా ఏసీపీ కృష్ణ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా సమస్యాత్మక ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పోలీసు ఉన్నతాధి కారులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కవాతులో సీఐ ఆర్.కృష్ణ తోపాటు పెద్దపల్లి సబ్ డివిజన్ లోని ఎస్సైలు,పోలీసు సిబ్బం పాల్గొన్నారు.

# కొండాపూర్ లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

**బ్రహ్మోత్సవాలకు హాజరైన ప్రభుత్వ విప్**



ఎండపల్లి : మార్చి 26 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో మంగళవారం రోజున శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగల జాతర జరిగాయి ఇందులో భాగంగా కీర్తిశేషులు ఒజ్జల సాంబయ్య- అన్నమ్మ దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు ఒజ్జల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పులిహోర ప్రసాద వితరణ పంపిణీ చేశారు బ్రహ్మోత్సవాల భాగంగా ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పూజలో పాల్గొన్నారు ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి రాజిరెడ్డి విలాస రెడ్డి గోపు పోషయ్య ఇట్టి కార్యక్రమంలో



పాల్గొన్నారు కొండాపూర్ గ్రామంలో బ్రహ్మోత్సవాల భాగంగా అధిక సంఖ్యలో ప్రజలు భక్తుల తో దుకాణాలు కనువిందు చేశాయి ఈ కార్యక్రమంలో కొండాపూర్ ఆలయానికి సంబంధించిన కార్యక్రమములు ముందుండి నడిపించిన మాజీ సర్పంచ్ తాటిపర్తి శైలేందర్ రెడ్డి డి రాజిరెడ్డి పర్షవేని మల్లయ్య సింగతి వెంకటస్వామి సింగతి ప్రసాద్ బర్ల జనార్ధన్ భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ప్రజాకలం
బుధవారం, మార్చి 27, 2024

# గుంటూరులో కోటీశ్వరులే...

రాజకీయంగానూ, వాణిజ్య పరంగానూ ముందంజలో ఉండే గుంటూరు జిల్లాలో ఎన్నికలంటేనే కోట్లతో వ్యవహారం ముడిపడి ఉంటుంది. ప్రధాన పార్టీ నుంచి టిక్కెట్ దక్కాలే గానీ... కోట్లు ఖర్చుపెట్టేందుకు క్యూలో ఉంటారు. అలాంటిది వరుసగా టిక్కెట్లు దక్కించుకుని పోటీలో ఉన్న నేతల ఆస్తుల వివరాలు ఒకసారి చూసేద్దామా...గుంటూరు జిల్లాలోనే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా అందరూ ఆతృతగా ఎదురుచూస్తున్న ఫలితం ఏదైనా ఉందంటే అది మంగళగిరి నియోజకవర్గం. ఎందుకంటే ఇక్కడి నుంచి తెలుగుదేశం అధినేత చంద్రబాబు తనయుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రెండోసారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమిపాలైన ఆయన ఈసారి గెలుపై ధీమాగా ఉన్నారు. ఆర్థికంగా ఆయన్ను ఢీకొట్టే అభ్యర్థి జిల్లాలోనే లేదని చెప్పాలి. ఒకసారి లోకేశ్ ఆస్తులు వివరాలు చూద్దాం. మార్కెట్ విలువ ప్రకారం ఆయన ఆస్తులు 373 కోట్లు కాగా.... అప్పులు 10 కోట్లు వరకు ఉన్నాయి. వివిధ బ్యాంకుల్లో బాండ్ల రూపంలో మూడున్నర కోట్లు ఉండగా.... వివిధ కంపెనీల్లో ఉన్న షేర్ల విలువ 255 కోట్లుపైగానే ఉంది. పర్సనల్ లోన్ అడ్వాన్స్ మరో ఎనిమిదిన్నర కోట్లు తీసుకున్నారు. లోకేశ్ పేరిట ఫోర్డ్ ఫియిస్టా, రెండు పార్చునర్ కార్లు ఉన్నాయి. అలాగే బంగారం, వజ్రాభరణాల విలువ దాదాపు 2 కోట్ల రూపాయల వరకు ఉంది. మొత్తంగా ఆయన చరాస్తుల విలువ 271 కోట్లకు పైగానే ఉంది. హైదరాబాద్ మదీనాగూడలో 5 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా...దీని విలువ 47 కోట్లు పైమాటే. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, మాదాపూర్, మణికొండలో ఉన్న స్థలాల విలువ మరో 30 కోట్లు వరకు ఉంది. చెన్నైలో ఐదు కోట్ల విలువైన కమర్షియల్ బిల్డింగ్ ఉండగా..జూబ్లీహిల్స్‌లో 20 కోట్ల విలువైన ఇల్లు ఉంది. మొత్తం స్థిరాస్తుల విలువ 101 కోట్లు ఉన్నట్లు ఆయన 2019లో ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్‌లో తెలిపారు. మొత్తం స్థిర, చరాస్తులు కలిపి లోకేశ్ ఆస్తి విలువ 373 కోట్లు ఉంది. అలాగే ఆయన వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పులు తొమ్మిదిన్నర కోట్లు వరకు ఉన్నాయి. తెలుగుదేశం సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్రకు ఏడున్నర కోట్ల ఆస్తి ఉండగా.... దాదాపు మూడుకోట్లు వరకు అప్పులు ఉన్నాయి. వివిధ బ్యాంకుల్లో ఉన్న క్యాష్, బాండ్లు, డిపాజిట్లు ,కార్లు, బంగారం విలువ కలిపి మొత్తం చరాస్తులు 3 కోట్ల 20 లక్షలకు పైమాటే ఉన్నాయి. గుంటూరు జిల్లాలో వివిధ చోట్ల ఉన్న వ్యవసాయ భూముల విలువ కోటిన్నర వరకు ఉండగా.. గుంటూరులో ఉన్న మూడు ఇల్లు విలువ మరో మూడు కోట్ల వరకు ఉంది. అలాగే వివిధ బ్యాంకుల నుంచి నరేంద్ర తీసుకున్న అప్పుల విలువ సైతం 2.78 కోట్లు వరకు ఉంది.మాజీమంత్రి నక్కా ఆనందబాబుకు కేవలం కోటీ 86 లక్షల విలువైన ఆస్తులు మాత్రమే ఉండగా... అప్పులు ఏమీ లేవు. మరో సీనియర్ మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు 42.5 కోట్ల ఆస్తులు ఉండగా... 25.34 కోట్ల అప్పు ఉంది. బ్యాంకులో క్యాష్, బాండ్లతో పాటు వివిధ సంస్థల్లో షేర్లు కలిపి మొత్తం చరాస్తులు విలువ దాదాపు 40 కోట్లు వరకు ఉంది. వివిధ చోట్ల ఉన్న వ్యవసాయ, వ్యవసాయేతర భూములు విలువ మొత్తం కలిపి మొత్తం మరో మూడుకోట్ల వరకు ఉంది. అలాగే ఆయన వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పులు 25.34 కోట్లు ఉంది. సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉంటున్న మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణకు సైతం 40 కోట్ల విలువైన ఆస్తులు... రెండున్నర కోట్ల అప్పు ఉంది. వివిధ బ్యాంకుల్లో ఉన్న బాండ్లు, షేర్లు, అన్నీ కలిపి దాదాపు 3 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నాయి. 2 కోట్ల విలువైన వ్యవసాయ భూములు ఉండగా...20 కోట్ల విలువైన ప్లాట్లు ఉన్నాయి. గుంటూరులో ఉన్న ఇళ్ల విలువ మరో 15 కోట్లు ఉంది. వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పు 2.25 కోట్లు ఉంది.మరో కీలక నేత వినుకొండ మాజీఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆస్తుల విలువ దాదాపు 88 కోట్లు ఉంది. ఆయనకు ఆరుకోట్ల రూపాయల అప్పు ఉంది. బ్యాంకుల్లో బాండ్లు, వివిధ సంస్థల్లో షేర్లు అన్నీ కలిపి ఆయన చరాస్తులు 25 కోట్లు ఉండగా... పర్సనల్ లోన్లు మరో 17 కోట్లు తీసుకున్నారు. కోటిన్నర బంగారు ఆభరణాలు ఉండగా... మొత్తం చరాస్తుల విలువ 45 కోట్లు వరకు ఉంది. కోటిన్నర విలువైన వ్యవసాయ భూములు, 16 కోట్ల విలువైన ప్లాట్లతోపాటు హైదరాబాద్ ఎస్ఆర్‌నగర్‌లో 10 కోట్ల విలువైన కమర్షియల్ బిల్డింగ్‌లు ఉన్నాయి. హైదరాబాద్, వినుకొండలో మరో 15 కోట్ల విలువైన ఇల్లు ఉన్నాయి. మొత్తం స్థిరాస్తుల విలువ 42 కోట్లు ఉంది. అలాగే వివిధ బ్యాంకుల నుంచి ఆయన తీసుకున్న అప్పు ఆరుకోట్లు ఉందితెలుగుదేశం మరో సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావుకు రెండున్నర కోట్లు ఆస్తులు ఉండగా.. అనూహ్యంగా 50 కోట్లు అప్పు ఉంది. బ్యాంకు బ్యాలెన్స్, భూములు, ప్లాట్లు అన్నీ కలిపి రెండున్నర కోట్లు ఆస్తి ఉంది. గుంటూరు సిండికేట్ బ్యాంకులో ఆయన భార్యతో కలిపి తీసుకున్న అప్పు 49 కోట్లు ఉంది. మంత్రి విడదల రజనికి దాదాపు 130 కోట్ల విలువైన ఆస్తి ఉండగా... అప్పులేమీ లేవు. వివిధ బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లు ఐదుకోట్లు వరకు ఉండగా.. ఎల్ఐసీ ఇన్సూరెన్స్ పాలసీలు మరో ఐదుకోట్లు ఉన్నాయి. మొత్తం ఆరున్నర కోట్ల చరాస్తులు ఉండగా... వ్యవసాయ భూములు, ప్లాట్లు, కార్లు ఏమీ ఆమె పేరిట లేవు. కోటిన్నర విలువ చేసే ఒక కమర్షియల్ బిల్డింగ్ ఉంది. అయితే అమెరికాలో ఆమె పేరిట ఉన్న సాఫ్ట్‌వేర్ సంస్థ విలువే 120 కోట్లు ఉంది. ఇండియాలో ఆమె పేరిట ఎలాంటి అప్పులు లేవు.మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత పేరిట రెండున్నర కోట్ల విలువైన ఆస్తులు ఉండగా... 27 లక్షల అప్పులు ఉన్నాయి.బ్యాంకులో డిపాజిట్లు, పర్సనల్ లోన్లు, బంగారు ఆభరణాలు కలిపి 73 లక్షల ఆస్తి ఉంది. మరో కోటిన్నర విలువైన ప్లాట్లు,ఇల్లు ఆమె పేరిట ఉన్నాయి.మంత్రి అంబటి రాంబాబు పేరిట 15 కోట్ల విలువైన ఆస్తులు, కోటీ 20 లక్షల విలువైన అప్పులు ఉన్నాయి. బ్యాంకులో డిపాజిట్లు, పర్సనల్ లోన్లు, కార్లు, బంగారు ఆభరణాలు అన్నీ కలిపి చరాస్తులు రెండుకోట్లు ఉండగా.... అవనిగడ్డ, సూరంపల్లిలో ఉన్న వ్యవసాయ భూముల విలువ దాదాపు 6 కోట్లు ఉంది. మరో కోటి రూపాయల విలువైన ప్లాట్లు ఉండగా... గుంటూరు, హైదరాబాద్‌లో కలిపి మరో ఆరుకోట్ల విలువైన కమర్షియల్ బిల్డింగ్‌లు ఉన్నాయి. ఇల్లుతో కలిపి మొత్తం స్థిరాస్తి విలువ 13 కోట్ల 20 లక్షలు ఉంది. వివిధ బ్యాంకుల నుంచి ఆయన తీసుకున్న అప్పు కోటీ 20 లక్షలు ఉంది.ఉపసభాపతి కోనరఘుపతి(కి 28 కోట్ల విలువైన ఆస్తులు ఉండగా... 83 లక్షల అప్పు ఉంది. బ్యాంకులో డిపాజిట్లు, బాండ్లు కలిపి రెండున్నర కోట్ల ఆస్తి ఉండగా... వ్యవసాయ భూమి ఏమీ లేదు. బాపట్లలో ఒక ప్లాట్ ఉంది. అలాగే హైదరాబాద్ ఉప్పల్‌లో రెండు కమర్షియల్ బిల్డింగ్‌లు, బాపట్లలో ఒక కమర్షియల్ బిల్డింగ్ ఉంది. వీటి విలువ దాదాపు 18 కోట్ల పైమాటే. హైదరాబాద్, బాపట్లలో ఉన్న ఇళ్ల విలువ మరో 7 కోట్ల వరకు ఉంది. మొత్తం స్థిర ఆస్తుల విలువ 25 కోట్ల 72 లక్షలు ఉంది. వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పు 83 లక్షలుగా ఉంది.గుంటూరు జిల్లాలో మరో కీలక నేత, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఆరున్నర కోట్ల ఆస్తులు ఉండగా... మూడున్నర కోట్ల అప్పు ఉంది. జనసేన కీలక నేత నాదెండ్ల మనోహర్ పేరిట 11 కోట్ల ఆస్తులు ఉండగా... అప్పులు ఏమీ లేవు. బ్యాంకు డిపాజిట్లు, బాండ్లు, కార్లు అన్నీ కలిపి నాలుగున్నర కోట్ల ఆస్తులు ఉండగా... నాలుగు కోట్ల విలువైన వ్యవసాయ భూమి ఉంది. మరో మూడు కోట్ల రూపాయల ఇల్లు ఉన్నాయి.

# జీవన్ రెడ్డికి అందివచ్చే అవకాశం ఏదీ?

## టి. జీవన్ రెడ్డికి ఎంపీ టికెట్ లేదా మంత్రి పదవి? - సామాజిక సమీకరణాలే టి. జీవన్ రెడ్డి టికెట్ కు అడ్డంకి

జగిత్యాల మార్చి26 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడు టి. జీవన్ రెడ్డి ఇప్పటికీ కాంగ్రెస్‌లో కీలకంగానే ఉన్నారు. ప్రజాధరణ చెక్కుచెదరకుండా రాజకీయ ప్రస్థానం ఇంకా కొనసాగిస్తూనే వున్నారు. 2019 మార్చిలో నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో గల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం నుంచి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిచిన టి. జీవన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలుగా శాసన మండలిలో కాంగ్రెస్ పార్టీ గొంతుకగా ప్రజా సమస్యలపై పోరాడుతున్నాడు. కాంగ్రెస్ కష్టకాలంలో బీఆర్ఎస్, బీజేపీ లపై తనదైన శైలిలో విమర్శలు గుప్పిస్తూ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్లారు. ఒక దశలో కాంగ్రెస్ అధిష్టానం టి. జీవన్ రెడ్డిని టీ-పీసీసీ అధ్యక్షుడిగా దాదాపుగా ప్రకటించే దశలో వాయిదా వేసి అనూహ్య పరిణామాలలో ఏ. రేవంత్ రెడ్డిని నియమించారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాలలో ఓడిపోవడంతో ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టే అవకాశం కోల్పోయారు జీవన్ రెడ్డి. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా ఉన్న సమయంలో కరీంనగర్ లోక్ సభ స్థానంలో కేసీఆర్ పై పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయిన టి. జీవన్ రెడ్డికి ఉత్తర తెలంగాణతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఫాలోయింగ్ ఉన్న విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించింది. రైతులు, నిరుద్యోగులు, గల్ఫ్ కార్మికుల సమస్యలపై ఇతర అన్ని అంశాలపై మంచి పట్టు ఉన్న జీవన్ రెడ్డికి పెద్ద ఎత్తున అభిమానులున్నారు. నిజామాబాద్, కరీంనగర్ లలో ఏదో ఒక స్థానం నుంచి జీవన్ రెడ్డిని బరిలోకి దించాలని ఏఐసీసీ భావించింది. చివరికి నిజామాబాద్ నుంచి పోటీ చేయించాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు రెండు లిస్టులలో తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన అధిష్టానం నిజామాబాద్ ను ఎందుకు



పెండింగ్ లో ఉంచారో సర్వత్రా ఆసక్తి నెలకొంది. టీపీసీసీ అధ్యక్షుడిగా ప్రకటిస్తారని అనుకున్న స్థాయి నుంచి ఎంపీ టికెట్ కూడా దక్కని పరిస్థితికి నెట్టివేయడం జీవన్ రెడ్డి అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు.

**మూడు బీజేపీ సిట్టింగ్ సీట్లలో పెండింగ్ లో కాంగ్రెస్ టికెట్లు**

ఉత్తర తెలంగాణలోని నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పార్లమెంటు స్థానాల్లో ప్రస్తుతం బీజేపీ ఎంపీలు ఉన్నారు. సరిగ్గా ఈ మూడు స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించకుండా పెండింగ్ లో ఉంచడం విశేషం. నిజామాబాద్ నుంచి కాంగ్రెస్ టికెట్ రేసులో ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ముందున్నారు. సామాజిక సమీకరణాలు, ఆర్థిక స్తోమత దృష్ట్యా జీవన్ రెడ్డికి టికెట్ ఇవ్వకపోతే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పిస్తారని తెలుస్తున్నది. 29 మార్చి 2025 వరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పదవీ కాలం ఉన్నందున మంత్రి పదవి ఇవ్వడంలో సాంకేతిక అవరోధం ఉండదు. ఎమ్మెల్సీలకు కూడా ఒకటో, రెండో మంత్రి పదవులు ఇవ్వడం ఆనవాయితీ కూడా. నిజామాబాద్ లో ధర్మపురి అరవింద్ (బీజేపీ), బాజిరెడ్డి గోవర్ధన్ (బీఆర్ఎస్)లు తమ అభ్యర్థులుగా ఇప్పటికే ఆయా పార్టీలు ప్రకటించాయి. వీరు ఇద్దరూ మున్నూరు కాపు బీసీ సామాజిక వర్గానికి చెందినవారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డితో పాటు ముత్యాల సునీల్ రెడ్డిల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరు ఇద్దరు కూడా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ పేరు పరిశీలనలో ఉన్నప్పటికీ ఇటీవల కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడంతో అతను పోటీ నుంచి తప్పుకున్నట్లే. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, వైద్యురాలు డా. కవితా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత ల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన బీఆర్ఎస్ నేత ఎమ్మెల్సీ ఎల్. రమణ ను కాంగ్రెస్ లోకి ఆహ్వానించి టికెట్ ఇవ్వాలనే ఆలోచన ఉన్నట్లు తెలుస్తున్నది. ఎల్. రమణ ఎమ్మెల్యే గా, రాష్ట్ర మంత్రిగా, ఎంపీగా ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులు. జీవన్ రెడ్డికి ఎంపీ టికెట్ ఇస్తారా మంత్రి పదవి ఇస్తారా అనేది జీవన్ రెడ్డి అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం ఎడ్లబండ్ల పోటీలు బహుమతుల ప్రధానం


## - రథోత్సవమునకు హాజరైన ప్రభుత్వ విప్

ఎండపల్లి : మార్చి 26 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామములో శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల లో భాగంగా చివరి రోజు రథోత్సవ కార్యక్రమం జరిగినందు న ఎడ్లబండ పోటీలు నిర్వహించారు ఇందులో 27 బండ్లు పోటీలో పాల్గొనగా మొదటి స్థానములో నిలువగా పొట్లపల్లి సాగర్ గ్రామం అచ్చులాపూర్ మొదటి స్థానంలో గెలుపొందగా మొదటి బహుమతి దాత సింహాచలం జగన్- పల్లవి పావుతులం బంగారం బహుమతి అందజేశారు రెండవ స్థానములో పెంచాలా లక్ష్మణ్ గ్రామం పొన్నారం రెండవ స్థానంలో గెలుపొందగా రెండవ బహుమతి దాతలు భూసారపు రమేష్ గొల్లపల్లి శంకర్ 20 తులాల వెండిని బహుమతి అందజేశారు మూడవ స్థానం లో పొన్నం రిత్విక్ గ్రామం గుల్లకోట మూడవ స్థానంలో గెలుపొందగా మూడవ బహుమతి స్వర్గీయ దావుల లింగయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శోభన ఐదు తులాల వెండిని మూడవ బహుమతి అందజేశారు సాయంత్రం ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రథోత్సవం సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటిపర్తి సైలేందర్ రెడ్డి ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీజ-మల్లేశం సత్యం శంకర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు రాత్రి పది గంటలకు శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా రతమును భక్తులు గుడి చుట్టు తింపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సాన మారుతి ఉపాధ్యక్షులు గుండ గంగయ్య కోశాధికారి రేణిగుంట శ్రీనివాస్ ప్రచార కార్యదర్శి బుర్ర సాయి కుమార్ ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీజ-మల్లేశం మాజీ సర్పంచులు పొన్నం స్వరూప -తిరుపతి సింహాచలం జగన్ బిసవోని శ్రీనివాస్ గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి సత్యం రమేష్ సత్యం శంకర్ జల్లెల్ల కనకయ్య పొన్నం నరేష్ దాసరి భీమయ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు









# నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరగాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - ఇసుక రవాణా వాహనాల తనిఖీ విస్తృతం చేయాలి

## ఇసుక రవాణాపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి,మార్చి26:(ప్రజా కలం ప్రతినిధి) జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే ఇసుక రవాణా జరిగే విధంగా అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ ఉంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇసుక రవాణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో మొత్తం 26 సాండ్ రీచ్ లు ఉన్నాయని,వాటిలో ప్రస్తుతం 18 రీచ్ లు ఆక్టివ్ గా ఉన్నాయని,స్థానిక అవసరాలకు,ప్రభుత్వ పనులకు ఇసుక కేటాయింపు చేసిన తర్వాత మిగిలిన ఇసుక రీచ్ లను టిఎస్ఎండిసి కేటాయించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణ నియంత్రణ కోసం త్వరలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని,అక్రమ ఇసుక రవాణాపై ఎవరు ఫిర్యాదు అందించిన వెంటనే క్షేత్రస్థాయిలో సదరు సమస్య పరిష్కరించే విధంగా వ్యవస్థ రూపొందిస్తామని,దీనికి అన్ని శాఖల అధికారులు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో సాయంత్రం 6 గంటలు దాటిన తర్వాత ఎటువంటి ఇసుక రవాణాకు అనుమతి లేదని,6 గంటల తరువాత అక్రమ ఇసుక రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.స్థానిక అవసరాలకు అవసరమైన మేర ఇసుకను గ్రామస్తులు తీసుకొనేందుకు పంచాయతీ కార్యదర్శి అనుమతి స్తారని,3 క్యూబిక్ మీటర్ల మేర ఇసుక పట్టే వాహనంలో మాత్రమే స్థానిక అవసరాలకు ఇసుక తరలింపు వినియోగించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో జరిగే ప్రభుత్వ నిర్మాణాలకు అవసరమైన ఇసుకను రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దారులు పర్యవేక్షణలో తరలించాలని అన్నారు.టీఎస్ ఎండిసి కేటాయించిన ఇసుక రీచ్ ల నుంచి నిబంధనల ప్రకారం మాత్రమే ఇసుక తరలింపు జరిగే విధంగా పక్కా పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ అన్నారు.ఇసుక రీచ్ ల వద్ద ఎన్ని మీటర్ల మీద ఇసుక తవ్వుతున్నారు పరిశీలించాలని,అనుమతించిన దానికంటే అధికంగా తవ్వడం వల్ల బోరు బావులు ఎండిపోయే ప్రమాదం ఉందని,చెక్ డ్యామ్ లకు 500 మీటర్ల సమీపంలో ఇసుక తరలింపు లేకుండా చూడాలని అన్నారు. ఇసుక వాహనాలు నిబంధన మేరకు మాత్రమే లోడ్ తరలించాలని,నిబంధనలు పాటించని వాహనాలను వెంటనే సీజ్ చేసి,సంబంధిత డ్రైవర్ లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి జిల్లాలో ఇసుక వాహనాలు రవాణా జరిగే ఐదు,ఆరు ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి అక్కడ పకడ్బందీగా మరింత ఎక్కువగా పర్యవేక్షణ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని,ప్రతిరోజు వివిధ సమయాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు పాటించని వాహనాలు,బ్లాక్ లిస్ట్ చేసిన వాహనాలలో ఇసుక తరలింపు వంటి వాటిని పరిశీలించి కట్టడి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ బి.గంగయ్య,డిపిఓ.ఆశాలత,మైనింగ్ కార్యాలయ సిబ్బంది,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# టెట్ ఫీజును ప్రభుత్వం వెంటనే తగ్గించాలి

## రూ.వెయ్యికి పెంచడం అన్యాయం - ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజశేఖర్

పెద్దపల్లి,మార్చి26(ప్రజాకలం జిల్లాప్రతినిధి) టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్-టెట్ ఫీజును రూ.2వందల నుండి రూ.వెయ్యికి పెంచడం పట్ల ఏబీవీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఉద్యమానికి పిలుపునిస్తున్నట్టు ఏబీవీపీ జిల్లా కన్వీనరు బండి రాజశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మంగళవారం మాట్లాడుతూ టెట్ ఫీజును భారీగా పెంచడం కాంగ్రెస్ ప్రభుత్వ కుటిల నీతికి నిదర్శనమని,పేద నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం చేయడమేనని అన్నారు.ఈనెల 27 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుందని,అయితే ఈసారి అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడంతో నిరుద్యోగుల పైన ఫీజుభారం మోపారని ఆవేదన వ్యక్తం చేశారు.టెట్ పరీక్ష ఫీజు 2021లో రూ.200,2022లో రు.300,గతేడాది 2 పేపర్లకు కలిపి రూ.400 ఫీజు ఉండేదని,ఈ నోటిఫికేషన్ లో ఒక పేపరకు దరఖాస్తు చేసుకంటే రూ.వెయ్యి,రెండు పేపర్లకు రూ.2వేలు చెల్లించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు.ఒకేసారి ఫీజు పెంచడం కారణంగా అభ్యర్థులు అనేక రకాలుగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందికి గురవుతారని,ప్రభుత్వం నిరుద్యోగుల పైన అప్లికేషన్ల పేరుతో వసూలు చేసేటటువంటి వైఖరి సరికాదని తప్పుబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు అమలుకు నోచుకోవనడానికి ఫీజు పెంపు నిర్ణయమే నిదర్శనమని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పోటీ పరీక్షలకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులు వసూలు చేయమని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ నేడు అప్లికేషన్ల ఫీజు పేరుతో భారీగా వసూలు చేయడం నిరుద్యోగ యువతకు అన్యాయం చేయడమే అని అన్నారు.

**ప్రజా ప్రభుత్వమంటే ఇదేనా**

ప్రజా ప్రభుత్వమంటే ఫీజుల పెంచడం, నిరుద్యోగులపై భారం మోపడమేనా అని రాజశేఖర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫీజులను 150నుండి 300శాతం పెంచడమేనా అంటూ ఆక్రోశాన్ని వెల్లగక్కారు. టెట్ ఫీజుల పెంపుపై ప్రభుత్వం పునరాలోచించాలని,లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.




Estd. 1959
ST. PIUS X HIGH SCHOOL
Ramnagar, Hyderabad – 500 020.
(A unit of the Society of Catechist Sisters of St.Ann)
ADMISSIONS
are now open for
Registrations!
Educational Journey of Excellence
65 years of Academic Excellence
ST. PIUS X HIGH SCHOOL
SALIENT FEATURES
Well-furnished Class Rooms
Spacious Playground
Digital Classes
E-Library
Computer Labs
Science Labs
Arts & Crafts
Sports & Games
Dance & Music
040-27615646
stpiusxh.school@yahoo.com | stpiusxhschoolramnagar.org

# హైదరాబాద్ కు పొంచి ఉన్న నీటి కష్టాలు



హైదరాబాద్ : ఎండలు దంచి కొడుతున్నాయి. వర్షాలకు కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పినప్పటికీ.. అవి ఏదో ఒకచోటకు మాత్రమే పరిమితమవుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో నీటి అవసరాలు తారాస్థాయికి చేరుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాదు లాంటి నగరంలో తాగునీటికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. జంట జలాశయాలు ఉన్నప్పటికీ.. అందులో సరిపడా నీరు లేదు. నాగార్జునసాగర్ ఇప్పటికే డెడ్ స్టోరేజ్ కి చేరుకుంది. గోదావరి లోనూ నీరు అంతంతమాత్రంగానే ఉండడంతో అవి భవిష్యత్తు అవసరాలకు సరిపోని పరిస్థితి. వర్షాలు కురిసే వరకు ఈ తాగునీటికి ఇబ్బంది తప్పదు. దీంతో హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. వేసవికాలం ముందు ఉన్నందున హైదరాబాద్ నగర ప్రజలు తాగునీటిని ఇతర అవసరాల కోసం వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై బోర్డు ప్రకటించింది. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో తాగునీటికి డిమాండ్ ఏర్పడుతున్నదని, మార్చి లోనే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలలో వాటర్ డిమాండ్ పీక్ స్టేజ్ కి వెళ్తుందని హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ వాటర్ సప్లై బోర్డు అధికారులు చెబుతున్నారు. అలాంటప్పుడు అందరికీ తాగునీరు సరఫరా చేయాలంటే వృధాను అరికట్టాలని, ఇతర వాణిజ్య అవసరాలకు తాగునీటిని వినియోగించడం నిలుపుదల చేయాలని నిర్ణయించామని వారి పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలను గండిపేట, ఉస్మాన్ సాగర్, నాగార్జునసాగర్, గోదావరి జిల్లాలో తీరుస్తున్నాయి. గత ఏడాది ఆశించినత స్థాయిలో వర్షాలు కురువకపోవడంతో జలాశయాలలో అంతర్ధమాత్రంగానే నీరు నిల్వ ఉంది. ఈ నీటిని పొదుపుగా వాడేలా ప్రజలకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఇక ప్రస్తుతం మన పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తీవ్ర రూపు దాల్చింది. బెంగళూరు నగరంలో క్యాన్ నీటి కోసం ప్రజలు గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. ఒకానొక దశలో బెంగళూరులో నెలకొన్న తాగునీటి ఎద్దడి వల్ల ఐపీఎల్ మ్యాచ్లు నిర్వహించాలా? వద్దా? అనే సందిగ్ధం ఏర్పడింది. చివరికి బెంగళూరు వాటర్ సప్లై బోర్డు మురుగు నీటి నుంచి శుద్ధి చేసిన జలాన్ని సప్లై చేస్తామని చెప్పడంతో బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్ల నిర్వహణకు మార్గం సుగమమయింది. కాకపోతే బెంగళూరులో నెలకొన్న తాగునీటి ఎద్దడి నేపథ్యంలో అక్కడి పురపాలక అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. తాగునీటిని కమర్షియల్ అవసరాలకు వాడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చివరికి వాహనాల వాషింగ్ సెంటర్లపై కూడా నిఘా పెట్టారు. ఎట్టి పరిస్థితుల్లో తాగునీటితో వాహనాలను కడగొద్దని, అలా చేస్తే భారీగా అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. బెంగళూరు లాగానే హైదరాబాద్ కూడా కాస్మో పాలిటన్ సిటీ కావడంతో ముందస్తు జాగ్రత్త చర్యగా హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై బోర్డు అధికారులు పలు నిర్ణయాలను తీసుకున్నారు. ఇందులో భాగం గానే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలకు ఉపక్రమిస్తామని హెచ్చరించారు.

# రైతు బంధులో మార్పులు..

## - సీలింగ్ విధింపు దిశగా అడుగులు

నిజామాబాద్ : రైతుబంధు స్కీమ్ ను రైతు భరోసాగామార్చేందుకు ఇప్పటికే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. త్వరలోనే దీనిపై అధికారికంగా ఉత్తర్వులు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లోకి ఉన్న నేపథ్యంలో?. ఎన్నికల పూర్తి అయిన తర్వాత ఈ స్కీమ్ కు సంబంధించి కీలకమైన మార్గదర్శకాలను విడుదల కానున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో?. గతంలో ఉన్న రైతుబంధు స్కీమ్ మార్గదర్శకాలను మార్చేందుకు కూడా సర్కార్ కసరత్తు చేస్తోంది. నిజానికి ఈ యాసంగి సీజన్ లోనే మార్గదర్శకాలు మారుతాయని అంతా భావించినప్పటికీ? సర్కార్ మాత్రం గతంలోనే ఉన్న మార్గదర్శకాలతోనే నిధులను జమ చేస్తామని ప్రకటించింది. అందుకే తగ్గట్టుగానే నిధుల జమ ప్రక్రియను ప్రారంభించింది. ఇక ఈసారి పంట పెట్టుబడి సాయం నత్తనడకన సాగుతూ వచ్చింది. మొదట గుంటలవారీగా జమ చేస్తూ వచ్చింది ప్రభుత్వం. సంక్రాంతి ముందు వరకు కూడా నిధులు జమ స్పీడ్ గా జరగలేదు. పండగ తర్వాత. జమ ప్రక్రియను వేగవంతం చేసింది సర్కార్. ప్రస్తుతం 4 నుంచి ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో నిధులు జమ అయినట్లు తెలుస్తోంది. అయితే ఐదు ఎకరాల కంటే భూమి ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయా..? లేదా?? అన్న విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది. ఇక నిధుల జమ ప్రక్రియపై కూడా ప్రభుత్వంలోని మంత్రులు కూడా భిన్నమైన ప్రకటనలు చేస్తుండటంతో? ఎంత విస్తీరణంలోపు ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బుల జమ అవుతాయనేది తేలాల్సి ఉంది. గత ప్రభుత్వ హయాంలో రైతులకు పంట పెట్టుబడి సాయం అందించేందుకు రైతు బంధు పథకాన్ని తీసుకువచ్చింది. ఎకరానికి రూ. 5 వేలను జమ చేస్తూ వచ్చింది. అయితే మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా... కాంగ్రెస్ పార్టీ ఈ స్కీమ్ పై ప్రకటన చేసింది. రైతు భరోసా స్కీమ్ కింద కు పంట పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పింది. ఏటా రైతులు, కౌలు రైతులకు ఎకరానికి రూ. 15,000 పెట్టుబడి సాయం అందజేస్తామని హామీనిచ్చింది. వ్యవసాయ కూలీలను కూడా గుర్తించి? ఆర్థిక సాయం ఇస్తామని పేర్కొంది. దీంతో త్వరలోనే రైతుబంధు స్కీమ్ ను రైతుభరోసాగా మార్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది ప్రభుత్వం. ఇప్పటికే వ్యవసాయ ఆ శాఖ పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇకపై పంట పెట్టుబడి సాయం ఐదు ఎకరాలకే పరిమితం కానుంది. ఈ మేరకు సర్కార్ కూడా ప్రాథమిక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సీలింగ్ అంశంపై ప్రభుత్వ పెద్దలు కూడా చాలా సార్లుప్రకటనలు చేశారు. ఇదిలా ఉంటే పంట పెట్టుబడి సాయం ఎవరికి ఇవ్వాలి?? అసలైన అర్హుల గుర్తింపు ఎలా వంటి అంశాలపై కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. సాగు చేసే భూములకు మాత్రమే పంట పెట్టుబడి సాయం అందాలన్న లక్ష్యంతో సర్కార్ ఉంది. ఈ నేపథ్యంలో... సాగు చేయకుండా ఉండే వాటికి సాయం కట్ కానుంది. అయితే పంట పెట్టుబడి సాయాన్ని గతంలో సాగుకు ముందుగా ఇచ్చేవారు. అయితే ఈసారి సాగు చేసిన తర్వాత మధ్యలో కానీ.. చివర్లో కానీ ఇచ్చే అంశంపై కూడా సర్కార్ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఇందుక కారణాలు లేకపోలేదు. సాగుకు ముందే డబ్బులు జమ చేస్తే పంట వేసే విషయంలో ప్రభుత్వానికి పక్కా సమాచారం ఉండటం లేదు. కానీ పంట వేసిన తర్వాత.. శాటిలైట్ సేవల ద్వారా సాగు చేశారా లేదా అనేది మాత్రం గుర్తించే వీలు ఉంటుంది. ఫలితంగా సదరు రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేసే ఛాన్స్ ఉంటుందనే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కానీ రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యే అవకాశం కూడా ఉందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సాగుకు ముందే డబ్బులు అందింతే.. పెట్టుబడికి ఉపయోగపడుతుందన్న వాదన బలంగా తెరపైకి వచ్చే అవకాశం లేకపోలేదు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో.. వ్యవసాయశాఖ మార్గదర్శకాల విషయంలో ఓ క్లారిటీకి రాలేకపోతుందన్న సమాచారం అందుతోంది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో.. కొత్తగా నిర్ణయాలు తీసుకునే అవకాశం లేదు. ఎన్నికలు ముగియగానే?. రైతుభరోసా స్కీమ్ తో పాటు మార్గదర్శకాలపై ప్రభుత్వం ప్రకటన చేసే అవకాశం ఉంది. తుది ఉత్తర్వులకు అనుగుణంగా పంట పెట్టుబడి సాయం అందించనుంది.

# మళ్లీ తెరపైకి పాలకుర్తి...

వరంగల్ : అసెంబ్లీ ఎన్నికల సమయంలో హాట్ టాపిక్ గా నిలిచిన పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు మరోసారి చర్చనీయాంశమవుతున్నాయి. ఇక్కడ మొన్నటి అసెంబ్లీ ఎన్నికలు హిస్టరీ క్రియేట్చేయగా.. అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీలో ఎంపీ ఎలక్షన్స్ సమీపిస్తున్న వేళ అంతర్గత పోరు నడుస్తోంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల అధ్యక్షుడిని తొలగించి, ఆ పదవిని ఇంకో వ్యక్తికి అప్పగించడంతో హస్తం పార్టీలో రచ్చ మొదలైంది. ఎమ్మెల్యే అత్త గారైనా ఝాన్సీరెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని రెండుగా చీల్చుతున్నారంటూ కొందరు నేతలు నాలుగు రోజులుగా నిరసనలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనకారులు శనివారం హైదరాబాద్ కు కూడా తరలివెళ్లారు. దీంతో పాలకుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో అంతర్యుద్ధం నడుస్తుండగా.. నిరసనలు కారణం అధ్యక్ష పదవి మార్పా.. లేక ఎవరిదైనా ప్రమేయం ఉందా అనే చర్చ నడుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గం మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో హాట్ సెగ్మెంట్ గా నిలిచింది. ఇక్కడ ఓటమి ఎరుగని నేత, వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఓసారి ఎంపీగా నెగ్గిన ఎర్రబెల్లి దయాకర్రావు బీఆర్ఎస్ నుంచి పోటీ చేయగా.. ఆయనపై కాంగ్రెస్ నేత ఝాన్సీరెడ్డి కోడలు యశస్వినీరెడ్డి పోటీ చేసి ఆయనను చిత్తుగా ఓడించారు. కాగా ఎన్నికలకు ముందు ఎర్రబెల్లి దయాకర్ రావు కోవర్టు రాజకీయాలతో ఝాన్సీ రెడ్డిని అడ్డుకునేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేశారు. కాంగ్రెస్ లో ఉన్న కొంతమంది నేతలను సైతం ఎర్రబెల్లి తన వైపు తిప్పుకుని కోవర్టులుగా వినియోగించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కాగా కోవర్ట్ రాజకీయాలకు పాలకుర్తి ప్రజలు బై బై చెప్పడంతో పాలకుర్తి గడ్డపై మొదటిసారి కాంగ్రెస్ జెండా ఎగరగా.. ఓటమి ఎరుగని నేతగా పేరున్న ఎర్రబెల్లిని ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినీరెడ్డి హిస్టరీ క్రియేట్ చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ దేవరుప్పుల మండల అధ్యక్షుడి మార్పుతో కాంగ్రెస్ పార్టీలో చిచ్చు మొదలైంది. కాంగ్రెస్ దేవరుప్పుల మండల అధ్యక్షుడిగా ఉన్న కృష్ణమూర్తి గౌడ్ ను ఇటీవల ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి తొలగించి ఆ బాధ్యతలు నల్ల శ్రీరాంకు అప్పగించారు. దీంతో కృష్ణమూర్తి అధ్యక్ష పదవి తొలగింపును నిరసిస్తూ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కొందరు నాలుగు రోజులుగా నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే నూతన మండల అధ్యక్షుడిగా ఎంపికైన నల్ల శ్రీరామ్ రెంద్రోజుల కిందట మండల పార్టీ కార్యాలయంలోకి రావడంతో కృష్ణమూర్తి వర్గీయులు అడ్డుకొని గొడవకు దిగారు. సూర్యాపేట రహదారిపై బైఠాయించి ధర్నా కూడా నిర్వహించారు. మరుసటి రోజు కృష్ణమూర్తి అనుచరుడు సెల్ టవర్ ఎక్కి ఝాన్సీరెడ్డికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. కృష్ణమూర్తి తొలగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, కాంగ్రెస్ పార్టీని చీల్చే కుట్ర ఝాన్సీ రెడ్డి చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ క్రమంలోనే శనివారం దేవరుప్పుల మండలం నుంచి దాదాపు 50 వాహనాల్లో కాంగ్రెస్ శ్రేణులు గాంధీ



భవన్ కు తరలివెళ్లారు. ఎర్రబెల్లి ఓటమి తరువాత పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీకి ఎదురే లేకుండా పోయింది. ఈ క్రమంలోనే ఒక్క మండల అధ్యక్షుడి మార్పుతో గందరగోళం ఏర్పడగా.. కాంగ్రెస్ పార్టీలో చిచ్చు పెట్టేందుకు కొంతమంది నాయకులు ప్రయత్నిస్తున్నారని చర్చ జరుగుతోంది. ఎన్నికలకు ముందు పాలకుర్తిలో ఎర్రబెల్లిపై పోటీ చేసేందుకు విముఖత చూపిన ఓ కాంగ్రెస్ నేత తిరిగి పాలకుర్తిలో అడుగుపెట్టేందుకు చూస్తున్నారని, ఆ ప్రయత్నాల్లో భాగంగానే ఝాన్సీరెడ్డికి వ్యతిరేకంగా ఆందోళనలు చేయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం మండల అధ్యక్ష పదవిని తొలగిస్తేనే ఈ స్థాయిలో నిరసనలు, ధర్నాలు జరగడం పట్ల కూడా కొందరు పార్టీ నాయకులు ఇదే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పాలకుర్తిలో ఝాన్సీ రెడ్డి ప్రాబల్యాన్ని తగ్గిస్తే నియోజకవర్గంపై తాను పట్టు నిలుపుకోవచ్చన్న ఎజెండాతోనే కృష్ణమూర్తి గౌడ్ అంశాన్ని అదునుగా చేసుకొని ఆ నేత పావులు కదుపుతున్నాడనే ప్రచారం జరుగుతోంది. నియోజకవర్గంలో తేల్చుకోవాల్సిన అంశం ఏకంగా గాంధీభవన్ వద్ద నిరసనకు దారి తీయడం.. ఝాన్సీ రెడ్డిని బద్నాం చేసే కుట్రలో భాగమేననే టాక్ వినిపిస్తోంది. నియోజకవర్గంలోని ఓ మాజీ మంత్రితో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన నేత ఒకరు కలిసే కార్యకర్తలను హైదరాబాద్ కు పంపించారనే ప్రచారం జరుగుతోంది. ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇలాంటి పరిణామాలు జరగడంతో పార్టీ బలహీనపడే అవకాశాలు ఉండగా.. అధిష్టానం ఇక్కడి పరిస్థితి ఏ విధంగా చక్కదిద్దుతుందో చూడాలి. పాలకుర్తి( నియోజక వర్గ కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం గాంధీ భవన్ఎదుట ఆందోళన చేపట్టడంతో పార్టీ వర్కింగ్ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్కుమార్ గౌడ్ స్పందించారు. ఈ మేరకు పార్టీ కార్యకర్తలకు, పాలకుర్తి ఎమ్మెల్యేకు మధ్య సఖ్యత లేదన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. మండల అధ్యక్షులను తొలగించే బాధ్యత జిల్లా అధ్యక్షులకు మాత్రమే ఉంటుందని చెప్పారు. ఝాన్సీరెడ్డి పెత్తనం చెలాయిస్తున్నట్టుగా తమ దృష్టికి రాలేదన్నారు. ఎమ్మెల్యే, కార్యకర్తల మధ్య సఖ్యత ఉన్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని, పాలకుర్తి విషయంలో అన్ని వివరాలు పరిశీలించి, తగిన నిర్ణయం తీసుకుంటామని మహేశ్ కుమార్గౌడ్ స్పష్టం చేశారు. దీంతో ఆందోళన చేపట్టిన కార్యకర్తలు శాంతించి, అక్కడి నుంచి తిరుగు ప్రయాణమయ్యారు.


# జగనన్న వైపు యువత అడుగులు...

నంద్యాల : రీల్ లైఫ్ లో ఎంతోమంది హీరోలను చూశాము, అయితే రియల్ లైఫ్ హీరో జగనన్నను, ధైర్యాన్ని, సమయస్ఫూర్తిని నాయకత్వాన్ని చూసిన యువత ఆకర్షింపబడి వైఎస్ఆర్సిపి పార్టీలోకి రావడం, రియల్ లైఫ్ హీరో జగనన్నతోనే మేమంతా అంటూ కదలి రావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వీసీ కాలనీ 34వార్డు నుండి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ..రియల్ లైఫ్ హీరోగా జగనన్న నిరూపించుకున్నారని, ఆయనలో ఉన్న ధైర్యాన్ని చూసిన యువత ఆకర్షింపబడి వైఎస్ఆర్సిపి పార్టీలోకి రావడం అభినందనీయం అన్నారు. సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ, చంద్రబాబు నాయుడు లాంటి సీనియర్ నాయకులను సైతం ఒక్కడే ధైర్యంగా ఎదుర్కొని రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకువచ్చిన రియల్ హీరో జగనన్న అన్నారు. జగనన్నను ఢీ కొట్టడానికి సినీ హీరోలు, వివిధ పార్టీలు పొత్తులతో కలిసికట్టుగా వస్తున్న సింగల్ గా దమ్మున్న నాయకుడిగా ధైర్యంగా ఒక్కడే అందరినీ ఢీకొట్టేందుకు సిద్ధంగా ఉన్నాడన్నారు. జగనన్న ప్రజలను, దేవున్ని నమ్ముకున్నాడని, మంచి చేసిన నాయకుడిగా నేడు మీ ముందుకు వస్తున్నాడని ఓట్లు వేసి మరోసారి అవకాశం కల్పించాలని కోరుతున్నామన్నారు. నంద్యాలలో కరోనా కాలంలో యువత ఇబ్బందులలో ఉన్న వారిని ఆదుకొని సహాయ సహకారాలు అందించారని, అయితే టిడిపి వారు ఎవరైనా నాడు బయటికి వచ్చి సహాయాన్ని అందించారా అని సూటిగా ప్రశ్నించారు. ప్రతిపక్ష టీడీపి వారికి కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలు కనపడరని, కేవలం ఎన్నికల సందర్భంలో ఓట్లు అడగడానికి వస్తూ ఒక అవకాశం ఇవ్వాలని కోరడం ఎంతవరకు సమంజసమన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన 5 సంవత్సరాలలో 2 సంవత్సరాలు కరోనా కష్టాలతో కాలంలో వృధా అయిందని, కాగా కేవలం 3 సంవత్సరాలలో రాష్ట్రంలో అలాగే నంద్యాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. నంద్యాలలో ప్రతిపక్ష అభ్యర్థి 15 సంవత్సరాలు అనేక పదవులను, మంత్రి పదవులను నిర్వహించారని, అయితే వారి కాలంలో నంద్యాలలో గుర్తుండిపోయే అభివృద్ధి కార్యక్రమాలు ఏమి చేశారో చెప్పాలన్నారు. శిల్ప కుటుంబం శిల్ప మోహన్ రెడ్డి తాను అధికారంలో ఉన్న కాలంలో నంద్యాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మెడికల్ కళాశాల ఐటిఐ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల, మున్సిపల్ టౌన్ హాల్, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేసి నంద్యాల ప్రజల గుండెల్లో గుర్తుండిపోయేలా చేపట్టామన్నారు. అలాగే నేడు వీసీ కాలనీ నుండి వచ్చిన యువతకు ఆ ప్రాంతం గతంలో పరిస్థితి ఎలా ఉండేదో... నేడు ఎలా అభివృద్ధి జరిగిందో ఎవరి హయాంలో చేశారో గుర్తు చేశారు. 73 సంవత్సరాల చంద్రబాబు నాయుడు కావాలో యువకుడైన ధైర్యశాలి జగనన్న కావాలో యువత ఆలోచించుకోవాలని కోరారు. నేటి నుండి వైఎస్ఆర్సిపి పార్టీలో చేరిన యువత శిల్పా కుటుంబం సభ్యులని, తన మీ ఇల్లుగా ఎల్లప్పుడూ అందరికీ స్వాగతం పలుకుతుండదని, మీ సమస్యలను కష్టాలను పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నన్నారు. కేవలం 50 రోజుల కొద్ది కాలంలో యువత పార్టీ విజయానికి కృషి చేయాలని, రానున్న 5సంవత్సరాలు మీ అందరికి సేవ చేసేందుకు సిద్ధంగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ చేరిన వారిలో అల్లా బకాష్, ఫయాజ్, ఇమ్రాన్, షేక్షా, టోని, సుభాన్, రఫీ, బాష, మాబాబువలి, సూరి, మన్సూర్, హుస్సేన్, రఫీ, అక్బర్, తేజ, అబ్దుల్, మున్నా, బంటి,సమీర్, షేక్షా, చిన్న, దాదా, ఇర్ఫాన్, బుజ్జి, హుస్సేన్ బాష, ఖాజా, అబ్దుల్ తదితర యువకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య విషయంలో,మెడిసిన్స్ విషయంలో

# తెలుసుకోవలసిన నిజాలు

- జనరిక్ మందుల గురించి అందరూ తెలుసుకోవలసిన గొప్ప నిజాలు
- అందరికీ జనరిక్ మందుల పట్ల అవగాహన పెంచాలి
- జనరిక్ మందులు వాడి డ్రగ్ మరియు ఫార్మా మాఫియా దోపిడీ ని అరికట్టాలి



హైదరాబాద్ : ఆరోగ్య విషయంలో,మెడిసిన్స్ విషయంలో తెలుసుకోవలసిన నిజాలు అనేకం ఉన్నాయి. అందులో జనరిక్ మందుల గురించి అందరూ తెలుసుకోవలసిన గొప్ప నిజాలు అనేకం. జనరిక్ మందులకు కంపెనీ మందులకు తేడా ఏముంటుంది.. జనరిక్ మందులకు ధర తక్కువగా ఉంటుంది అలా అని మందులలో ఏమైనా నాణ్యత తక్కువగా వుంటుందా? ఒక కొత్త మందును కనుగొనడానికి ఫార్మా కంపెనీలు అనేక పరిశోధనలు, పరీక్షలు చేసి మందును మార్కెట్ లోకి తీసుకొస్తాయి. అందుకు ప్రతిఫలంగా ఆ మందు తయారీ పై ఆ కంపెనీకి కొంత కాలం పాటు (20 సం.లు) పేటెంట్ హక్కులు ఉంటాయి..అలా తయారు చేసిన మందులను బ్రాండెడ్ డ్రగ్స్ లేదా స్టాండర్డ్ డ్రగ్స్ అంటారు. ఆ మందు యొక్క ఫార్ములా తెలిసినా ఏ ఫార్మా కంపెనీ అయినా సరే, దానిని పేటెంట్ ఉన్న కాలంలో పేటెంట్ పొందిన కంపెనీ అనుమతి లేకుండా ఆ మందు తయారు చేయకూడదు. అలా పేటెంట్ లో ఉన్న మందులను ఇతరులు ఎవరైనా తయారు చేసి అమ్మితే వారు శిక్షార్హులౌతారు. అంటే ఆ మందుపై, మొట్ట మొదట తయారు చేసిన కంపెనీకే 20 సంవత్సరాల పాటు గుత్తాది పత్యం ఉంటుంది. నిజానికి ఆ మందును తయారు చేయడానికి అయ్యే ఖర్చుకూ, ఆ మందుపై కంపెనీ వసూలు చేసే అమ్మకపు ధరకు ఏ మాత్రం పొంతన ఉండదు. తయారీ ఖర్చు కంటే మందు యొక్క అమ్మకపు ధర అనేక రెట్లు అధికంగా ఉంటుంది. తయారీ కోసం "పరిశోధనలు మరియూ క్షేత్ర స్థాయి పరీక్షల" నిమిత్తం మాకు చాలా డబ్బు ఖర్చైందని సదరు కంపెనీ వాదిస్తుంది.. కాబట్టి ఓ 20 సంవత్సరాల పాటు ఆ మందుపై దానిని తయారు చేసిన కంపెనీకి పేటెంట్ హక్కులు కల్పించి, పెట్టుబడి సొమ్మును రాబట్టుకోడానికి, ఆ మందును మొట్టమొదట తయారు చేసిన కంపెనీకి అవకాశం ప్రభుత్వం కల్పిస్తుంది. మందు పై చమొట్టమొదటి తయారు చేసిన కంపెనీ యొక్క పేటెంట్ కాలం ముగిసిన తర్వాత, అవే కెమికల్స్ ను ఉపయోగించి, అదే ఫార్ములాతో, అదే మందును ఏ కంపనీ అయినా తయారు చేసి, మార్కెట్ లోకి విడుదల చేయొచ్చు.. అలా తయారు చేసిన మందులను " జనరిక్బిడ్రగ్స్" అంటారు. జనరిక్ డ్రగ్స్ తయారు చేయటానికి ఫార్మా కంపెనీలు ఎటువంటి పరిశోధనలు కాని క్లినికల్ ట్రయల్స్ గాని జరపవలసిన అవసరం లేదు. అందువలన జనరిక్ డ్రగ్స్ ధరలు, బ్రాండెడ్ డ్రగ్స్ ధరలతో పోలిస్తే 30 నుండి 80 శాతం తక్కువ ధరలలో లభిస్తాయి. వీటిపై ముద్రించబడే యం.ఆర్.పీ కంటే చాలా తక్కువ రేటుకే వాటిని మనకు అమ్ముతారు. తక్కువ ధరకు లభిస్తున్నాయి కాబట్టి నకిలీ మందులు అని, సరిగా పని చేస్తాయో చేయవో అని భయపడవలసిన అవసరం లేదు. బ్రాండెడ్ మందుల తయారీలో పాటించాల్సిన ప్రమాణాలన్నీ జనరిక్ మందుల తయారీలోను పాటిస్తారు. బ్రాండెడ్ మందులెలా పనిచేస్తాయో, జనరిక్ మందులు కూడా ఖచ్చితంగా అలానే పనిచేస్తాయి.?? కాని ప్రజలు జనరిక్ మందులకు అలవాటు పడితే ఫార్మాస్యూటికల్స్ కంపెనీలకూ, ఫార్మా ఏజెన్సీలకూ, మందుల షాపులకూ, అందరికీ నష్టమే కదా. అందుకనే జనరిక్ మందులపై, అవి బ్రాండెడ్ మందుల్లా పనిచేయవన్న పుకార్లు లేవదీస్తున్నారు.. అది నిజం కాదు జనరిక్ మందులు బ్రాండెడ్ మందులతో సమానంగా పని చేస్తాయి. బ్రాండెడ్ మందులు తయారు చేసే ఫార్మా కంపెనీలు మెడికల్ రిప్రజెంటేటివ్స్ ద్వారా డాక్టర్లకు తమ బ్రాండెడ్ ఔషధాల గురించి ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వాటిని సూచించమని కోరుతుంటాయి. డాక్టర్ ఎంతమేర రాస్తే.. అంతమేర ప్రతిఫలాలను ముట్టజెబుతాయి. ఈ ఫలాలు ఉచిత విదేశీ పర్యటనలు, చెక్, బహుమతులు ఇలా పలు రూపాలుగా ఉంటాయి. అందుకే బ్రాండెడ్ ఔషధాలు చాలా ఖరీదుగా ఉంటాయి. కొంత మంది వైద్యులు జనరిక్ మందులను సూచిస్తుంటారు. అవి వారి ఆస్పత్రి ప్రాంగణంలోనే లభిస్తాయి. వాటి ధర వాస్తవానికి చాలా తక్కువగా ఉన్నప్పటికీ వాటి మీద మీద ముద్రించబడిన ధర చాలా ఎక్కువగా ఉంటుంది. కస్టమర్ అడిగితే ఒక 10 శాతం తగ్గిస్తారు. దాంతో కస్టమర్ సంతోషిస్తాడు. కాని ముద్రిత ధర కంటే 50 నుంచి 80 శాతం వరకు తక్కువ ధర ఉంటుంది. ఉదాహరణకు జ్వరానికి సాధారణంగా డాక్టర్ వద్దకు వెల్లకుండానే చాలా మంది వాడే మందు "డోలో 650" (పారసెటమాల్ 650 మి గ్రా.) దీని ధర 15 టాబ్లెట్లకు 29 /- రూపాయలు. ఇదే టాబ్లెట్ ను సిప్లా కంపని "పారాసిప్ 650" పేరుతో తయారు చేసి అమ్ముతుంది , దాని ధర 10 టాబ్లెట్ లకు 18/- రూపాయలు. నిజానికి జనరిక్ మెడికల్ షాపులలో పారసెటమాల్ 650 మి గ్రా.రూ. 4.50 /- లకు పది టాబ్లెట్ లభిస్తాయి. నొప్పి నివారణకు వాడే డైక్లో ఫెనాక్ సోడియం ఎస్ఆర్ బ్రాండెడ్ (వోవిరాన్)10 మందుల ధర 51.91. కానీ ఇదే ఔషధం 10 మందుల జనరిక్ ధర జనఔషధి స్టోర్ లో ఖీబ. 3.35 మాత్రమే. 100 ఎంఎల్ కాఫ్ సిరప్ బ్రాండెడ్ వి అయితే 33 రూపాయలు పైనే. జనరిక్ దగ్గు మందు జనఔషధి స్టోర్ లో 13 రూపాయలకే లభిస్తుంది. జ్వరం తగ్గడానికి వాడే ప్యారాసిటమాల్ 500 మి గ్రా. 10 మాత్రల ధర బ్రాండెడ్ అయితే 13 రూపాయలు. జనరిక్ అయితే 2.45రూపాయలే.. సూక్ష్మంగా చెప్పాలంటే బేసిక్ ఫార్ములా ప్రకారం తయారైన మందును జనరిక్ మందు అంటారు. ఇదే సూత్రంతో కార్పొరేట్ కంపెనీలు పేరు మార్చి మందులు ఉత్పత్తి చేస్తున్నాయి. ధరలో తేడా తప్పితే మందు పనిచేయడంలో ఎలాంటి వ్యత్యాసం ఉండదు. మందు పరిమాణం, రసాయనిక నామం, నాణ్యత ఒక్కటే గానీ.. లేబుల్, దానిపై బ్రాండ్ పేరు మారుతుంది. జనరిక్ మందుల పట్ల సామాన్య ప్రజలకు చాలా అపోహాలు అనుమానాలున్నాయి. వాటిని గూర్చి వివరించి ఉపయోగించేలా చేసే వ్యవస్థలు లేవు. ఇటీవల కాలంలో వీటిపట్ల ప్రజలకు కొంత అవగాహన పెరిగింది. ఔషధి పథకం ద్వారా దేశంలో కొత్తగా 5000 మెడికల్ షాపులను ఏర్పాటు చేసారు. ఇలా ఎంతో మందికి ఉపాధి లభించడమే కాకుండా పేదలకు మందుల ఖర్చు మిగులుతుంది. అందరికీ జనరిక్ మందుల పట్ల అవగాహన పెంచి మనం కూడా వీలైనంత ఆ మందులు వాడి డ్రగ్ మరియు ఫార్మా మాఫియా దోపిడీ ని అరికట్టాలి.

# లేదు.. తెలియదు.. చెప్పలేం..

## - ఇదీ ఇప్పుడు ఆర్‌టీఐ పరిస్థితి

గుంటూరు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖల్లో గత కొన్నేళ్లుగా సమాచార గోప్యతను పక్కాగా అమలు చేస్తున్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు సమాచారం ఇవ్వకూడదనే ముఖ్యమైన వ్యక్తుల ఆదేశాలతో అన్ని ప్రభుత్వ శాఖల్లో దాదాపు నాలుగేళ్లుగా ఆర్టీఐ దరఖాస్తులను పక్కన పడేస్తున్నారు. గడువు తీరిన దరఖాస్తులకు ఏదొక సాకును చూపి పక్కన పెడుతున్నట్లు చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. ఏపీలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టీఐ చట్టం 2005 ప్రకారం సమాచారాన్ని ఎలాంటి షరతులు లేకుండా అందించేవారు. కోవిడ్ ఆంక్షలతోపాటు ఆర్టీఐ దరఖాస్తుల్లో గోప్యత కూడా మొదలైంది. ప్రభుత్వ పథకాలు అమలు, ఆర్థిక అంశాలు, నిధుల కేటాయింపులు, రెవిన్యూ వసూళ్లు వంటి వివరాల కోసం ఆర్టీఐ దరఖాస్తులు అందుతుండటంతో అన్ని శాఖలకు సమాచారం ఇవ్వొద్దని మౌఖిక ఆదేశాలు అందాయి. 2021 నుంచి ప్రభుత్వ జీవోలను వెబ్‌సైట్‌లో పెట్టడం కూడా నిలిపేశారు. కొద్ది నెలల క్రితం హైకోర్టు ఆదేశాలతో తిరిగి కొన్ని ఊలను అప్డేట్ చేస్తున్నా ఇప్పటికీ పూర్తి స్థాయిలో అది అమలు కావడం లేదు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసిన అప్లికేషన్లను 30రోజుల్లోగా జవాబు ఇవ్వాల్సి ఉన్నా ప్రభుత్వ శాఖలు ఏ మాత్రం ఖాతరు చేయలేదు. అయా శాఖల బాధ్యులు ఆర్టీఐ దరఖాస్తుల విషయంలో స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో ఫైనాన్స్, పంచాయితీ, ఎక్సైజ్, ఐఅండ్ పిఆర్ వంటి శాఖలు ఏ సమాచారాన్ని అందించకుండా గోప్యత పాటించాయి. సర్వీస్ మేటర్లకు సంబంధించి ఉద్యోగులు చేసుకునే దరఖాస్తులకు మాత్రమే కొన్ని ప్రభుత్వ శాఖల నుంచి సమాధానాలు లభించాయి. ఆర్థిక సంబంధిత వ్యవహారాలు, బిల్లుల చెల్లింపులు, ప్రకటనలు, బడ్జెట్ కేటాయింపులు, పత్రికలు, టీవీలకు సంబంధించిన ప్రకటనల కేటాయింపు, పనుల కేటాయింపు, బడ్జెట్ విడుదల వంటి అంశాలకు సంబంధించి ఎలాంటి సమాచారాన్ని బయటకు రానివ్వకుండా జాగ్రత్త పడ్డారు. ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారం కోసం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో నోడల్ ఆఫీసర్, అప్పిలేట్ అథారిటీల ఫోన్ నంబర్లతో కూడిన బోర్డులు ఉన్నా అవి ఎందుకు పనికి రాకుండా పోయాయి. ఉన్నతాధికారుల ఆదేశాలను కాదని తాము ఏమి చేయలేమని నోడల్ అధికారులు చేతులు ఎత్తేశారు. ఆర్టీఐ దరఖాస్తులను క్లియర్ చేసే క్రమంలో ఆయా శాఖలకు ఫైల్ పంపినా, ఆర్థిక అంశాలకు సంబంధించి సమాచారాన్ని ఇవ్వొద్దని కార్యదర్శి స్థాయిలో ఉన్న అధికారులు స్వయంగా ఆదేశించిన ఉదంతాలు ఉన్నాయి. 2014-19 వరకు ఏపీలో ఆర్టీఐ దరఖాస్తులకు సమాధానాలు ఇచ్చే ప్రక్రియ సజావుగానే సాగింది. 2019 ఎన్నికల సమయంలో ఆర్టీఐ కమిషనర్ల నియామకం జరిగింది. ఎన్నికల సంఘం అమోదంతో కొందరు ఆ ఆర్టీఐ కమిషనర్లుగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు విడతల్లో కమిషనర్లను నియమించింది. ఆర్టీఐ కమిషన్‌ను పునరావాస కేంద్రంగా మార్చేయడంతో ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగానే కమిషన్ వ్యవహరించడం ప్రారంభించింది. రాజకీయ సిఫార్సులతో చేసిన నియామకాలు కావడంతో కమిషన్ స్వతంత్రంగా పనిచేసిన దాఖలాలు లేవు. ప్రభుత్వ శాఖల నుంచి దరఖాస్తుదారులకు కావాల్సిన సమాచారం అందించాల్సిన క్రమంలో, దరఖాస్తుల్లో లోపాలను వెదికి వాటిని తిరస్కరించడానికి ప్రాధాన్యమిచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. పెద్ద ఎత్తున ఆర్టీఐ దరఖాస్తులకు కొర్రీలు వేసి కావాల్సిన సమాచారం దరఖాస్తుదారులకు అందకుండా చేశారనే అపప్రద ఏపీ ఆర్టీఐ కమిషన్‌పై ఉంది. సంక్షేమ పథకాల అమలు, లబ్దిదారుల వివరాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వంటి వివరాల్లో పూర్తి గోప్యత పాటించారు. ఇందుకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టీఐ నోడల్ అధికారుల నుంచి కమిషన్ వరకు ఒక్కటై వ్యవహరించాయి. టౌన్ ప్లానింగ్, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్, ఐ అండ్ పిఆర్, ఫైనాన్స్ వంటి శాఖల్లో దరఖాస్తులను గత కొన్నేళ్లుగా పెండింగ్‌లోనే ఉంచేశారు. సమాచారాం కోసం తిరిగి తిరిగి అధికారుల ఉద్దేశం అర్థమై సమాధానాలు రావని వదిలేసుకున్న వారు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర విమర్శల పాలవుతున్న మద్యం ధరలు, టౌన్ ప్లానింగ్ ఛార్జీలు, ప్రభుత్వానికి వివిధ సందర్భాల్లో చెల్లించాల్సిన ఫీజుల వంటి విషయాల్లో ఎక్కడా ప్రజలకు అవసరమైన సమాచారం అందుబాటులో ఉండదు. పన్ను చెల్లింపును తగ్గించడం, పెంచడం వంటి విషయాల్లో కిటుకులు ఉద్యోగులకు మాత్రమే తెలియడంతో వారిని ప్రసన్నం చేసుకోవడం తప్ప మరో దారి లేకుండా పోతోంది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలు అవుతోంది. అన్ని ప్రభుత్వ శాఖలు ఎన్నికల కమిషన్ పరిధిలోనే పనిచేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇన్నాళ్లు రాజకీయ ప్రాపకం కోసం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ప్రభుత్వ శాఖలపై ఎన్నికల సంఘం వైఖరి ప్రశ్నార్థకంగా మారింది. ఆర్టీఐ దరఖాస్తులకు సహాయ నిరాకరణ చేస్తున్న ప్రభుత్వ శాఖలను ఎలక్షన్ కమిషన్ ఎలా దారికి తెస్తుందో చూడాలి.

# బలిపశువులుగా వాలంటీర్లు

ఒంగోలు : వాలంటీర్లు.. స్థానిక సంస్థల ప్రతినిధుల కంటే పవర్ ఫుల్. అంతలా వారికి హక్కులు, విధులు కల్పించారు. సూపర్ పవర్స్ ఇచ్చారు. అయితే అవి అంతవరకే పరిమితం. ఆ పవర్స్ ఏవీ వాలంటీర్ల భవిష్యత్తుకు అక్కరకు రాలేదు. ఎన్ని రకాల పవర్స్ ఇచ్చినా.. హక్కులు కల్పించినా వాలంటీర్లకు ఎటువంటి భరోసా లేకుండా పోయింది. ఎన్నికల్లో వారి సేవలను వినియోగించుకోవాలని అధికార పార్టీ భావిస్తుంది. అయితే వారి సేవలను తప్పుపడుతూ విపక్షాలు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున వాలంటీర్లు తొలగించబడుతున్నారు. వాలంటీర్లకు నెలకు సగటు జీతం ఐదు వేల రూపాయలు. గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకంటే, ప్రభుత్వం కంటే వారు వైసీపీకి ఎక్కువగా పని చేశారు. వైసీపీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పాటుపడ్డారు. వైసిపి భావజాలం ఉన్నవారు ఎక్కువగా వాలంటీర్లుగా ఉన్నారు. అందుకే అటువంటివారు అధికార పార్టీ నేతల అడుగులకు మడుగులొత్తారు. అయితే ఇప్పుడు ఎన్నికల్లో వారి అవసరం నేతలకు ఏర్పడింది. అందుకే మీరు రాజీనామా చేయండి. ఆ నెల జీతం మేము ఇస్తామంటూ వైసీపీ నేతలు ఆఫర్ ఇస్తున్నారు. వచ్చేది మన ప్రభుత్వమే కదా.. మళ్లీ వాలంటీర్లుగా మిమ్మల్ని కొనసాగిస్తామని భ్రమ కల్పిస్తున్నారు. దీంతో పెద్ద ఎత్తున వాలంటీర్లు రాజీనామా చేసి వైసిపి ప్రచారంలో పాల్గొంటున్నారు. అయితే వారి చేతిలో పవర్ ఉన్నంతవరకే ఎవరైనా వారి మాట వింటారు. కానీ వాలంటీర్ జాబ్ వదులుకొని ఆ 50 కుటుంబాల వద్దకు వెళితే.. ప్రజలు స్పందించే తీరు మారిపోతోంది. మరోవైపు విపక్షాలతోపాటు వైసీపీ వ్యతిరేక మీడియా డేగ కన్ను వేస్తోంది. ఎక్కడైనా వాలంటీర్లు ప్రచార సభల్లో కనిపిస్తే వారి ఫోటోలను ఇట్టే పై అధికారులకు పంపిస్తున్నారు. ఈ విషయంలో ఒక సెక్షన్ ఆఫ్ మీడియా అతిగా స్పందిస్తోంది. ఎక్కడైనా వలంటీర్లు, రేషన్ డీలర్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొంటే క్షణాల్లో వారి ఫోటోలు ఎలక్షన్ కమిషన్ అధికారులకు చేరుతున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కూటమిలో ఉండడంతో అధికారుల సైతం శరవేగంగా స్పందిస్తున్నారు. వారిని తొలగిస్తున్నారు. మరోవైపు రేపు ప్రభుత్వం మారిన తరువాత ఎలాగూ టిడిపి నేతలు తమను టార్గెట్ చేస్తారని చాలామంది వాలంటీర్లు బాధపడుతున్నారు. ఇలా ఫలితాలు వచ్చిన మరుక్షణం రాజీనామా చేయాలన్న నిర్ణయానికి వచ్చారు. ఇలా ఎలా చూసినా వాలంటీర్లు బలిపశువులు అవుతున్నారు. విలువైన ఐదేళ్ల సమయాన్ని వృధా చేశామని బాధపడుతున్నారు. ఈ ఐదేళ్లపాటు మరో ప్రైవేటు ఉద్యోగం చేసినా.. ఉన్నత కొలువు, మంచి జీతం పొంది ఉండే వారమని చెప్పుకొస్తున్నారు.

# ధర్మారెడ్డి కోసం పాకులాట...

తిరుమల : ఏపీ సీఎం జగన్ కు అత్యంత ఇష్టమైన అధికారి ధర్మారెడ్డి. అందుకే కేంద్ర ప్రభుత్వం విభాగంలోని డిఫెన్స్ ఎస్టేట్ సర్వీస్ అధికారిగా ఉన్న ధర్మారెడ్డిని టీటీడీలో కీలక బాధ్యతలు అప్పగించారు. డిప్యూటేషన్ అన్న చిన్న నిబంధనతో ఏకంగా ఐదు సంవత్సరాలు పాటు టీటీడీని కట్టపెట్టేశారు. ఆయనకు హోదా లేకపోయినా జేఈవో, తరువాత ఈవో పోస్టింగులు ఇచ్చి ప్రోత్సహించారు. ఆయనకు సంబంధించి డిప్యూటేషన్ కాలం గడిచిపోయినా.. కేంద్ర పెద్దల కాళ్లావేళ్లా పడుతూ పొడిగించుకుంటూ వచ్చారు. ఇప్పుడు ఆయన రిటైర్మెంట్ గడువు సమీపిస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ఆయన డిప్యూటేషన్ మే 14తో ముగియనుంది. ఆయన రిటైర్మెంట్ తీసుకునే జూన్ 30 వరకు కొనసాగించాలని తాజాగా జగన్ కేంద్రానికి ప్రతిపాదిస్తూ ఒక లేఖ రాశారు. అసలు ధర్మారెడ్డి లేనిదే టీటీడీ వ్యవహారాలు నడవవు అన్నట్టు జగన్ భావిస్తున్నారు. అందుకే కేంద్ర సర్వీసులో ఉన్న ధర్మారెడ్డిని ఇక్కడికి తీసుకొచ్చారు. టీటీడీ అధ్యక్షులుగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించగా.. అదే సామాజిక వర్గానికి చెందిన ధర్మారెడ్డిని కొనసాగిస్తే.. తమ పని ఈజీ అవుతుందని జగన్ భావిస్తున్నట్టు ఉన్నారు. వాస్తవానికి డిప్యూటేషన్ కొనసాగుతూ వస్తోంది. రెండేళ్ల కిందట ధర్మారెడ్డికి లభించిన డిప్యూటేషన్ పొడిగింపు మే 14 తో ముగుస్తుంది. జూన్ 30న ఆయన రిటైర్ అవుతారు. అయితే ఈ 40 రోజులపాటు ధర్మారెడ్డి టీటీడీలో ఉండాలని జగన్ భావిస్తున్నారు. అందుకే కొనసాగించాలని కేంద్రానికి లేఖ రాశారు. అయితే కొద్ది రోజుల కిందట రమణ దీక్షితులు ధర్మారెడ్డిని టార్గెట్ చేసుకుంటూ కొన్ని రకాల ఆరోపణలు చేశారు. జగన్ సర్కార్ పై సైతం విమర్శనాస్త్రాలు సంధించారు. గత ఎన్నికలకు ముందు సైతం చంద్రబాబు సర్కార్ పై ఇదే రమణదీక్షితులతో జగన్ ఆరోపణలు చేయించారు. అవి ఎంతో నష్టం చేకూర్చాయి. ఇప్పుడు అదే రమణ దీక్షితులు ధర్మారెడ్డిని టార్గెట్ చేసుకున్నారు. ఆయనపై కీలక వ్యాఖ్యలు చేశారు. అదే ధర్మారెడ్డి ని ఇప్పుడు కొనసాగించాలని జగన్ కోరుతుండడం విశేషం. జూన్ 4న ఎన్నికల ఫలితాలు రానున్నాయి. జూన్ 30తో ధర్మారెడ్డి పదవీ విరమణ చేయనున్నారు. అంటే ఈ లెక్కన కొత్త ప్రభుత్వం వద్ద ఎటువంటి చిక్కులు రాకుండా చూసుకునేందుకే ధర్మారెడ్డిని కొనసాగించాలని జగన్ కోరుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. టీటీడీ చుట్టూ నెలకొన్న వివాదాలు దృష్ట్యా.. ధర్మారెడ్డి స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తవారిని నియమిస్తే అసలు వస్తుందన్న భయం వెంటాడుతోందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. అందుకే ధర్మారెడ్డి కోసం జగన్ ఆరాటపడుతున్నారని విపక్షాలు ఆలోచిస్తున్నాయి.

# ఏపీలో డ్రగ్స్ కాక..

విశాఖపట్టణం : ఏపీలో ఎన్నికల వేళ డ్రగ్స్ వ్యవహారం కాకరేపుతోంది. తాజాగా విశాఖ తీరంలో ఓ కంటైనర్ లో 25 వేల కేజీల డ్రగ్స్ దొరకటంసంచలనంగా మారింది. ఇది దొరికిన క్షణాల వ్యవధిలోనే రాజకీయ రంగును పులుముకుంది. ఓవైపు ఈ డ్రగ్స్ అంతా వైసీపీదేనంటూ తెలుగుదేశం పార్టీ నేతలు?. స్పందించారు. మరోవైపు ఈ వ్యవహారమంతా తెలుగుదేశం పార్టీకి చెందిన బ్యాచ్ వాళ్లదే అంటూ వైసీపీ అంటోంది. ఇరు పార్టీలు కూడా పలువురి పేర్లను ప్రస్తావిస్తూ?. సోషల్ మీడియాలో పోస్టింగ్ లు చేస్తున్నాయి. ఫలితంగా ఎన్నికల వేళ డ్రగ్స్ వ్యవహారం టాక్ ఆఫ్ ది ఆంధ్రాగా మారిపోయింది. ఇంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ దొరికిన కేసులో వైసీపీ నేతల ప్రమేయం ఉందంటూ టీడీపీ నేతలు విమర్శలు గుప్పించారు. ఈ వ్యవహారంపై ఆ పార్టీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్ కూడా స్పందించారు. విశాఖలోని ఓ ప్రైవేట్ కంపెనీ పేరుతో ఈ డ్రగ్స్ దిగుమతి చేసుకున్నాయంటే జె-గ్యాంగ్ ఎంత బరితెగిస్తుందో అర్థం చేసుకోవచ్చని ప్రకటన విడుదల చేశారు. ఈ భారీ డ్రగ్స్ మాఫియాకు కేరాఫ్ అడ్రస్ నూటికి నూరుపాళ్లు తాడేపల్లి ప్యాలెస్ అంటూ ఆరోపించారు. విశాఖను రాజధాని చేయడం దేవుడెరుగు... డ్రగ్స్ క్యాపిటల్ గా మార్చావు కదా జగన్?" అంటూ సూటిగా ప్రశ్నలు సంధించటం మొదలుపెట్టారు. ఇక తెలుగుదేశం పార్టీ అధికార ట్విట్టర్ ఖాతాలో కూడా ఇందుకు సంబంధించి పెద్ద ఎత్తున పోస్టింగ్ లు చేశారు. డ్రగ్స్ మాఫియా వైసీపీ, డ్రగ్స్ మాఫియా డాన్ అంటూ వైసీపీని టార్గెట్ చేస్తోంది. ఇక ఇదే వ్యవహారంపై వైసీపీ కూడా ఓ రేంజ్ లో టీడీపీని టార్గెట్ చేస్తోంది. ఏకంగా పలువురి ఫొటోలను కూడా అధికారిక సోషల్ మీడియాలో పోస్టింగ్ చేసింది. వీరంతా టీడీపీ బ్యాచే అంటూ చెబుతోంది. తెలుగుదేశం పార్టీ నేతలకు చెందిన వాళ్లే ఈ దందా నడుపుతున్నారంటూ ఆరోపిస్తోంది. ఇక తాజా ఆ పార్టీకి చెందిన సజ్జల మాట్లాడుతూ.. విశాఖ డ్రగ్స్ కేసులో చంద్రబాబు, పురంధేశ్వరి బంధువులకే సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. ప్రజలను కన్ఫ్యూజ్ చేసి పబ్బం గడుపుకోవాలని టీడీపీ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు పూర్తి స్థాయి విచారణ జరపాలని కోరారు. ఎన్నికల సమయంలో మాట్లాడటానికి ఏమీ లేక డ్రగ్స్ విషయంలో టీడీపీ.. తమపై తప్పుడు నిందలు వేస్తోందని అన్నారు. ప్రతి దాంట్లోనూ దుష్ప్రచారం, అబద్ధాలు మాట్లాడటం టీడీపికి అలవాటైందని దుయ్యబట్టారు. ఇక జనసేన పార్టీ కూడా వైసీపీని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తోంది. మొత్తంగా కీలకమైన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వేళ ఆంధ్రాలో డ్రగ్స్ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ఈ విషయంలో తెలుగుదేశం, వైసీపీ పార్టీలకు చెందిన నేతల మధ్యనే కాదు? సోషల్ మీడియా వార్ గట్టిగా నడుస్తోంది. అటువైపు నుంచి పోస్టు పడితే చాలు? ఇటువైపు నుంచి వెంటనే కౌంటర్ రెడీ అయిపోతుంది. ఏపీలోని విశాఖ సీపోర్ట్‌లోగురువారం 25 వేల కేజీల డ్రగ్స్ పట్టుబడిన సంగతి తెలిసిందే. బ్రెజిల్ నుంచి విశాఖ తీరానికి వచ్చిన ఓ కంటైనర్ లో ఈ డ్రగ్స్ ఉన్నట్లు గుర్తించారు. డ్రైఈస్ట్‌తో మిక్స్ చేసి వెయ్యి బ్యాగ్‌ల్లో డ్రగ్స్ తరలించేందుకు సిద్ధం చేశారు. ఇంటర్‌పోల్ ఇచ్చిన సమాచారంతో సీబీఐ రంగంలోకి దిగి విచారణ చేపట్టింది. ఆపరేషన్ గరుడలో భాగంగా ఈ డ్రగ్స్ ను సీజ్(చేసింది. విశాఖలోనే ఓ ప్రైవేట్ కంపెనీపేరుతో డెలివరీ అడ్రస్ ఉన్నట్లు సీబీఐ గుర్తించింది. ఈ అడ్రస్ ఆధారంగా కేసు నమోదు చేసిన సీబీఐ విచారణ చేపట్టింది. కస్టమ్స్, డీఆర్ఐ తో కలిసి సీబీఐ ఈ ఆపరేషన్ ను చేపట్టింది. ఇక ఎన్నికల వేళ ఇంత పెద్ద ఎత్తున డ్రగ్స్ దొరకటం సంచలనంగా మారింది. ఇప్పటికే విశాఖ ప్రాంతంలో గంజాయి, డ్రగ్స్ వంటి నిషేధిత పదార్థాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. పెద్ద ఎత్తున వీటిని స్వాధీనం చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. తాజాగా ఇంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ దొరకటం చర్చనీయాంశంగా మారింది.

# బ్లేడ్ బ్యాచ్.. అడ్డా.. బిడ్డా..

విజయవాడ : విజయవాడలో శాంతి భద్రతల వ్యవహారం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఇది ఓ పెద్ద ఉదాహరణ. అదేమీ మారుమూల ప్రాంతం కాదు, నగరానికి కిలోమీటర్ల దూరంలో ఏమీ లేదు, పోనీ జనసంచారం లేని ప్రాంతమా అంటే అదీ కాదు. అన్నీ ఉన్నాయి, నిఘా కెమెరాల పర్యవేక్షణ కూడా ఉంది. కానీ అక్కడ బ్లేడ్ బ్యాచ్ వీరంగానికి పోలీసులు కూడా పరుగులు పెట్టాల్సిన పరిస్థితి. విజయవాడ నడిబొడ్డున పండిట్ నెహ్రూ బస్టేషన్ లో జరిగిందీ వ్యవహారం. బెజవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ ఏపీలోనే అత్యంత రద్దీగా కనిపించే ప్రాంగణం. ఇలాంటి ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ, శాంతిభద్రతల నిర్వహణ ఎంతో పగడ్బందీగా ఉంటుంది. ఉంటుందని అనుకుంటాం కానీ, అలా లేదని ఈరోజు తెల్లవారు ఝామున జరిగిన సంఘటన రుజువు చేసింది. బెజవాడ బస్టాండ్ లో నిత్యం బ్లేడ్ బ్యాచ్ లు, యాచకులు మకాం వేసి ఉంటారు. యాచకులు డబ్బులివ్వనిదే ప్రయాణికులను వదిలిపెట్టరు. ఇక బ్లేడ్ బ్యాచ్ చిన్నా చితకా దొంగతనాలు చేసుకుంటూ, రాత్రిళ్లు ఒంటరిగా కనపడిన వారిని దోచుకుంటూ ఉంటుంది. వీరందరి కేరాఫ్ అడ్రస్ బెజవాడ బస్టాండ్. అయితే అనుకోకుండా ఆర్టీసీ సిబ్బంది, పోలీసులు తనిఖీలు చేపట్టడంతో వారిపైనే తిరగబడ్డారు. బ్లేడ్ లతో దాడి చేశారు. ఈ దాడిలో ఆర్టీసీ సిబ్బందికి గాయాలయ్యాయి, బ్లేడ్ లతో మీదకు రావడంతో పోలీసులు కూడా పారిపోయారు. బెజవాడ ఆర్టీసీ బస్టాండ్ లో పోలీసులు, ఆర్టీసీ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించిన కొందరు బస్టాండ్ లోని బెంచీలు ఆక్రమించుకుని పడుకుంటున్నారన్న ఫిర్యాదుతో వారు తనిఖీకి వచ్చారు. ప్రయాణికుల ఫిర్యాదుతో బస్టాండ్ లోని అన్ని ప్రాంతాలను వారు పరిశీలించారు. అనుమానాస్పదంగా ఉన్న వారిని నిద్రలేపి అక్కడినుంచి వెళ్లిపోవాలని చెప్పారు. అయితే అక్కడ నిద్రపోతున్న వారిలో కొంతమంది బ్లేడ్ బ్యాచ్ కి చెందిన యువకులు ఉన్నారు. యాచకులు కూడా అక్కడినుంచి వెళ్లడానికి ఇష్టపడలేదు. వారంతా ఆర్టీసీ సిబ్బందిపై ఎదురు తిరిగారు. బ్లేడ్ బ్యాచ్ యువకులు.. తమ చేతుల్లోని బ్లేడ్ లతో సిబ్బందిపై దాడికి తెగబడ్డారు. ఒకరిద్దరు కాదు.. దాదాపు 100 మంది యాచకులు, బ్లేడ్ బ్యాచ్ యువకులు మీదపడటంతో పోలీసులు కూడా పరుగు అందుకున్నారు. ఆర్టీసీ సిబ్బంది భయంతో వణికిపోయారు. ఈ దాడిలో సాంబయ్య అనే ఆర్టీసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి గాయాలయ్యాయి. బస్టాండ్ లోని ఆర్టీసీ విచారణ కార్యాలయం సిబ్బంది పై కూడా వారు దాడికి ప్రయత్నించారు. దాదాపు గంటసేపు అక్కడ భీతావహ వాతావరణం నెలకొంది. ప్రయాణికులు కూడా ఈ ఘటనతో ఉలిక్కిపడ్డారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అదనపు బలగాలతో అక్కడికి చేరుకున్నారు. వారిని చూసి బ్లేడ్ బ్యాచ్ యువకులు పరుగులు తీశారు. అయితే పోలీసులు వారిలో కొందరిని పట్టుకున్నారు. అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఇటీవల కాలంలో బస్టాండ్ లలో రాత్రి వేళల్లో పెద్ద ఎత్తున దొంగతనాలు జరుగుతున్నాయని, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినపడుతున్నాయి. ప్రయాణికుల ఫిర్యాదుతో ఈరోజు ఈ వ్యవహారం బయటపడింది. ఇకపై ఆర్టీసీ బస్టాండ్ లో పటిష్ట నిఘా పెడతామంటున్నారు పోలీసులు. ఆర్టీసీ సిబ్బంది కూడా అదనపు భద్రత కల్పిస్తామని చెబుతున్నారు. రైల్వేస్టేషన్ లలోకి యాచకులను రానివ్వకపోవడంతో వారంతా బస్టాండ్ కు వస్తున్నట్టు తెలుస్తోంది.

# నెల్లూరులో మాటల మంటలు

నెల్లూరు : నెల్లూరులో పొలిటికల్ హీట్ పెరిగింది. నిన్న మొన్నటి వరకు మిత్రులుగా ఉన్నవారు నేడు శత్రువులుగా మారిపోయారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన భార్య ప్రశాంతి రెడ్డిపై కోవూరు వైసీపీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేశారు. ప్రశాంతి రెడ్డి తన రెండో భర్తను వెనకేసుకు రావద్దని అన్నారు ప్రసన్న. అదే సమయంలో వేమిరెడ్డికి కాంతం, కనకం, జూదం అంటే ఇష్టమని.. పర్సనల్ అటాక్ కి దిగారు. ప్రసన్న ప్రాతినిథ్యం వహిస్తున్న కోవూరులో ఈసారి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి టీడీపీ అభ్యర్థి కావడంతో.. వేమిరెడ్డి దంపతులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నెల్లూరులో గత ఎన్నికలకు ఇప్పటికి పొలిటికల్ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. గత ఎన్నికల్లో వైసీపీ 10కి 10 స్థానాలు సాధించి నెల్లూరు జిల్లాను క్లీన్ స్వీప్ చేసింది. ఈసారి అలాంటి పరిస్థితులు కనపడటం లేదు. పోరు హోరాహోరీగా ఉండే అవకాశముంది. ముఖ్యంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి టీడీపీలో చేరడంతో పరిస్థితిలో మార్పులు వచ్చాయి. ఆయనకు నెల్లూరు ఎంపీ స్థానం ఇచ్చిన టీడీపీ, ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి కోవూరు ఎమ్మెల్యే స్థానంలో పోటీ చేసే అవకాశమిచ్చింది. దీంతో ఇక్కడ వైసీపీ అభ్యర్థిగా ఉన్న నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి గట్టి పోటీ ఎదురైనట్టయింది. వేమిరెడ్డి వైసీపీలో ఉన్నప్పుడు ప్రసన్న కుమార్ రెడ్డి, ఆయనకు సన్నిహితంగా మెలిగేవారు. తన నియోజకవర్గంలో వీపీఆర్ ఫౌండేషన్ సాయంతో ఎన్నో కార్యక్రమాలు చేయించుకున్నారు. ఆ తర్వాత వేమిరెడ్డి పార్టీ మారినా కూడా ప్రసన్న పెద్దగా పట్టించుకోలేదు. తీరా వేమిరెడ్డి సతీమణికి టీడీపీ కోవూరు సీటు ఇవ్వడంతో ప్రసన్నలో ఆందోళన పెరిగింది. వేమిరెడ్డి రాకతో కోవూరు ఫలితం తారుమారయ్యే అవకాశముందని ఆయన కాస్త టెన్షన్ పడుతున్నారు. అందుకే వేమిరెడ్డిపై మాటల దాడి మొదలు పెట్టారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇక్కడ వేమిరెడ్డి కుటుంబాన్ని వ్యక్తిగతంగా విమర్శించడం సంచలనంగా మారింది. నెల్లూరులో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి దంపతుల గురించి గతాన్ని ఎవరూ పెద్దగా బహిరంగ పరచిన దాఖలాలు లేవు. వేమిరెడ్డి కూడా ఎక్కడా పొలిటికల్ విమర్శలు కూడా చేయరు. అందుకే ఆయన కుటుంబ వ్యవహారాల జోలికి ఎవరూ వెళ్లరు. కానీ ప్రసన్న కుమార్ రెడ్డి తొలిసారిగా ఆయన్ను పర్సనల్ గా టార్గెట్ చేశారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని టార్గెట్ చేస్తూ ప్రభాకర్ రెడ్డిని ఇబ్బంది పెట్టేలా వ్యాఖ్యలు చేశారు. నిన్న మొన్నటి వరకూ కోవూరులో టీడీపీ తరపున పోలంరెడ్డి దినేష్ రెడ్డి అభ్యర్థిగా ప్రచారం జరిగింది. ఆయన్ను పక్కనపెట్టి, పార్టీలోకి కొత్తగా వచ్చిన ప్రశాంతి రెడ్డికి చంద్రబాబు అవకాశమిచ్చారు. దీంతో ఇక్కడ టీడీపీలో కూడా రెండు వర్గాలయ్యాయి. అయితే వేమిరెడ్డి రాజకీయ చతురతతో దినేష్ రెడ్డి కూడా ఈవైపే వచ్చారు. దీంతో గ్రామస్థాయిలో వైసీపీ నాయకులు చాలా మంది టీడీపీ కండువా కప్పుకుంటున్నారు. ఓ దశలో ప్రసన్న కుమార్ రెడ్డి సహనం కోల్పోయి గ్రామ సర్పంచ్ లు, ఇతర నాయకులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు నేరుగా వేమిరెడ్డినే టార్గెట్ చేశారు. నెల్లూరు పార్లమెంట్ స్థానానికి వేమిరెడ్డి గట్టి పోటీ ఇస్తున్నారు. ఇటు కోవూరులో కూడా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి పోటీగా దూసుకెళుతున్నారు. దీంతో కోవూరు రాజకీయం వేడెక్కింది. ఈసారి వైసీపీ గెలిస్తే.. ప్రసన్న కుమార్ రెడ్డి మంత్రి పదవి ఆశిస్తున్నారు. జిల్లాలో సీనియర్ నాయకుడిగా తనకు మంత్రి పదవి వస్తుందనేది ఆయన అంచనా. అదే సమయంలో ప్రశాంతి రెడ్డి వల్ల ఆ ఛాన్స్ మిస్ అవుతుందేమోననే ఆందోళన కూడా ఆయనలో ఉంది. అందుకే ప్రసన్న మరింత ఘాటుగా విమర్శలు చేస్తున్నారు. పర్సనల్ అటాక్ కి దిగారు.


# 51 మందితో అనర్హుల జాబితా

విజయవాడ : మార్చి 16న కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్షన్ షెడ్యూల్ విడుదల చేయడంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చింది. దాంతో దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల ఎన్నికల అధికారులు అప్రమత్తం అయ్యారు. నగదు బదిలీలు, నగదు తరలింపు, బంగారం సహా పెద్ద ఎత్తున చీరలు సహా ఇతరత్రా సామాగ్రి ఓటర్లకు పంపిణీపై ఎన్నికల అధికారులు ఫోకస్ చేశారు. ఏపీలో ఇదివరకే పలుచోట్ల నగదు, మద్యం పట్టుబడగా.. ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ప్రభుత్వ అధికారులు, వాలంటీర్లపై ఈసీ చర్యలు తీసుకుంటోంది. మరోవైపు ఎన్నికల్లో పోటీకి అనర్హుల జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఏపీలో ఎన్నికల్లో పోటీకి అనర్హుల జాబితాను ఎన్నికల సంఘం రిటర్నింగ్ అధికారులకు పంపింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో మొత్తంగా 51 మంది త్వరలో జరగనున్న ఎన్నికల్లో పోటీకి అనర్హులని ఎలక్షన్ కమిషన్ తెలిపింది. ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 10ఏ ప్రకారం జాబితాలోని 51 మంది వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులని పేర్కొంటూ ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల్లో పోటీకి అనర్హుల జాబితాను ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ లోనూ అందుబాటులో ఉంచుతామని ఈసీ స్పష్టం చేసింది. వారి జాబితాను ఏపీలోని రిటర్నింగ్ అధికారులు అందుబాటులో ఉంచుకోవాలని ఈసీ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఒకే పేరు ఉన్న కొందరు వ్యక్తులను సైతం అనర్హులుగా ఈసీ పరిగణించింది. ఉదాహరణకు గుడివాడ నియోజకవర్గంలో కొడాలి వెంకటేశ్వరరావు అనే వ్యక్తిని అనర్హుల జాబితాలో చేర్చింది ఈసీ. గుడివాడలో వైసీపీ ఎమ్మెల్యే కొడాలి వెంకటేశ్వరరావు (కొడాలి నాని) మరోసారి బరిలోకి దిగుతున్నారని తెలిసిందే.

# సత్యవేడు... ఎవరికి వారే ధీమా?

తిరుపతి : సత్యవేడు నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్- తమిళనాడు సరిహద్దులో ఉన్న నియోజకవర్గం. ఈ నియోజకవర్గం 1962లో ఏర్పడింది. సత్యవేడు నియోజకవర్గంలో సత్యవేడు, వరదయ్యపాలెం, బుచ్చినాయుడు కండ్రిగ, పిచ్చాటూరు, నింద్ర, నారాయణవనం, నాగలాపురం, కేవీబీ పురం మండలాలు ఉన్నాయి. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కోనేటి ఆదిమూలంపై టీడీపీ అభ్యర్థి తలారి ఆదిత్య తారా చంద్రకాంత్ గెలుపొందారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి జేడీ రాజశేఖర్ పై వైసీపీ అభ్యర్థి కోనేటి ఆదిమూలం గెలిచారు. ఈ నేపథ్యంలో వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న ఆదిమూలంను తిరుపతి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో ఆయన వైసీపీ పార్టీపై వ్యతిరేక స్వరం వినిపించారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ నిర్ణయాన్ని వ్యతిరేకించిన ఆయన ఆ తరువాత టీడీపీలో చేరారు. దీంతో టీడీపీ పార్టీ నుంచి కోనేటి ఆదిమూలంను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుగా మారిందని స్థానికంగా వినిపిస్తోంది. గత ఐదు సంవత్సరాలుగా తాము పార్టీని నమ్ముకుని అనేక ఇబ్బందులు పడ్డామని... వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న ఆదిమూలం టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు ఉంటూ ప్రతి గ్రామంలోని వారిపై ఏదో ఒక కారణంతో కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని... వైసీపీ నుంచి గెలిచే అవకాశం లేకపోవడంతో టీడీపీ లో చేరారరన్నారు. నిన్నటి వరకు ఇబ్బంది పెట్టిన వ్యక్తికి ఎలా పని చేస్తామని పార్టీ క్యాడర్ అంటోంది. మరోవైపు కొందరు టీడీపీ నాయకులు ఆదిమూలంకు మద్దతుగా నిలుస్తున్నారు. టీడీపీ పార్టీకి మొదట్నుంచీ నుంచి పని చేసి గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన టీడీపీ నేత జేడీ రాజశేఖర్ ఈసారి రెబల్ గా మరారు. వైసీపీ పార్టీ ఇబ్బందులు పెట్టిన టీడీపీ పార్టీ తో ఉన్న తనకు కాదని తమపై కేసులు పెట్టిన వ్యక్తికి సీటు ఇవ్వడంతో టీడీపీ రెబల్ అభ్యర్థిగా నియోజకవర్గంలో జేడీ రాజశేఖర్ ప్రచారం సైతం చేస్తున్నారు. ఆయన వెనకంటీ ఉన్న నాయకులు సైతం ఆయనకే మద్దతుగా నిలుస్తున్నారు. ఇక మరో వైపు మాజీ ఎమ్మెల్యే హేమలత తన కుమార్తె హెలెన్ కు సీటు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. హెలెన్ ను గత రెండేళ్లు క్రితం టీడీపీ పార్టీ ఇన్చార్జి గా ప్రకటించింది. ఆమె సైతం నియోజకవర్గంలో ప్రభావం చూపే అవకాశం ఉంది. కొత్తగా ఎన్ఆర్ఐ రాజేష్ పేరు తెర పైకి వచ్చింది. నియోజకవర్గంలో ఆర్థిక, సామాజిక వర్గం బలం ఉందని.. ఆయన సైతం పోటీలో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. అయితే టీడీపీ పార్టీ కోనేటి ఆదిమూలంకు సీటు అని ప్రకటించినా.. ఇంతవరకు ఆయన బయటకు రాలేదు. పార్టీ అధిష్టానం సైతం నాయకులతో మాట్లాడలేదు. దీంతో ఏం జరుగుతుందో అని ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే టీడీపీ పార్టీ కి వెళ్ళడంతో ఆ స్దానాన్ని కొత్త వ్యక్తికి వైసీపీ కేటాయించింది. తిరుపతి ఎంపీ అభ్యర్థికి సన్నిహితంగా ఉండే నూకతోటి రాజేష్ పేరు ప్రకటించింది.

# ఫుల్ బ్లాక్‌లో మైండ్ బ్లాక్ చేసిన సమంత




సమంత ఇప్పుడు గ్రేట్ కంబ్యాక్ కోసం ప్రయత్నిస్తోంది. సిటాడెల్ హనీబన్నీ ప్రమోషన్స్ లో బిజీ బిజీగా ఉంది. వరుణ్ ధావన్ తో కలిసి తన రెండో వెబ్ సిరీస్ ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. అదే సమయంలో వరుస ఫోటోషూట్లతో వెబ్ మాధ్యమంలో దాడి చేస్తోంది. తాజాగా సమంత ఫుల్ బ్లాక్ డ్రెస్ లో కనిపించి మతులు చెడగొట్టింది. బ్లాక్ ఇన్నర్ లో అందాలను ఆరబోస్తూ సమంత ఇచ్చిన ఈ ఫోజ్ గుండెలు జిల్లనిపిస్తోంది. ఇక ఇన్నర్ అందాలను కవరప్ చేస్తూ ఒక బ్లాక్ కోట్ ని కూడా సమంత ధరించింది. బ్లాక్ ఫ్యాంట్ కాంబినేషన్ ఆకట్టుకోగా, ఆ ఫంకీ హెయిర్ స్టైల్ స్ట్రైకింగ్ లుక్ కట్టి పడేస్తున్నాయి. దీనికి అందమైన క్యాప్షన్ ని కూడా ఇచ్చింది సమంత. డిస్నీ యువరాణిగా విఫలమైంది .. నేను ఇప్పుడు డ్రాగన్‌ని! అంటూ కన్ను గీటుతున్న ఫోటోగ్రాఫ్ ని సమంత షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో సునామీ సృష్టిస్తోంది. ఇప్పుడిప్పుడే మయోసైటిస్ కలత నుంచి బయటపడుతున్న సమంత వరుస ఇంటర్వ్యూలలో తన సమస్య గురించి వివరాల్ని అందిస్తోంది. మయోసిటిస్ వ్యాధి నిర్ధారణ కారణంగా సినిమాలకు విరామం ఇచ్చిన అమంత రూత్ ప్రభు సిటాడెల్ షూటింగ్ సమయంలో తాను ఎదుర్కొన్న శారీరక సవాళ్లను తన పోడ్‌కాస్ట్ ఇటీవలి ఎపిసోడ్‌లో వెల్లడించింది. సిటాడెల్ కోసం ఛాలెంజింగ్ షూట్‌లో తీవ్రమైన అలసట కారణంగా యాక్షన్ సీక్వెన్స్‌లో స్పృహతప్పి పడిపోయానని తెలిపింది. ఆ సమయంలో తన తల కుదుపునకు గురైంది. ఖుషీ పూర్తయాక సిటాడెల్ కోసం యాక్షన్ సీక్వెన్సులు చేయాల్సి వచ్చింది. ఆ సమయంలో చాలా నొప్పిని బాధను భరించానని కూడా సమంత తెలిపింది. మైయోసిటిస్ అనేది స్వయం ప్రతిరక్షక వ్యాధి. శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ కండరాలపై దాడి చేస్తుంది.. ఫలితంగా వాపు, బలహీనత.. భరించలేని నొప్పి వస్తుంది. ఇది ప్రధానంగా కండరాలలో బలహీనత, కండరాలలో నొప్పి, కండరంపై దద్దుర్లు కలిగిస్తుంది. ఇండియా టుడే కాన్‌క్లేవ్ 2024లో మాట్లాడిన వారిలో సమంత ఒకరు. ఈ వేదికపై తాను ఆటో ఇమ్యూన్ డిజార్డర్‌తో ఎలా పోరాడింది? అనే దాని గురించి మాట్లాడింది. సమంత మాట్లాడుతూ .. నా రుగ్మత గురించి నేను బహిరంగంగా చెప్పాల్సి వచ్చింది.

# సంచలన కాంబినేషన్ రెడీ అవుతోందా?

'ఖైదీ'..'విక్రమ్'..'లియో' లాంటి విజయాలతో కోలీవుడ్ స్టార మేకర్ లోకేష్ కనగరాజ్ పేరు పాన్ ఇండియాలో ఏ రేంజ్ లో మారుమ్రోగిందో తెలిసిందే. వరుసగా మూడు విజయాలు లోకేష్ ని అగ్ర స్థానంలో నిలబెట్టాయి. 'ఖైదీ' లో కార్తీ..'విక్రమ్' లో కమల్ హాసన్..'లియో'లో విజయ్ నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. లోకేష్ రాసుకున్న కథ..పాత్రలు



అంత గొప్పగా పండాయి అంటే? కారణం ఆయా నటులతోనే సాధ్యమన్నది వాస్తవం.మరి అంతటి ట్యాలెంటెడ్ లోకేష్ కి చియాన్ విక్రమ్ లాంటి నటుడు తోడైతే? ఎలా ఉంటుంది? ఓసారి ఊహించండి. అది ఊహకు కూడా అందని విధంగా ఉంటుంది అనడంలో అతిశయోక్తి లేదు. మరి ఇప్పుడు ఆకాంబినేషన్ కి సమయం ఆసన్నమైందా? లోకేష్ అపరిచితుడిని తట్టి లేపుతున్నాడా? అంటే అవుననే అంటున్నాయి కోలీవుడ్ వర్గాలు. విక్రమ్ కోసం లోకేష్ అదిరిపోయే ఓ స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నాడని తాజా సమాచారం. అంది ఎంతో యూనిక్ గా ఉంటుందని..ఇంతవరకూ ఏ ఇండియన్ మేకర్ అలాంటి స్క్రిప్ట్ డైరెక్ట్ చేయలేదని....విక్రమ్ అసాధారణ నటనకే అందులో పాత్ర ఓ పరీక్ష లా ఉంటుందని అంటున్నారు. లోకేష్ మార్క్ యూనివర్శ్ ఫీల్ తీసుకొస్తుందిట. అందర కరెంట్ గా డ్రగ్ మాఫియా నేపథ్యాన్ని హైలైట్ చేస్తూనే ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే సరికొత్త స్టోరీ ఇది అని కోలీవుడ్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇదే నిజమైతే ఆ కాంబినేషన్ సంచలనం అవుతుంది? అనడంలో ఎలాంటి సందేహం లేదు. లోకేష్ లాంటి వాడికి..విక్రమ్ లాంటి పెర్ఫార్మర్ దొరికితే విశ్వరూపమే కదా. అయితే అందుకు సమయం పడుతుంది. ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ రజనీకాంత్ 171వ చిత్రానికి సంబంధించిన పనుల్లో ఉన్నాడు. అతి త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది? అన్న దానిపై సరైన క్లారిటీ లేదు. ఈ ప్రాజెక్ట్ తర్వాతనే విక్రమ్ సినిమాపై అధికారికంగా తెలిసే అవకాశం ఉంది.




# అక్కడ రాశీ చాలా బిజీ గురూ!

టాలీవుడ్ టూ కోలీవుడ్..బాలీవుడ్ రాశీఖన్నా జర్నీ గురించి తెలిసిందే. తొలుత బాలీవుడ్ లోనే లాంచ్ అయినా అక్కడ కలిసి రాకపోవడంతో టాలీవుడ్ కి వచ్చింది. అటుపై కొన్నాళ్ల పాటు ఇక్కడ అమ్మడు బాగానే రాణించింది. కానీ సక్సెస్ లు కన్నా వైఫల్యాలే ఎక్కువ కనిపిస్తాయి. అటుపై కోలీవుడ్ లో కూడా ఇదే తరహా జర్నీని కొనసాగించింది. అందం..అభినయంతో అవకాశాలు అందుకుంది తప్ప! విజయాలు ఎన్ని అంటే? చెప్పలేని సన్నివేశమే ఎదురవుతుంది. రెండేళ్ల క్రితం వరకూ అమ్మడు జర్నీ ఇలాగే సాగింది. అయితే ఇప్పుడు ట్రయాంగిల్ స్టోరీని తెరపైకి తెచ్చింది. ఏ భాషని వదలకుండా మూడు భాషల్లోనూ సినిమాలు చేయడం ప్రారంభించింది. అవకాశం చిన్నదా..పెద్దదా? అన్నది పక్కనబెట్టి ముందు కమిట్ అయిపోతుంది. గత ఏడాది ఒక్క సినిమాతో కూడా ప్రేక్షకుల ముందుకు రాని రాశీఖన్నా కొత్త ఏడాది లో మాత్రం బాగా జోరు పెంచినట్లే కనిపిస్తుంది. మిగతా రెండు భాషలకంటే హిందీలో ప్రత్యేకంగా ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవలే యోధ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. కానీ ఫలితం ఆశించిన విధంగా రాలేదు. గోద్రా రైలు దహనకాండ నేపథ్యంలో తెరకెక్కిన ది సబర్మతి రిపోర్ట్ లోనూ నటించింది. ఈ సినిమా త్వరలో రిలీజ్ కానుంది. విక్రాంత్ మాస్సే ఇందులో హీరోగా నటించాడు. అలాగే టీఎమ్ ఈ అనే మరో సినిమాలో కూడా నటించింది. ఈ రెండు షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నాయి. వీటిని అమ్మడు సోషల్ మీడియాలో బాగానే ప్రచారం చేస్తోంది. ఏ తెలుగు సినిమాని....తమిళ సినిమాని ప్రచారం చేయనంతగా ప్రత్యేకంగా దృష్టి పెట్టి మరీ తన వ్యక్తిగత ఖాతాల ద్వారా ప్రచారం చేస్తోంది. ఇంకా హిందీలో మరో మూడు సినిమాలకు కమిట్ అయిందని సమాచారం. వాటి అవివరాలు త్వరలోనే రివీల్ చేయనుందిట. తెలుగు..తమిళ్ లో ఓ రెండు సినిమాలు చేస్తోంది. కానీ వాటిని ఎక్కడా ప్రచారం చేయలేదు. దీన్ని బట్టి రాశిఖన్నా దృష్టంతా బాలీవుడ్ సినిమాలపైనే ఉందని మరోసారి స్పష్టమవుతోంది.

# కింగ్ నుంచి మరో సర్ ప్రైజ్..ఇది ఊహించనిదే!

కింగ్ నాగార్జున సోలో చిత్రాలతో పాటు మల్టీస్టారర్ చిత్రాలు చాలా కాలంగా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఆయన పూర్తిగా దర్శకుల హీరో అనడంలో ఎలాంటి సందేహం లేదు. కథ..పాత్రని బట్టి తనన్నా చిన్న స్టార్ అయినా..పెద్ద స్టార్ అయినా కలిసి నటించడానికి ఏమాత్రం వెనుకడగు వేయరు. నటుడిగా అన్ని రకాల సినిమాలు..అందరితో కలిసి పనిచేయాలి అన్నది కింగ్ నినాదం. ఇప్పటికే ఆయన చాలా మంది నటులతో కలిసి పనిచేసారు. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ ధనుష్ తో కలిసి కుబేర అనే మల్టీస్టారర్ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. గ్యాంగ్ స్టర్ నేపథ్యంలో ఈ చిత్రాన్ని శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్నాడు. ఇందులో పవర్ ఫుల్ ఈడీ అధికారి పాత్రలో కింగ్ కనిపించనున్నాడని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే ధనుష్ న్యూ లుక్ రిలీజ్ అయిన నేపథ్యంలో నాగ్ లుక్ ఎలా ఉంటుంది? అన్న ఉత్సాహం అభిమానుల్లో రెట్టింపు అవుతుంది. ఆ అప్ డేట్ రాకముందే తాజాగా మరో ఇంట్రెస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. తమిళ దర్శకుడు నవీన్ అనే కొత్త కుర్రాడితో నాగార్జున ఓ సినిమా చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. కుబేర తర్వాత ఈ సినిమా పట్టాలెక్కించడానికి నాగ్ ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రకటన రాగానే నవీన్ తో నాగ్ చేస్తోన్న సోలో ప్రాజెక్ట్ అని అంతా అనుకున్నారు. కానీ ఇది కూడా మల్టీస్టారర్ చిత్రమని



తాజాగా లీకులందు తున్నాయి. జ్ఞాన్ వేల్ రాజా నిర్మిస్తున్న సినిమా జులై నుంచి షూటింగ్ ప్రారంభం అవుతుందని సమాచారం. ఇందులో నాగ్ తో పాటు మరో స్టార్ హీరో కూడా నటిస్తున్నారుట. ఇదొక యాక్షన్ థ్రిల్లర్ జోనర్ చిత్రమని సమాచారం. దీంతో ఆ ఇమేజ్ ఉన్న నటుడే నటించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ఆ హీరో కోలీవుడ్ నుంచి ఉంటాడా? టాలీవుడ్ నుంచి ఉంటాడా? అన్నది చూడాలి. దర్శక-నిర్మాతలిద్దరు కోలీవుడ్ వాళ్లు కావడం తో ఈ చిత్రాన్ని తెలుగు..తమిళ్ లో ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కోలీవుడ్ స్టార్ నే తీసుకుంటారని తెలుస్తుంది.



# ప్రభాస్ సిల్వర్ జూబ్లీ మూవీ.. ఓ బ్యాడ్ న్యూస్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. ప్రస్తుతం కల్కి చిత్రంతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. యంగ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ డిస్టోపియన్ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. మే9వ తేదీన రిలీజ్ కావాల్సి ఉన్నా.. వాయిదా పడుతుందని వార్తలు వస్తున్నాయి. దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. ఈ సినిమా తర్వాత ప్రభాస్ రాజా సాబ్ కంప్లీట్ చేయనున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ మూవీ వచ్చే అవకాశం ఉంది. అయితే బాహుబలి నుంచి వరుస పాన్ ఇండియా సినిమాలు చేస్తున్న ప్రభాస్ సిల్వర్ జూబ్లీ మూవీ గురించి ఓ వార్త ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. సిల్వర్ జూబ్లీ అంటే మూవీ నేమ్ కాదండి.. 25వ సినిమా అని అర్థం. ఈ మూవీ కోసం స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగాతో కలిసి పనిచేయనున్నారు ప్రభాస్. ఏడాది క్రితమే స్పిరిట్ మూవీ అనౌన్స్మెంట్ వచ్చిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. కల్కి సినిమా పూర్తి చేశాక స్పిరిట్ సెట్స్ లో ప్రభాస్ అడుగుపెట్టనున్నారని అంతా ఫిక్సయ్యారు. 2024 వేసవిలో ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ అవుద్దనుకుంటే.. ఏడాది చివరలో స్పిరిట్ మూవీ మొదలుపెడతానని సందీప్ ఇటీవల చెప్పారు. లేటెస్ట్ బజ్ ప్రకారం.. ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లేందుకు ఇంకాస్త సమయం పడుతుందట. 2025 స్టార్టింగ్ లో మొదలవ్వనుందని తెలుస్తోంది. అందుకు కారణం సందీప్ రెడ్డేనట. ఇటీవల యానిమల్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన సందీప్.. ప్రస్తుతం స్పిరిట్ స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారట. మొత్తం స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ అవ్వడానికి మరో నాలుగు నుంచి ఐదు నెలల టైమ్ పడుతుందట. ఆ తర్వాత ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేయనున్నారట. కాబట్టి ఇదంతా పూర్తయ్యేసరికి 2024 అయిపోతుందని చెబుతున్నారు. ఇది తెలుసుకున్న ఫ్యాన్స్ నిరాశ వ్యక్తం చేస్తున్నారు. త్వరగా కంప్లీట్ చెయ్ సందీప్ అన్న అని అంటున్నారు. ఇక స్పిరిట్ మూవీ విషయానికి వస్తే.. ప్రభాస్ ఓ సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ గా నటించనున్నారు. డార్లింగ్ ఇప్పటివరకు కెరీర్ లో పోలీస్ రోల్ చేయలేదు. దీంతో ఈ మూవీపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సందీప్ వంగా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ సిరీస్ బ్యానర్ పై భూషణ్ కుమార్ భారీ స్థాయిలో నిర్మించనున్నారు. మరి ఈ ప్రాజెక్టు ఎప్పుడు స్టార్ట్ అవుతుందో చూడాలి.

# ఇంతకు మించి దిగజారకండి ప్లీజ్!

సోషల్ మీడియాలో ఈ మధ్య కాలంలో సెలబ్రిటీల గురించి రకరకాల పుకార్లు షికార్లు చేస్తూ ఉన్నాయి. చిన్న విషయాన్ని కూడా చాలా పెద్దగా చేసి చూపించి పుకార్లు అల్లేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. ముఖ్యంగా హీరోయిన్స్ సోషల్ మీడియా కారణంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాలి వార్తలను ప్రచారం చేయడమే పనిగా కొంత మంది సోషల్ మీడియాలో పని చేస్తున్నారు. వారందరికి సీనియర్ హీరోయిన్ మీనా సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఆమె గురించి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో మరియు కొన్ని మెయిన్ స్ట్రీమింగ్ మీడియాలో కూడా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. భర్తను కోల్పోయిన మీనా ప్రస్తుతం ఒక హీరోతో రిలేషన్ లో ఉందనేది ఆ పుకార్ల సారాంశం. ఆమె రెండో పెళ్లి కి సిద్ధం అవుతుంది అని కూడా గత కొన్ని రోజులుగా ఎవరికి ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయమై ఆమె చాలా



సీరియస్ గా స్పందిస్తూ అసహనం వ్యక్తం చేసింది. మీనా మాట్లాడుతూ... డబ్బు కోసం ఎంతకైనా దిగజారుతారా? సోషల్ మీడియాలో కొందరు రోజు రోజుకు దిగజారి ప్రవర్తిస్తున్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఊహించేసుకుంటూ కథనాలు అల్లుతున్నారు. ఇంతకు మించి దిగజారకుండా ఉంటే మంచిది అంటూ ఆమె హెచ్చరించారు. ప్రస్తుతం తాను సింగిల్ మదర్ గానే ఉన్నాను. దేశంలో ఎంతో మంది ఒంటరి మహిళలు ఉన్నారు. ప్రస్తుతం నా తల్లిదండ్రులు, కూతురు భవిష్యత్తు నాకు ముఖ్యం. 2022 లో మీనా భర్త విద్యాసాగర్ మృతి చెందారు. ఆయన మృతి చెందిన సమయంలో కూడా మీనా గురించి సోషల్ మీడియాలో కొందరు తప్పుడు రాతలు రాశారు. ఒంటరి మహిళ పై ఇలాంటి రాతలు ఏమాత్రం సబబు కాదని ఆమె అభిమానులు కూడా మద్దతుగా నిలుస్తున్నారు.

# స్టార్ హీరో రెండు నెలల్లో రెండు...!

తమిళ స్టార్ హీరో విక్రమ్ ఈ మధ్య కాలంలో ఆశించిన స్థాయిలో విజయాలను ప్రేక్షకులకు అందించడంలో విఫలం అవుతున్నాడు. అయినా కూడా ఆయన సినిమాల కోసం తమిళ నాట ఎదురు చూసే వారు భారీగానే ఉంటారు అనడంలో సందేహం లేదు.



ప్రస్తుతం విక్రమ్ హీరోగా పా రంజిత్ దర్శకత్వంలో రూపొందుతున్న తంగలాన్ సినిమా విడుదల కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. విభిన్న చిత్రాల దర్శకుడు పా రంజిత్ దర్శకత్వంలో రూపొందిన తంగలాన్ ను సమ్మర్ కానుకగా విడుదల చేయబోతున్నారు. ఎన్నికల హడావుడి మరియు ఇతర విషయాలపై ఒక స్పష్టత వచ్చిన తర్వాత అంటే మే నెలలో సినిమాను విడుదల చేయాలని దర్శకుడు పా రంజిత్ ప్లాన్ చేస్తున్నాడట. తంగలాన్ సినిమా కంటే ముందే విక్రమ్ నటించిన పాత సినిమా ధ్రువ నక్షత్రం సినిమా విడుదల అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. చాలా ఏళ్లుగా వాయిదాలు పడుతూ వస్తున్న ధ్రువ నక్షత్రం సినిమా ను ఎట్టకేలకు విడుదలకు సిద్ధం చేశారు. ఆ మధ్య విడుదల తేదీని ప్రకటించి రిలీజ్ కు ప్రమోషన్ కూడా చేశారు. కానీ చివరి నిమిషంలో కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. తాజాగా ఏప్రిల్ 11న ఈ సినిమాను విడుదల చేసేందుకు గాను రెడీ అవుతున్నట్లుగా దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ పేర్కొన్నాడు. ఇదే కనుక నిజం అయితే ఏప్రిల్ లో విక్రమ్ ధ్రువ నక్షత్రం సినిమాతో రాబోతుండగా, మే నెలలో తంగలాన్ సినిమాతో రాబోతున్నాడు. రెండు నెలల్లో రెండు సినిమాలతో విక్రమ్ రాబోతున్నాడు. రెండు సినిమాలతో ఫ్యాన్స్ కి విక్రమ్ హిట్ ఇచ్చేనా చూడాలి.



# భలే ఛాన్స్ మిస్

గత కొన్ని వారాలుగా సౌత్ ఇండియాతో పాటు నార్త్ ఇండియాలో కూడా మలయాళ సూపర్ హిట్ మూవీ ప్రేమలు గురించిన చర్చ జరుగుతున్న విషయం తెల్సిందే. ప్రేమలు సినిమాను తెలుగు ప్రేక్షకులకు రాజమౌళి తనయుడు కార్తికేయ డబ్ చేసి విడుదల చేయడంతో అందరి దృష్టిని ఆకర్షించింది. పాన్ ఇండియా రేంజ్ లో ప్రేమలు సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో హీరోయిన్ గా నటించిన మమిత బైజు కి స్టార్ ఇమేజ్ దక్కింది. ప్రేమలు సినిమా విడుదల అయిన కొన్ని వారాల్లోనే మరో సినిమా 'రెబల్' తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. జీవీ ప్రకాష్ హీరోగా మమిత బైజు హీరోయిన్ గా రూపొందిన రెబల్ సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి నిరాశ పరిచింది. 1980 బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఈ సినిమా కాన్సెప్ట్ బాగున్నా కూడా దర్శకుడు నికేష్ స్క్రీన్ ప్లే తో మెప్పించడం లో విఫలం అయ్యాడు అంటూ రివ్యూలు వచ్చాయి. రెబల్ సినిమా హిట్ అయ్యి ఉంటే కచ్చితంగా మమిత బైజు కచ్చితంగా పాన్ ఇండియా రేంజ్ లో మరింత బిజీ అయ్యేది. ఇటీవల మమిత బైజు తెలుగు సినిమా కు ఓకే చెప్పిందనే వార్తలు వచ్చాయి. కానీ రెబల్ సినిమా నిరాశ పరిచిన నేపథ్యంలో ఆమెకు తెలుగు ఛాన్స్ ఉంటుందా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మలయాళ బ్యూటీ కి అందంతో పాటు నటనలో మంచి ప్రతిభ ఉంది అని ప్రేమలు సినిమాతో నిరూపితం అయ్యింది. కానీ రెబల్ సినిమా ను ఆమె ఎంపిక చేసుకోవడం తప్పుడు నిర్ణయం అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రెబల్ ఫ్లాప్ అవ్వడంతో మమిత భలే ఛాన్స్ మిస్ చేసుకుందని సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## తల్లి మందలించిందని ఇంట్లోంచి వెళ్లిపోయిన మైనర్ బాలిక... - మిస్సింగ్ కేసు నమోదు



ఎల్లారెడ్డి మార్చి 26 ప్రజా కలం ప్రతినిధి : చెప్పిన మాట వినడం లేదని తల్లి మందలించడంతో ఓ మైనర్ బాలిక ఇంట్లో నుంచి వెళ్లిపోయిన సంఘటన ఎల్లారెడ్డి పట్టణంలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై బొజ్జ మహేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉ న్నాయి. ఉత్తరప్రదేశ్ కు చెందిన కుసుసుమా బేగం తన భర్త, పిల్లలతో కలిసి గత 8 సంవత్సరాల క్రితం ఎల్లారెడ్డి పట్టణానికి వలస వచ్చి నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో తన కూతురైన ముస్కాన్ బేగం (13) సంవత్సరాలు తన మాట వినడం లేదని మందలించింది. దీంతో ఈ నెల 20వ తేదీన రాత్రి 8 గంటల సమయంలో ఇంట్లో నుంచి చెప్పాపెట్టకుండా వచ్చి హైదరాబాద్ వెళ్లే బస్సు ఎక్కివెళ్ళిపోయింది. ఆమె తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సదరు అమ్మాయి ఆచూకీ తెలిసినవారు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో గాని, 8712686160 8712526078 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

## ఆర్థిక సాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు.

సంస్థాన్ నారాయణపురం. మార్చి 26 ప్రజా కలం.

సర్వేల్ గ్రామానికి చెందిన యముడాల మహేష్ గత కొన్ని రోజులుగా



అనారోగ్యంతో బాధపడుతు నిన్న మరణించడంతో వారి కుటుంబానికి 100 కేజీ బియ్యం సహాయం చేసిన సర్వేల్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు నలపరాజు స్వామి, బి ఆర్ ఎస్ వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ , వేనుముల జగన్ రెడ్డి , నలపరాజు నర్సింహ , వీరామల్ల జంగయ్య గౌడ్ , వర్దం నాగార్జున , కట్టెల మల్లేష్ , ఉడుగు పెంటయ్య , గుత్తా సీత రామ్ రెడ్డి , కొలను ప్రతాప్ , సిలివేరు నరేందర్ , తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ధిక సాయం అందజేత

వలిగొండ మార్చి 27 ప్రజాకలం: మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన దేశబోయిన పరశురాములు అనారోగ్యానికి గురి కావడంతో ఆయన



ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి తన వంతు సాయంగా 5 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని బాదితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్, సిరికొండ జహంగీర్, దేశబోయిన బాలస్వామి, కందుల శ్రీను,కందుల మహేష్, దేశబోయిన నర్సింహ, తదితరులు పాల్గొన్నారు



## సాంబశివుడు ఆశయ సాధనకు కృషి చేయాలి

**వలిగొండ మార్చి 27 ప్రజాకలం**

తెలంగాణ ఉద్యమకారుడు మాజీ మావోయిస్టు కునపురి ఐలయ్య అలియాస్ సాంబశివుడు 13 వర్ధంతిని ఆయన స్వగ్రామం మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయన స్మారక స్తూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆయన ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి,నాయకులు పడమటి మమత నరేందర్ రెడ్డి,కొమురెల్లి సంజీవరెడ్డి, డేగల పాండు,మాద శంకర్ గౌడ్,దామోదర్ రెడ్డి,అయోధ్య యాదవ్,కులపురి స్వర్ణలత,నారి మల్లేశం,కునపురి శ్రీశైలం, కాసాని వెంకటేశం,దంతురి నరేష్,మల్లారెడ్డి,వీరస్వామి, సాయి,రామకృష్ణ,దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం

శామీర్ పేట, మార్చి 26 (ప్రజా కలం) : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ తోపాటు శామీర్ పేటకు చెందిన వాసగవని గణేష్ గౌడ్-సువర్ణ దంపతులు,



దేశం మురళి గౌడ్-నాగలక్ష్మి దంపతులు, వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోనీ 99 వ బూత్ నూతన కమిటీ ఎన్నిక:



సంస్థాన్ నారాయణపురం.
మార్చి 26 ప్రజా కలం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం పరిధిలోని భారతీయ జనతా పార్టీ బూత్ 99 కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చానబోయిన దేవేందర్ యాదవ్, జిల్లా నాయకుడు వంగారి రఘు,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ గారు, పాల్గొన్నారు.

రాజు గౌడ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నరేంద్ర మోడీ గారిని మూడోసారి ప్రధానమంత్రిగా చేయడం కోసం మన మండలంలోని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గారిని అఖండ మెజారిటీతో గెలిపించి మోడీ గారికి మద్దతుగా పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త మీద ఉన్నదిని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. తదనంతరం నూతన బూత్ అధ్యక్షులుగా:సంఘీశెట్టి నరేష్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింద. ప్రధాన కార్యదర్శులుగా :జెట్టి కృష్ణ,సింగం భాస్కర్ ఉపాధ్యక్షులు: అచ్చినీ ప్రవీణ్,రావర్తి నవనీత్ కార్యదర్శులు:అచ్చినీ రవి,బద్దం శ్రీరామ్ సోషల్ మీడియా కన్వీనర్ గా: గంజి ఉమాకాంత్,కార్యవర్గ సభులుగా: గుంటి సదానంద్,రాచకొండ కిరణ్, నోకం వంశీ,సోలాపురం కరిష్ణదాస్,చేదురువెల్లి మహేష్ బితదనంతరం నూతన బూత్ అధ్యక్షులుగా నియమితులైన నూతన కార్యవర్గానికి మండల శాఖ తరపున సన్మానించడం జరిగింది.



## చట్టసభలలో పట్టుబట్టి ప్రజా సంఘాల హక్కులను సాధించిన ప్రజల మనిషి, స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ బొమ్మ గానిధర్మబిక్షం

అడ్డగూడూర్ /ప్రజాకలం ప్రతినిధి

దేశ, రాష్ట్ర చట్టసభలలో తన గల మెత్తి, పట్టుబట్టి ప్రజా సంఘాల హక్కులను సాధించినమహాయోధుడైన స్వర్గీయ కామ్రేడ్ బొమ్మ గాని ధర్మ బిక్షం గారి 13వ వర్ధంతి సందర్భంగా అడ్డగూడూరు మండలం వెల్దేవి గ్రామం పరిధిలోని తాటి వనంలో సిపిఐ పార్టీ గీతా పనివారల సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు శాంతి కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ ధర్మాభిక్షం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడని పేర్కొన్నారు.

1957 వ సంవత్సరంలో ఖమ్మం జిల్లా పరిధిలోని గార్ల గ్రామంలో గీత పనివాళ్ల సంఘాన్ని స్థాపించాడని, అనంతరం ప్రతి గ్రామంలో గీత పని వారల సంఘాలను ఏర్పాటు చేయించడం జరిగిందని తెలిపారు. 1952 వ సంవత్సరంలో ఉమ్మడి జిల్లా లోని సూర్యాపేట ఎమ్మెల్యేగా, 1957 నో నకిరేకల్ ఎమ్మెల్యేగా, 1963 లో నల్లగొండ ఎమ్మెల్యేగా ధర్మ బిక్షం గెలుపొందడం జరిగిందని, అలాగే/1990ః92 సంవత్సరాలలో రెండుసార్లు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ నుండి విజయం సాధించాడని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధిగా చట్టసభలలో ప్రజా సంఘాల హక్కులకై తన గలమెత్తి, పట్టుబట్టి హక్కులను సాధించిన మహాయోధుడని కొనియాడారు. గీత కార్మికులు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి మృతి చెందిన కుటుంబాలకు ధర్మ బిక్షం ప్రభుత్వాలతో పోరాడి ఎక్స్రేషన్ మంజూరు చేయించిన ఘనుడన్నారు. ఈ ఎక్స్రేషియా తొలుత 10వేల రూపాయలు ఉండగా అంచెలంచలుగా 2 లక్షల రూపాయల వరకు చేయించాడని, అలాగే 50 సంవత్సరాలు నిండిన ప్రతిగీత కార్మికునికి200 రూపాయలు పెన్షన్ మంజూరు చేయించిన మహానుభావుడ నీ ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ప్రతి గ్రామానికి తాటి ,ఈత చెట్లు పెంపొందించుకునేందు కై ప్రభుత్వాలతో పోరాడి 5 ఎకరాల భూమిని కేటాయించాలని పట్టుబట్టి 560 జీవోను సాధించిన ఘనుడు ధర్మ బిక్షమని పేర్కొన్నారు. తన జీవితాన్ని ఉద్యమాలకు, పోరాటాలకు, ప్రజా హక్కుల సాధనకై గడిపిన ధర్మభిక్షం ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నిమ్మల అంజయ్య గౌడ్, చిలుకూరి లక్ష్మయ్య గౌడ్, జలంధర్, సైదులు, వెంకట్ నర్సు, కుమ్మరి మల్లయ్య, బోడ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ బిక్షం సేవలు మరువలేనివి



శామీర్ పేట, మార్చి26 (ప్రజా కలం) : ధర్మ బిక్షం సేవలు మరువలేనివని గీతా పనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి జి సాయిలు గౌడ్ అన్నారు. మండల కేంద్రం శామీర్ పేటలో ధర్మ బిక్షం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి జి సాయిల్ గౌడ్ మాట్లాడుతూ ధర్మ బిక్షం 3 పర్యాయములు శాసనసభ్యులుగా, రెండు మార్లు పార్లమెంట్ సభ్యునిగా అన్ని వర్గాల రాష్ట్ర ప్రజలకు సేవలు అందించారని తెలిపారు. ప్రజల మన్ననలు పొందిన గొప్ప నాయకుడు ధర్మ బిక్షమని చెప్పారు. గీత కార్మికులను ఐక్యం చేసి 1957 గీతా పనివాళ్ల సంఘం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆనాటి అరాచకాలను వ్యతిరేకిస్తూ ఎంతగానో పోరాటం చేసి సొసైటీలు ఏర్పాటు చేసి గీత కార్మికులకు ఎక్స్రేషియా, పెన్షన్ విధానం, సొసైటీ కి ఐదు ఎకరాల స్థలాలు, తాటి, ఈత వనాల పెంపకం కొరకు 560 జీవాను ఆయన ఆశయసాధన తోనే జరిగిందన్నారు. ఆనాటి ఉ మ్మడి శామీర్ పేట మండలంలో ఇసుక ఫిల్టర్లతో తాటి, ఈతవనాలు దెబ్బ తింటుంటే ఉద్యమం చేసిన ఘనత ఆయన స్ఫూర్తి తోనే జరిగిందన్నారు. శామీర్ పేట పెద్ద చెరువు వాగుకు ఇరువైపులా తాటి, ఈత వనాల పెంపకానికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన ఆశయ సాధనలో పోరాటాలకు ముందుకు సాగుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డి జి నరేంద్ర ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి టి రాములు గౌడ్, నాయకులు డి జి నాగరాణి, భూమయ్య, రవి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ కళ్యాణ మహెూత్సవం

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి మార్చి 26.

రాయపోల్ మండల పరిధిలోని రామారం గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగం పండుగను మంగళవారం రేణుక ఎల్లమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు శ్రీ రేణుక ఎల్లమ్మ దయతో అందరూ బాగుండాలని గౌడ సంఘం



నాయకులు అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం రామారం గ్రామంలోని గౌడ కులస్తులకు ఆరాధ్యదైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట, గౌడ సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం, హెూమం జరిపించి, రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేశారు. జాతర కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పందిళ్లతో పాటు రంగురంగుల తోరణాలతో అలంకరించగా విద్యుద్దీపాలతో ఆలయం మెరిసిపోతోంది. జాతర సమీపించడంతో గ్రామంలో పండుగ వాతావరణం మొదలైంది. తదుపరి బుధవారం శ్రీ శ్రీశ్రీ జమదగ్ని ఎల్లమ్మ కళ్యాణ మహెూత్సవం జరుగును సాయంత్రం ఎల్లమ్మకు బోనాలు తీసుకొచ్చి సమర్పిస్తారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నోముల మహేందర్ కు సన్మానం

గజ్వేల్:26 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లో మంగళవారం స్థానిక ఆర్యవైశ్య యువ నాయకుడు నోముల మహేందర్ పుట్టిన రోజు సందర్భంగా గజ్వేల్- ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాసవి




క్లబ్ అధ్యక్షులు జగ్గయ్య గారి శేఖర్ మాట్లాడుతూ నోముల మహేందర్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు అని వ్యాపారంలో రాణిస్తూ సమాజ సేవలో తనవంతు పాత్ర పోషిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న నోముల మహేందర్ కు మా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ సభ్యులు కాశీనాథ్, కైలాస ప్రశాంత్, సిద్ది నవీన్, సిరిపురం సత్యనారాయణ, తెరాల రాజు, దీపక్ తదితరులు పాల్గొన్నారు

## పలు తీర్మానాలను ఆమోదించిన ఎల్లారెడ్డి సొసైటీ పాలకవర్గం

ఎల్లారెడ్డి మార్చ్ 26 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి సొసైటీ కార్యాలయంలో మంగళవారం అధ్యక్షులు ఏగుల నర్సింలు అధ్యక్షతన నిర్వహించిన మహాజనసభలో పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా కార్యదర్శి విశ్వనాథం ఆరు




నెలలకు సంబంధించిన ఆదాయ వ్యయాలను చదివి వినిపించారు. అనంతరం గండిమాసాని పేట లో సెంటర్ల నిర్మాణం, లింగారెడ్డి పేటలో ప్రహరీ నిర్మాణ గోడ, ఆజాద్ గ్రౌండ్ ప్రహరీ గోడ, రేకుల షెడ్డు నిర్మాణం చేయుట, రైతులకు దీర్ఘకాలిక అప్పులు ఇవ్వాలని సమావేశంలో తీర్మానించినారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు మత్తమాల ప్రశాంత్ గౌడ్, డైరెక్టర్లు మర్రి ప్రకాష్, సుఖేందర్ రెడ్డి, రత్నాపురం ఉప సర్పంచ్, సంఘ రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి ఫ్యాన్లను వితరణ చేసిన కాంగ్రెస్ నేత

ఎల్లారెడ్డి మార్చ్ 26 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని గ్రంథాలయానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా మంగళవారం ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు సరిపడా ఫ్యాన్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాన్ని గమనించి తాను ఫ్యాన్లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

**- ఘటన స్థలంలోనే యువకుడు మృతి**

**- లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు**

ఎల్లారెడ్డి మార్చ్ 26 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ గేట్ వద్ద ఎల్లారెడ్డి–నిజాంసాగర్ ప్రధాన రహదారిపై మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి







స్థానిక ఎస్సై బొజ్జ మహేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మహమ్మద్ నగర్ మండల పరిధిలోని హసన్ పల్లి గ్రామానికి చెందిన గూడెపు ప్రశాంత్ (23) ఎల్లారెడ్డి పట్టణం నుండి టీఎస్ 17 6223 అనే నెంబర్ గల బైక్ పై తన స్వగ్రామమైన హసన్ పల్లికి వెళు న్నాడు. ఈ క్రమంలో మోడల్ స్కూల్ గేటు వద్దకు రాగానే వెనుక నుండి వస్తున్న ఎంహెచ్12 ఎన్ ఎక్స్ 7541 అనే నెంబర్ గల లారీ అతివేగంగా వచ్చి ప్రశాంత్ ను ఢీకొట్టింది. దీంతో సంఘటన స్థలంలోనే లారీ చక్రాల కింద పడి అతడు దుర్మరణం పాలయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. చిన్న వయసులోనే ప్రశాంత్ మృతి చెందడం పట్ల అతడి తల్లిదండ్రులు, గ్రామస్థులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కాగా ఈ ప్రమాదానికి లారీ డ్రైవర్ లారీని అతివేగంగా నడపడమే కారణమని తెలిసింది.

## నేడు ఎల్లారెడ్డి పట్టణంలో

# 5 కే రన్ నిర్వహణ

**- అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మన్నె ప్రభాకర్**

ఎల్లారెడ్డి మార్చ్ 26 ప్రజా కలం ప్రతినిధి : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బుధవారం ఎల్లారెడ్డి పట్టణంలో 5కె రన్ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఆర్డిఓ, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ మన్నే ప్రభాకర్ తెలిపారు. 'ఐ వోట్ ఫర్ ష్యూర్' అనే అంశంతో పైకేరన్ నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే ర్యాలీ తహసిల్దార్ కార్యాలయం, బస్టాండ్, పోలీస్ స్టేషన్ మీదుగా మోడల్ స్కూల్ వరకు కొనసాగుతుందన్నారు. ఆయా శాఖల మండల స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజలు, యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలు

**- మండల విద్యాధికారి ఏవీఎం వెంకటేశం**

ఎల్లారెడ్డి మార్చి 26 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని మండల విద్యాధికారి ఏవీఎం వెంకటేశం తెలిపారు. పట్టణంలోని మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఎస్సీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో 240 మంది, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 240 మంది, ఎస్సీ గురుకుల పాఠశాలలో 223 మంది విద్యార్థిని, విద్యార్థుల చొప్పున మొత్తం 703 మంది విద్యార్థులు ప్రతిరోజు పరీక్ష రాస్తున్నారన్నారు. ఈ మూడు పరీక్ష కేంద్రాల్లో 36 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లు గా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. పరీక్షలలో మాస్ కాపీయింగ్ కు ఎలాంటి తావివ్వకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. వచ్చేనెల 2వ తేదీతో 10వ తరగతి పరీక్షలు ముగుస్తాయని, మే 24న ఫలితాలు వెల్లడవుతాయని ఆయన తెలిపారు.

# దళితవిప్లవ నేత హత్యకు ముంబైలో నిరసన

ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 26

మార్చ్ 7వ తేదీన గుంటూరులో దళితుడైన కామ్రేడ్ నాదెండ్ల బ్రహ్మయ్య ను విప్లవ ముసుగులోని న్యూ డెమోక్రసీ పార్టీ చంద్రం ముఠా హత్య చేయడాన్ని ముంబై బహుజన ముక్తి మహాసంఘ్ తీవ్రంగా ఖండించింది. ఆర్థిక ఆరోపణలతో 42 సంవత్సరాలు నిజాయితీతో పార్టీలో పనిచేసిన అట్టి కామ్రేడ్ ను చర్చలకని




పిల్చి హత్య చేయడాన్ని ఈ సంఘం నీతిమాలిన చర్యగా భావిస్తుందని అన్నారు. ఆ పార్టీ నాయకత్వం అగ్రకుల స్వభావంతో, ఆధిపత్య భావనతో చేసిన హత్యగా భావిస్తూ తీవ్రంగా ఖండిస్తున్న మన్నారు. హత్యలో పాల్గొన్న నిందితులను, సూత్రదారులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం ముంబై దాదర్ లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నివాసమైన "రాజగృహం" నందు బహుజన ముక్తి మహాసంఘ్ అధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి విచ్చేసిన బహుజన పొలిటికల్ సెంటర్ (బి.పి.సి) నాయకులు సాదు మాల్యాద్రి పై విషయాలను వివరిస్తూ, ఇక ముందు ఆయన మాట్లాడుతూ ఈ తరహా హత్యలను, హత్యా రాజకీయాలను ఖండించవల్సిందిగా అంబేద్కర్ వాదులకు ప్రజాస్వామిక వాదులకు విజ్ఞప్తి చేశారు. విప్లవ రాజకీయాల పేరుతో సీరియల్ హత్యలకు పాల్పడే చంద్రం ముఠాను బహిష్కరించాలని సమస్త బహుజన శ్రామిక లోకానికి ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు.




## మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ రోజున ఓటర్లు తప్పకుండ

# ఓటు హక్కు వినియోగించుకోవాలి..

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

హనుమకొండ మార్చి 26 ప్రజా కలం ప్రతినిధి

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ రోజున తప్పకుండా ఓటు వేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ములుగు రోడ్డు సమీపంలోని ఎల్.బీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్-2024ను మంగళవారం నిర్వహించారు. అదేవిధంగా స్వీప్ ఆధ్వర్యంలో నూతన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికలలో ఓటర్లు ఓటును వినియోగించుకునేలా జిల్లా వ్యాప్తంగా ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటరు చైతన్య కార్యక్రమాల ద్వారా ఎన్నికలలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 18 ఏళ్ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటు కోసం తప్పకుండా నమోదు చేసుకోవా లన్నారు. ఆన్లైన్లో ను సులువుగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చున్నారు. ఎన్నికల్లో యువ ఓటర్లు తప్పకుండా ఓటు వేయాలని సూచించారు. ఓటర్లకు సమీపంలోనే పోలింగ్ కేంద్రాలనే ఏర్పాటు చేసి ఓటు హక్కును వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తుందన్నారు. మే 13న తేదీన జరగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ రోజున ఓటర్లు తప్పకుండ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. యువ ఓటర్లు 18 ఏళ్లు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయడంలో బాధ్యత తీసుకోవాలన్నారు. ఒక్కో యువ ఓటరు కనీసం పదిమందిని ఓటర్లుగా నమోదు చేయించేలా కృషి చేయాలన్నారు. ఓటు హక్కును కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో ఓటు ను వేయడం బాధ్యత అని పేర్కొన్నారు. పోలింగ్ జరిగే తేదీన తప్పకుండా ఓటు వేసే విధంగా ఓటర్లను యువ ఓటర్లు చైతన్యం తీసుకురావాలన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ఓటర్లు ఎన్నికలలో తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు. ట్రైన్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా మాట్లాడుతూ మాక్ పార్లమెంట్ నిర్వహించడం వలన విద్యార్థులు, యువత ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చని అన్నారు. హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ పి. నవీన్ కుమార్ మాట్లాడుతూ శాస్త్రపరమైన దేశ పురోగతి గురించి ప్రసంగించారు. జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు మాట్లాడుతూ ఓటరు చైతన్యంతో ఎన్నికలలో ఓటును వేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని అన్నారు.ఓటు అనేది మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు.విద్యార్థులతో పార్లమెంటును స్వీప్ ఆధ్వర్యంలో నూతన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎల్బీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి.హెచ్. రావు, స్వీప్ నోడల్ అధికారి లక్ష్మీ రమాకాంత్, కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్గల్ క్షేత్రంలో... ఆధ్యాత్మిక వైభవం

## ఘనంగా శ్రీ చంద్రమౌళీశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

## శంభూగిరి సిగలో... మరో ఆధ్యాత్మిక, పుణ్య క్షేత్రం



గజ్వేల్ నియోజకవర్గం:26 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రగా విలసిల్లుతున్న వర్గల్ శ్రీ విద్యాదరి ఆలయం వద్ద మరో పుణ్య క్షేత్ర నిర్మాణానికి చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య మంగళవారం తెల్లవారు జామున అంకురార్పణ జరిగింది. ఎంతో మహత్యం కలిగిన, ఆధ్యాత్మిక సంపన్నుల పుణ్యపాదంతో పునీతమైన శంభూగిరి సిగలో శ్రీ పరివార సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి శ్రీ క్షేత్రం పీఠాధిపతి శ్రీ మధుసూదనానంద స్వామీజీ పర్యవేక్షణలో శ్రీకారం చుట్టగా, అనంతరం గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశనం, రక్షాబంధనం, దీక్షాధారణం,, రుత్విగ్వరణం, యాగశాల ప్రవేశం, శాలాసంస్కారం, వాస్తు, యోగిని, క్షేత్రపాలక నవగ్రహ, సర్వతోభద్ర, లింగతోభద్ర మంటపదేవతా అవాహన ఉపచార పూజలు, వాస్తు పర్యగ్నికరణం, కుండ సంస్కారం, అగ్ని ప్రతిష్ట, అవాహిత దేవతా హవనములు, జలాధివానము, నీరాజనం, మంత్రపుష్పము తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో తరలిరాగా, లోక కళ్యాణార్థమై శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ పుణ్య కార్యంలో శ్రీ గురు మదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ తదితరులు పాల్గొననున్నట్లు స్పష్టం చేశారు. కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి సంపూర్ణ ఆశీస్సులతో బ్రహ్మశ్రీ, తాటిపాముల నర్సింహమూర్తి, బ్రహ్మశ్రీ, తీగవరపు బాల ఉమామహేశ్వర శర్మల వైదిక నిర్వహణలో ఈ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహిస్తుండగా, భక్తులు విశేష సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# వెంకట్రాంరెడ్డికి పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ రాదు

## పిసిసి కార్యదర్శి నాయని యాదగిరి

గజ్వేల్: 26 మార్చి 2024 (ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి కీ ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్వాసితుల ఉసురు తగులుతుందనిహొపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి హొపేర్కొన్నారు. మంగళవారం ప్రజ్ఞాపూర్ లో నూతనంగా నిర్మిస్తున్న నల్ల పోచమ్మ దేవాలయంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ భూనిర్వాసితులను నట్టేట ముంచిన వెంకట్రామ్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు గతంలో వెంకట్రాంరెడ్డి సిద్దిపేట జిల్లాలో అక్రమాలకు పాల్పడ్డాడని ఆయనకు దమ్ముంటే మల్లన్న సాగర్ ముంపు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందనిహొరానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందిన ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ



అధ్యక్షులు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నేత నాగరాజు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివులు, మైనార్టీ నాయకులు అజ్గర్ జానీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండు లక్ష్మణ్, ముట్రాజ్ పల్లి ఆంజనేయులు యాదవ్, శ్రావణ్, బిక్షపతి , సాయి, రాములు,హొ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# దోభిఘాట్ లో రజక సంఘం నేతలతో సమావేశమైన ఎమ్మెల్యే మర్రి,బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ ఎల్ ఆర్

మల్కాజిగిరి,మార్చి26 (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి గౌతమ్ నగర్ డివిజన్ లోని జ్యోతి నగర్ దోబి ఘాట్ లో



చాకలి ఐలమ్మ విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దోభిఘాట్ లో రజక సంఘం నేతలతో సమావేశమయ్యారు. దోభిఘాట్ కు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి నియోజకవర్గం లోక్ సభ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా జ్యోతి నగర్ లో పర్యటించి స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన డ్రైనేజీ సమస్యలు ఓపెన్ నాలా డి షిల్టింగ్ చేయించాలని . తెలుపగా సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలోజవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేశ్, మేకల రాము యాదవ్,జెఏసీ నేత వెంకన్న,మల్లేష్ యాదవ్,నర్సింగరావు, నర్సింగ్,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మహిళ,యువజన సంఘాల నాయకులు,రజక సంఘ నాయకులు,స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల కుటుంబాలకు అండగా నిలిచిన రాంరెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం: 26 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గంలోని మర్కుక్ మండలంలోని గణేష్ పల్లి గ్రామంలో ఐదు రోజుల క్రితం వడ్ల ఆంజనేయులు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. అలాగే అదే గ్రామానికి చెందిన చీకోటి కిష్టయ్య




అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న మర్కుక్ మండల్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆంజనేయులు కుటుంబానికి 5000 రూపాయలు, కిష్టయ్య కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు మర్కుక్ మండల మాజీ బీజేపీ పార్టీ అధ్యక్షులు రమేష్ గుప్తా, మండల జనరల్ సెక్రెటరీ రాజేందర్ సింగ్, మర్కుక్ మండల్ బీజేవైఎం జనరల్ సెక్రెటరీ కొండ బాలకృష్ణ, నాయకులు కుంట సత్యం, పుట్ట నాగార్జున, పుట్ట అమర్, బొగ్గుల బాలరాజ్, బొగ్గుల స్వామి, నారెడ్డి వెంకట్ రెడ్డి, చేబర్తి రెండవ బూత్ అధ్యక్షులు కొంతం శ్రీను, యువకులు దేశమైన రామాంజనేయులు, పెద్ద గిల్క కృష్ణ,తదిరులు ఉన్నారు.

## దేవగిరిని లేట్ లతీఫ్ ట్రైన్ గా నామకరణ చేయండి

నిజామాబాద్:(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 26

ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ జిల్లాల వలసజీవుల కోసం ఉన్న ఎకైక ట్రైన్ దేవగిరి ఎక్స్ప్రెస్ నం: 17057/8. అసలు ఈ రైలు ఒక్క రోజు కూడా సమయానికి వచ్చినట్లు గమ్యం చేరినట్లు దాఖలాలు అత్యల్పం. రైల్వే మంత్రులు రైల్వే అధికారులు ప్రయాణికుల పట్ల చూపుతున్న వివక్షత చాలా ఘోరంగా ఉన్నట్లు ప్రజల గట్టి ఆరోపణ. మంగళవారం నిజామాబాద్ స్టేషన్ కు సాయంత్రం



3:48 గంటలకు రావాల్సిన దేవగిరి 4:42 నిమిషాలకు ప్లాట్ ఫాంకి వచ్చింది. అనగా మొత్తం 54 నిమిషాలు ఆలస్యంగా చేరుకుంది. మరి ముంబైకి బుధవారం ఉదయం ఇంకెంత ఆలస్యంగా చేరుకుంటుందో రైల్ మంత్రికే తెల్వాలంటు ఆరోపిస్తున్న యాత్రికులు. ఎన్ని సార్లు న్యూస్/ వార్తలు వేసిన తీరు మారని రైల్వే శాఖ అంటూ కోపగించు కుంటున్నారు ప్రయాణికులు. ఈ రైల్లో రక్షణ భద్రత సౌకర్యాల ఊసే ఎత్త కూడదు. అసలు ఈ రైలు పేరు దేవగిరి గాకుండా "లేట్ లతీఫ్ ట్రైన్" గా నామకరణ చేయాల్సిన అవసరముందని వలసజీవులు ఆక్రోశం వెలిబుచ్చుతున్నారు.

# హెల్త్ క్యాంప్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**- ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పద్మావతి**

## హైదరాబాద్ జెఎన్టియూ లో మెగా హెల్త్ క్యాంప్

కూకట్ పల్లి, మార్చి 26, ప్రజా కలం ప్రతినిధి:

హైదరాబాద్ జెఎన్టియూ నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్స్, వాసన్ ఐ కేర్, ఎంఎన్ జె కాన్సర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మార్చి 27, 28 తేదీల్లో యూనివర్సిటీ లోని హెల్త్ సెంటర్ లో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా పద్మావతి తెలియజేశారు. బీపీ, ఆర్ బి ఎస్, బిఎంఐ, కార్డియాలజీ, ఈసీజీ, ఏకో డెర్మాటాజీ, కాస్మటాలజీ, బోన్ డిస్నీ, డెంటల్ చెకప్, మరియు మహిళలకు కాన్సర్ చెకప్, బ్రెస్ట్ సోనోమమ్మొ గ్రఫీ, మొదలగు టెస్ట్ లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉద్యోగస్తు లు, కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా యూనివర్సిటీ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డా ప్రసన్న పేర్కొన్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డా పద్మావతి కోరారు.



# ఘనంగా లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో సుదర్శన హోమం.

## సుదర్శన హోమంలో పాల్గొన్న ధర్మకర్తల మండలి.

**భూదాన్ పోచంపల్లి : ప్రజా కలం**

పురపాలక కేంద్రంలోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం సుదర్శన హోమ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆరాధన ప్రామోదిక హోమం ,బలిహరణం నివేదిత హారతి కార్యక్రమాలు నిర్వహించగా సాయంత్రం వేళ నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోట రజిత రాజు, నేతాజీ యువజన సంఘం ఉపాధ్యక్షుడు తడక గౌరీ శంకర్, ఆలయ చైర్మన్ అంకం వినోద్, ధర్మకర్తలు మోటి మహేష్, చేరాల సుధీర్, వేశాల మురళి కూరపాటి బాబు ,సకినాల నాగయ్య, పెద్దల ముత్యాలు సైదగాని రాములు, బత్తుల బాలాజీ, పునముని కావ్య వంగూరి బాలకృష్ణ, పావని ముత్యాలు ,కుసుమ వెంకటేష్, గోషిక శివకుమార్, జింకల కుమార్, ముషం, చెరుకు శ్రీకాంత్ గౌడ్, సత్యనారాయణ, కర్నాటి గణేష్, శ్రీకాంత్, మహేందర్, ఆలయ ప్రధాన అర్చకుడు మరి గంటి గిరిదాచార్యులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో దగ్ధమైన గన్ని బ్యాగులు.

భూదాన్ పోచంపల్లి : (ప్రజా కలం)

అగ్ని ప్రమాదంలో గన్ని బ్యాగులు దగ్ధమైన సంఘటన మండలంలోని జూలూరు గ్రామంలో సాయంత్రం చోటుచేసుకుంది. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం జూలూరు పిఎసిఎస్ సంబంధించిన సంవత్సరానికి 7వేల గన్ని బ్యాగులు



రైతు వేదిక వద్ద గల ధాన్యం కొనుగోలు కేంద్రంలోని షెడ్డు వద్ద నిలువ చేయగా సోమవారం సాయంత్రం తర్వాత ప్రమాద వశాత్తు నిప్పంటుకొని దగ్ధంమవుతుండగా ఊరి చివరన ఉండడంతో అటుగా వెళుతున్న వ్యక్తి పిఎసిఎస్ సిబ్బందికి సమాచారం అందించడంతో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకోగా అప్పటికే సగానికి పైగా అన్ని బ్యాగులు దగ్ధమయ్యాయి. స్థానిక గ్రామపంచాయతీ ట్రాక్టర్ స్థానికులతో కలిసి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా పూర్తిగా దగ్ధమయ్యాయి. వీటి విలువ సుమారు 3లక్షల పైచిలుకు ఉంటుందని తెలిపారు.



# ఆవిష్కర్త చిత్రం ఫస్ట్ లుక్ విడుదల.

## ఆవిష్కర్త ఫస్ట్ లుక్ విడుదల చేస్తున్న ప్రముఖ దర్శకుడు శేఖర్ సూరి.

**భూదాన్ పోచంపల్లి : (ప్రజా కలం)**

పురపాలక కేంద్రానికి చెందిన అవని క్రియేషన్స్ బ్యానర్ పై ఔత్సాహిక దర్శకుడు ప్రవీణ్ దర్శకత్వం వహిస్తూ నిర్మిస్తున్న చిత్రం ఆవిష్కరణ మొదటి లుక్ నీ మంగళవారం ప్రముఖ సినీ దర్శకుడు శేఖర్ సూరి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో సృజనాత్మకంగా తెరకెక్కిస్తున్న ఆవిష్కర్త చిత్రం ఘన విజయం సాధించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ నీ అభినందించారు వీరితోపాటు భోగ సాత్విక తదితరులు ఉన్నారు



# మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ప్రజాకలం/కుత్బుల్లాపూర్**

మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం గెలుపే లక్ష్యంగా మంగళవారం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం బహదూర్ పల్లి పరిధిలోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి,మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కూడా ప్రతిఒక్క నాయకుడు మరియు కార్యకర్త ఒక సైనికునిలా పని చేయాలనీ దిశానిర్దేశం చేసి మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కేయం ప్రతాప్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి, పున్నారెడ్డి , జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి , ఏ బ్లాక్, బి బ్లాక్ అధక్షులు, డివిజన్ నాయకులు హాజరై దిశా నిర్దేశం చేయనున్నారు. కావున కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు , మైనారిటీ నాయకులు, INTUC నాయకులు, NSUI నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవమతం చేయగలరని కోరుతున్నాము.



# ఘనంగా బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ 13వ వర్థంతి

## - ధర్మ బిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంగం నాయకులు.

**భూదాన్ పోచంపల్లి :( ప్రజా కలం)**

మంగళవారం పురపాలక కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎంపీ ధర్మ బిక్షం 13వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గౌడ సంఘం కార్యదర్శి కొయ్యడ నరసింహ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవ కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి ధర్మాభిక్షమని ఆయన అన్నారు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మండల గౌడ సంఘం అధ్యక్షులు గునిగంటి మల్లేష్ గౌడ్, రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన జిల్లా కన్వీనర్ గునిగంటి రమేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు తండా వెంకటేశం, మాజీ యువజన సంఘం అధ్యక్షులు నాయకులు బోడగ లింగం,గౌడ్, యువజన సంఘం అధ్యక్షులు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, యువజన నాయకులు తంతారపల్లి శ్రీనివాస్, వేముల సుమన్ ,మక్తల జగన్, ధీరజ్, వంగూరి పాండు, తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలలో రైతులు చీడ ,పీడల అవగాహన కలిగి ఉండాలి

## వరి పంటను పరిశీలిస్తున్న ఏడీ ఏ వీరప్ప.

భూదాన్ పోచంపల్లి : ( ప్రజా కలం)

వరి పంటలో చిన్న చిన్న మెలకువలు పాటిస్తూ వరి పంటపై ఆశించే



చీడపీడలను ముందుగానే తొలగించడం ద్వారా అధికం దిగుబడి సాధించుకోవచ్చు అని వ్యవసాయ సహాయ సంచాలకులు వీరప్ప తెలిపారు .పురపాలక కేంద్రంలోని జలాల్పురం లో గల రైతు వేదికలో వరి పంటపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై వరి పంటలు తెగుళ్ల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏ విధంగా పంటల పండించడం ద్వారా లాభాలు పొందవచ్చు అనే విషయాలను రైతులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి అజ్జుస్అలీ ఖాన్. సోనీ ,శిరీష తదితరులు పాల్గొన్నారు.






Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com